# చరిత్ర

## మరియు

# రాజకీయ శాస్త్రము

## 6 వ తరగతి

ఉపాధ్యాయ విద్య నిర్దేశాలయం మరియు
రాష్ట్రవిద్య, పరిశోధన శిక్షణసంస్థ
ఒడిషా, భువనేశ్వర్

ఒడిషా, ప్రాధమిక అధికరము
భువనేశ్వర్

**చరిత్ర మరియు రాజకీయశాస్త్రము**

**6వ తరగతి**

సంపాదకమండలి -

డా॥ శంబుప్రసాద సామంతరాయ్

శ్రీ వి ష్ణు చరణ పాత్రో

శ్రీ ప్రఫుల్ల కుమార్ జనా

శ్రీమతి పద్మశ్రీ మహంతి

**సమన్వయం**

డా॥ ప్రీతిలత జనా

డా॥ తిలోత్తమ సేనాపతి

డా॥ సబితా సాహు

**ప్రచరణకర్త**

విద్యాలయం మరియు గణశిక్షా విభాగం

ఓడిషా ప్రభుత్వం

**ముద్రణా సంవత్సరం -** 2022

**సమీక్ష మండలి**

డా॥ డా॥ శంభుప్రసాద సామంతరాయ్

శ్రీ వైష్ణవచరణ దాస్

శ్రీ ప్రతాప్ కుమార్ పటనాయక్

శ్రీమతి రత్నమంజరి దాస్

శ్రీమతి రేణుబాల దాస్

డా॥ పుష్పాంజలి పాణి

**అనువాదక మండలి**

ఆర్. మధుకుమార్ (అనువాదకులు)

కె. రామి నాయుడు (సమీక్షకులు)

ప్రసాద్ రావు వి కె డి వి

కె. రామారావు

డి. ధర్మారావు

ఎస్. సుగుణ కుమారి

తయారి - ఉపాధ్యాయ శిక్షణ నిర్దేశాలయం మరియు రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ పరిషత్, ఒడిషా, భువనేశ్వర్ మరియు, ఒడిషా రాష్ట్ర పాఠ్యపుస్కక తయారీ మరియు ముద్రణాలయము సంస్థ, భువనేశ్వర్

ముద్రణ - పాఠ్యపుస్తక ఉత్పాదన మరియు విక్రయం, ఒడిషా, భువనేశ్వర్



జగన్మాత యొక్క చరణాలపై ఇప్పటి వరకు ఏమేమి సమర్పిస్తున్నానో, వాటిలో ప్రాధమిక విధ్య నాకు అన్నిటి కంటే అధిక విప్లవాత్మకమైనది మరియు మహోన్నత మైనది. వీటి కన్నా అధిక మహోన్నతము మరియు అధిక విలువైన నా యొక్క సమర్పణ జగత్తులో ఉంచగలుగుతానో దీని కంటె ప్రత్యమ్నాయం మరిలేదు. ఇదియే నా సమగ్ర రచనాత్మక కార్యక్రమమునకు ప్రయోగాత్మకంగా చేయు తాళం చెవి. ఏ నూతన ప్రపంచము గూర్చి నేను పరితపిస్తున్నానో, అది దీని నుండియే ఉద్భవించును. ఇది నా ఆఖరి అభిలాష అని చెప్పవచ్చును.

మహాత్మా గాంధీ



# జాతీయ సంగీతం

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్యవిధాతా !
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగ!
వింధ్య, హిమాచల, యమునా, గంగా !
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయగాథా !
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్యవిధాతా !
జయహే జయహే జయహే!
జయ జయ జయ జయహే !!

# విషయ సూచిక


| అధ్యాయము | పాఠము | పేజి |
|---|---|---|
| మొదటి | చరిత్ర - అవగాహన | 1 |
| రెండవ | మొట్ట మొదటి ప్రాచీన సమాజం | 12 |
| మూడవ | మొదటి వ్యవసాయం పశుపోషణ | 19 |
| నాల్గవ | భారత దేశంలో మొదటి నగరీకరణం | 25 |
| ఐదవ | విభిన్న జీవన విధాన ప్రణాలికలు | 35 |
| ఆరవ | కొత్త ఆలోచనల అభ్యుదయం | 42 |
| ఏడవ | పారశీకులు-గ్రీకుల దండయాత్రలు | 52 |
| ఎనిమిదవ | మౌర్య సామ్రాజ్య స్థాపన | 57 |
| తొమ్మిదవ | క్రీపూ. 200 సం॥నుండి క్రీ.శ.300 సం॥ మధ్యకాలంలో భారతదేశం | 65 |
| పదవ | క్రీ.శ. 300 సం॥నుండి 800 సం॥ మధ్య భారతదేశం | |


## రాజకీయ శాస్త్రం


| | | |
|---|---|---|
| మొదటి | మనం మన సమాజం | 95 |
| రెండవ | రాష్ట్రం | 102 |
| మూడవ | ప్రభుత్వం | 109 |
| నాల్గవ | స్థానిక స్వపరిపాలన | 117 |



# భారత రాజ్యాంగము

## ప్రవేశిక

భారత దేశప్రజలమైన మేము 1949 వ సంవత్సరం, నవంబర్ నెల 26 వ తేదీన ఈ భారత రాజ్యాంగాన్ని మాకోసం రూపొందించుకొని మాకు మేమే సమర్పించుకున్నాం

ఆక్రమంలో భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా ప్రకటిస్తున్నాం. భారత రాజ్యాంగం దేశప్రజలకు ఈ క్రింది సాలభ్యాలు కలిగి ఉంటుంది:

- సామాజిక, ఆర్ధిక, రాజకీయ న్యాయం
- ఆలోచనా స్వేచ్ఛ, భావప్రకటనాస్వేచ్ఛ, నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగివుండే స్వేచ్ఛ, ఆరాధనా స్వేచ్ఛ.
- సమానహోదా, సమాన అవకాశాలు
- ప్రజలందరిలో దేశ సమైక్యతను, అఖండతా భావాన్ని, సోదర భావాన్ని, వ్యక్తి గౌరవాన్ని పెంపొందించటం.

1వ అధ్యాయం

# చరిత్ర - అవగాహన

ఒక రోజు సునీత వాళ్ళ తాతగారికి కధచెప్పమని కోరింది. నేనీరోజు నీకు కొత్తరకమైన కధచెపుతాను అన్నారు. వేగంగా చెప్పండి తాతగారు అంటూ సునీత తొందరచేయసాగింది. తాతగారు కధ చెప్పడం ప్రారంబించారు.



గ్రీక్ దేశమందు ఒక శక్తి వంతమైన రాజు ఉండేవాడు. అతని పేరు అలెగ్జాండర్ అతడు ప్రపంచంలో అనేక దేశాలు జయించిన తరువాత భారతదేశాన్ని వశపరచుకోవాలనుకున్నాడు. ఆ సమయంలో భారతదేశంలోని వాయువ్య ప్రాంతంలో పరిపాలన చేస్తున్న రాజులలో ఇద్దరు ప్రసిద్ధి చెందినవారు ఉండిరి. వారు అంభి, పురు (పురుషోత్తముడు) అనే రాజులు. అలెగ్జాండర్‌నకు భయపడి అంభి అతనికే లొంగిపోయాడు. కాని పురుషోత్తముడు గొప్పవీరుడు. అతడు అలెగ్జాండర్‌తో యుద్ధం చేశాడు. ఈ యుద్ధంలో పురుషోత్తముడు ఓడిపోయాడు. అలెగ్జాండర్ అతన్ని బంధించాడు. అలెగ్జాండర్ పురుషోత్తమునితో నీవు నా నుండి ఏం కోరుకుంటున్నావు. అని అడిగాడు పురుషోత్తముడు ఒక రాజు మరొక రాజు యెడల ఏ విధమైన గౌరవాన్ని ప్రదర్శించాలో దాన్నే కోరుకుంటున్నాను అన్నాడు పురుషోత్తముని ధైర్యాన్ని మెచ్చుకున్న అలెగ్జాండర్ అతన్ని విడిపించి అతని రాజ్యాన్ని తిరిగి ఇచ్చివేశాడు.

కథవిన్న తరువాత సునీత తాతగారు ! మీరు ఇన్ని కధలు ఎక్కడ నుండి నేర్చుకున్నారు. చరిత్రనుండి అని తాతగారు సమాధానం చేప్పారు. సునిత తరువాత చరిత్రలకు సంబంధించిన అనేక ప్రశ్నలను అడిగింది. తాతగారు ఆమె అడిగిన ప్రశ్నలన్నింటికి సరైన సమధానాలు చెప్పారు. సునీత అడిగిన ప్రశ్నలు తాతగారు చెప్పిన సమాధానాలు గూర్చి తెలుసుకుందాం రండి.

### చరిత్ర అనగా నేమి ?

ఈనాడు ప్రపంచంలో ఉన్న మానవులంతా ఒకే జాతికి చెందినవారు. శాస్త్రవేత్తల అభిప్రాయలను బట్టి నేటికి సుమారు పదిహేను లక్షల సంవత్సరముల పూర్వం భూమిపై మానవ సృష్టి జరిగింది. (కాని అంతకు పూర్వం భూమిపై మానవ సృష్టి జరిగింది) కాని అంతకు పూర్వం మానవ రూపం అప్పటివలే ఉండేది కాదు. నరవానర మనవుని యొక్క క్రమవికాసం వల్ల మానవ సృష్టి ఏర్పడింది. ఈనాడు భూమిపై అటువంటి సంచార మానవులు లేరు ఆ జాతికి చెందిన వారే గిబన్, ఓరంగ ఓటంగ, గొరిల్లా సింపాంజివర్గాలుగా విభజన చెందారు. వీరే ఈనాడు భూమిపై కనపడుతున్నారు. గొరిల్లాల శరీరం నిర్మాణం వలే మానవ శరీర నిర్మాణం వున్నది. ఇది కాకుండా సింపాంజీ యొక్క మేధస్సుతో మానవ మేధస్సును సరిపోలుతుంది.

మీ ప్రాంతంలో కనిపిస్తున్న కోతులను గూర్చి రాయండి.

మానవుల యొక్క సాంస్కృతిక విధానం అతి ప్రాచీనమైనది సామాజిక విధివిధానాలు, ఆయుధాలు తయారీ నుండి మానవ సంస్కృతి ప్రారంభమయ్యిందని చెప్పవచ్చును. దానికి అతడు వ్యవసాయ కార్యక్రమాలు, అగ్నిని గూర్చి తెలుసుకొనుట, దాన్ని వినియోగించుట, చక్రాలను కనుగొనుట, వివిధ రకాల లోహాల వినియోగం, పల్లెలు పట్టణాలు, రాజ్యాలస్థాపన, పరిపాలనా ప్రణాళికలు, నిర్వహణ మొదలైన వివిధ దశల గుండా మానవ సంస్కృతి ముందుకు సాగింది. వీటన్నంటి పురోభివృద్ధి యొక్క ధారావాహిక వివరమే చరిత్ర అవుతుంది. మరొక విధంగా చెప్పాలంటే మానవుని యొక్క ప్రాచిన సంఘటనల అవిఛ్ఛిన్న పురోగతే చరిత్ర

> మీ ప్రాంతంలో వాడుకలో ఉన్న సాంఘిక విధివిధానాలను పెద్ద వారిని అడిగి తెలుసుకొని రాయుండి.

చరిత్రను ఆగ్ల భాషలో (History) అందురు. దీన్ని ఇతిహాసం అని కూడా అందురు. ఇతిహాసం అనే పదం గ్రీక్ పదమైన హీష్టో (Histo) నుండి పుట్టింది. ప్రాచీన కాలానికి చెందిన విషయాలను తెలుసుకొనుట అన్నది దీని అర్థం మరొక అర్థంలో చరిత్ర అన్నది ఒక వాస్తవ సంఘటనల సమాహారం. ప్రాచీన కాలం నుండి నివాసం ఉన్న మానవ జీవన విధానం గూర్చి తెలియజేస్తుంది.

### చరిత్రను చదవ వలసిన అవసరం ఏమిటి ?

- చరిత్రను చదువుట వల్ల ప్రాచీన కాలం నుండి క్రమంగా జరిగిన సంఘటనలను గూర్చి తెలుసుకోగలుగుతాం.
- వర్తమానాన్ని గూర్చి తెలుసుకొనుటకు ప్రాచినాన్ని గూర్చి అవగాహన అవసరం ప్రాచీనతను గూర్చి తెలుసుకున్నచో మనం వర్తమానం భవిష్యత్త సంఘటనలను గూర్చి ఆలోచించగలుగుతాం.
- ప్రాచీన కాలంలో మానవులు ఆనంద-వినోదాలకు, సుఖసంతోషాలకు అవలంబించిన విధివిధానాలలో కొన్ని ఈనాడు కూడా మనకు అవసరమగుచున్నాయి ప్రాచీన కాలానికి చెందిన ఈ విధానాలలో అవసరమైన వాటిని ఎన్నుకొనుట చరిత్రనిర్మాణంనకు సహాయపడుతుంది.
- ప్రాచీన కాలంలో వివిధ మార్గాలు, రాజ్యస్థానాలు, పరిపాలనా ప్రణాళికలు మొదలైన వాటిని గూర్చి తెలుసుకొని వాటిలో మనకు అవసరమైన వాటిని స్వీకరించుటకు అవకాశం కలుగుతుంది. ఈ పనులు చేయుటకు చరిత్ర నిర్మాణం సహాయపడుతుంది.
- ప్రాచిన కాలంలో వుండే అనేక కుసంస్కారాలు, గుడ్డినమ్మకాలు, ఈనాడు కూడా మన సమాజంలో వాడుకలో వున్నాయి. చరిత్రను చదువుట వల్ల అవి ఎప్పుడు, ఎలా, ఎవరి వల్ల ఏర్పడ్డాయి. అన్న విషయాలను తెలుసుకోగలుగతాం. దాని వల్ల ఈనాడు సమాజంలో వాటి యందు ఏవి ఆచరణీయమైనవి కావో తెలుసుకోగలుగుతం. వాటిలో కొన్నింటిని అవసరాను కూలమైన మార్పులు చేసి, ఈ నాటి పరిస్థితులకు సరిపోయే విధంగా ఆచరించుటకు ప్రయత్నం చేయగలుగుతాం. అందుచేత చరిత్రను చదువుట మనకు ఎంతో అవసరం.

### చరిత్రను తెలుసుకొనుటకు అవసరమయ్యే కారకాలు ఏవి ?

చరిత్ర అన్నది కల్పిత కథకాదు. ఇది రుజువు చేయగలిగే విషయలపై ఆధారపడి ఉంటుంది. అనేక ప్రాచీన కారకాలు అధారంగా మనం చరిత్రను నిర్మంచుకుంటాం. ఈ కారకాలను రెండు రకాలుగా విభజింపవచ్చును. అవి-

1) పురాతన వస్తు సంబంధింత కారకాలు (Archaelogical Sources)

2) సాహిత్య సంబంధిత కారకాలు (Literary Sources)

## పురాతన వస్తు సంబంధింత కారకాలు

భారతదేశంలో భూగర్భం నందు భూమిపైన ప్రాచీన యుగానికి సంబంధించిన అనేక రకాలైన చారిత్రక వస్తు సముదాయం, అవశేషాలు కనిపిస్తున్నాయి. ఇవి ప్రాచీన కాలానికి చెందిన వివిధ కార్యక్రమములు, సంఘటనలుపై ఆలోచింపజేస్తాయి. ఈ ప్రాచీన వస్తు సంబంధిత కారకాలను నాలుగు రకాలుగా విభజింపవచ్చును అవి- 1. ప్రాచీన రాతలు లేక లిపి, (2) కీర్తి చిహ్నాలు, కళాకృత్యాలు, (3) భౌతిక అవశేషాలు (Material Remains) (4) నాణెములు.

### 1. ప్రాచీన రాతలు లేక లిపి (శాసనాలు)

ప్రాచిన కాలంలో వివిధ సంఘటనలు, కార్యక్రమాలు, పరిపాలను పద్ధతులు, సామాజిక ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు మొదలైనవి టైల్స్, ఇటుకులు, రాగిరేకులు, జంతు చర్మాలు, బట్టలు, స్తంభాలు, దేవలయాల గోడలు, రాతిపలకలు, చెట్లఆకులు, చర్మాలతో పాటు తాళపత్రగ్రంథాలను రాయబడి ఉన్నాయి. అవి ఈనాటికి కూడా లభిస్తున్నాయి. ఒడిషాలో భువనేశ్వర్‌కి సమీపంలో గల ధవులి పర్వతం, గంజాంలోని జవుగొడోవద్ద రాళ్ళ పలకలపై నేటికి సుమారు ఇరవై రెండు వందల సంవత్సరాలకు పూర్వం నాటి రాతలు కనిపిస్తున్నాయి. ఇవికాకుండా, ఇరాన్, ఇరాక్, ఈజిప్టు, చైనా, గ్రీస్‌తో పాటు మనదేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రాచీన రాతలు లభిస్తున్నాయి.



తాళపత్ర గ్రంధాలు



మెసపటోమియా లిపి

### 2) కీర్తి చిహ్నాలు, కళాకృత్యాలు

మన దేశంలో అనేక చారిత్రకల సంబంధమైన కీర్తి చిహ్నాలు గలవు వివిధ ప్రాంతాలలో దేవలయాలు, కోటలు, రాజభవనాలు, సంస్థపాలు, మఠాలు, మొదలైనవి ఇట్టివి ఇవి నిర్మించిన కాలాలు, నిర్మించిన కీర్తిని



కోణార్కు మందిరం

సంబంధించి మనం తెలుసుకోగలుగుతున్నాం. ఇవి కాకుండా వీటి వల్ల ఆయా కాలాలకు చెందిన సామాజిక, సాంస్కృతిక, ధార్మిక, వైజ్ఞానిక ఆలోచనలకు సంబంధించిన అనేక విషయాలు మనకు తెలుస్తున్నాయి.



ఉదయగిరి కొండలోని గుహ

మీ ప్రాంతంలో చారిత్రక స్థలాలు, కీర్తి చిహ్నాలు ఉంటె వాటితో ఒక జాబితాను తయారు చేయండి.

### 3) భౌతిక అవశేషాలు

పురాతన పరిశోధనా శాస్త్రవేత్తలు మట్టిని తవ్వించి భూగర్భంలో నిక్షిప్తమైన అనేక మట్టి పాత్రలు, లోహపాత్రలు పనిముట్లు, అలంకారాలు, ఆయుధాలు విగ్రహాలు మొదలైన వాటిని వెలికి తీస్తున్నారు. వీటిని పరిశోధించినచో ఆకాలానికి చెందిన అనేక విషయాలు తెలియగలవు.

### 4) నాణేలు

చరిత్రను తెలుసుకొనుటకు ప్రాచీన నాణేలు ఎంతగానో ఉపయోగపడుచున్నాయి ఇవి ఎప్పుడు ఏపరిపాలకుల కాలంలో వాడుకలో ఉండేవి ఆ సమయాంలలో రాజ్యంలోని ఆర్థిక పరిస్థితులు వర్తక వ్యాపారాలు ఎలా ఉండేవి, రాజ్య వ్యాప్తి మొదలైన అనేక విషయాలు ప్రాచీన నాణేల ద్వారా తెలుస్తున్నాయి.



ప్రాచీన నాణేముల బొమ్మలు

వివిధ రకాల నాణేలను సంపాదించండి. వాటిపై ఏం రాసి ఉన్నదో రాయండి.

### సాహిత్య కారకాలు -

ప్రాచీన కాలానికి సంబంధించిన అనేక రకాల విషయాంలను గూర్చి తెలుసుకొనుటకు ప్రాచీన సాహిత్యం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సాహిత్య కారకాలను మూడు భాగాలుగా విభజింపవచ్చును. అవి -

1. ధార్మిక సంబంధిత సాహిత్యం 2. చారిత్రక సంబధిత సాహిత్యం 3. విదేశీ వివరణం

### 1. ధార్మిక సంబంధిత సాహిత్యం

మతానికి ధర్మానికి సంబంధించిన విషయాలతో కూడియున్న గ్రంథాలను ధార్మిక సంబంధిత సాహిత్య విభాగమౌతుంది. ఈ సాహిత్యం వివిధ మతాలపై ఆధారపడియున్నది. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, మహాభారతం, రామాయణం మొదలైనవి. ఈ తరగతికి చెందినవి వీటి నుండి ప్రాచీన కాలంలోని మతం, సామాజిక స్థితిగతులను, రాజకీయ వ్యవస్థ మొదలైన విషయాలను గూర్చి తెలుసుకోగలుగుతున్నాం.

### 2. చారిత్రక సంబధిత సాహిత్యం

మత సంబంధిత సాహిత్యంతో పాటు ప్రాచీన కాలంలో అనేక సాహిత్య రచనలు జరిగాయి. వీటిని చారిత్రక సంబంధిత సాహిత్యం అంటారు. ఇటువంటి సాహిత్యంలో వివిధ ధర్మసూత్రాలు, శ్రుతులు, పానిని, పతంజలి వంటి వారి రచనలైన వ్యాకరణం, కౌటిల్యుని అర్థశాస్త్రం, కాళిదాసు రచనలు, బాణభట్టు యొక్క హర్ష చరిత్ర మొదలైన వాటి నుండి ఆ సమయంలోని సామాజిక రాజకీయ పాలనా ప్రణాళిక, ఆర్థిక స్థితిగతులు మొదలైన వాటిని గూర్చి తెలుసుకున్నాం.

### 3. విదేశీ వివరణలు -

ప్రాచీన కాలంలో అనేక మంది విదేశీ యాత్రికులు భారతదేశానికి వచ్చారు. వారు ఆ కాలం నాటి సామాజిక, ఆర్థిక, ధార్మిక, పాలనా మొదలైన అనేక విషయంలను తమ యాత్ర గ్రంధాలలో రాశారు. ఈ రాతల వల్ల చరిత్రకు సంబంధించిన అనేక విషయాలను మనం తెలుసుకోగలుగుతున్నాం. ఈ యాత్రికులలో మెగస్థనీస్, ఫాహియాన్, హుమాన్ సాంగ్, అల్బరుణి, ఇబన్ భూటుటా మొదలైన వారు ముఖ్యులు, వారిలో చైనా యాత్రికుడైనా హుమాన్ సాంగ్, ఒడిషాలో పర్యటించెను.

**పైన తెలిపిన యాత్రికులు ఏ రాజుల కాలంలో భారతదేశానికి వచ్చారో వాటిని సేకరించి వ్రాయుము.**

### కాలాన్ని అనుసరించి చరిత్రను తరగతి విభజన ఎలా చేయుగలం -



కాలాన్ని అనుసరించి చరిత్రను మూడు తరగతులుగా విభజింపవచ్చును. అవి

1. ప్రాక్-చారిత్రక యుగం, 2) ప్రారంభ-చారిత్రక యుగం 3) చారిత్రక యుగం

### 1. ప్రాక్-చారిత్రక యుగం



అతి ప్రాచిన కాలంలో మానవులకు చదువుట, రాయుట తెలియదు. కావున ఆ కాలానికి చెందిన సంఘటనలు లిఖితరూపంలో మనకు లభించుట లేదు కావున ఆ కాలానికి చెందిన మానవుని జీవనవిధానం గూర్చి తెలుసుకొనుటకు

పురాతత్వ శాస్త్రవేత్తలు సంపాదించిన వస్తువులు, పరిశోధనలపై ఆధారపడవలసి యున్నది. వివిధ రకాల మట్టి పాత్రలు, అలంకారాలు, పనిముట్లు, అస్థి పంజరాలు, మొదలైన వాటినుండి ప్రజల జీవనవిధానానికి సంబంధించిన విషయాలను తెలుసుకోగలుగుతున్నాం. ఆ కాలం నాటి మానవులు వీరు నివాసం ఉండే గోడలపై చిత్రించిన వివిధ రకాల చిత్రాల నుండి వారికి సంబంధించిన విషయాలు తెలుసుకోగలుగుతాం.

### 2) ప్రారంభ లేక మొదటి చారిత్రక యుగం

మానవుడు చదువుట, రాయుట, నేర్చుకున్న తరువాత వివిధ సంఘటనలకు సంబంధించిన విషయాలను వారి రచనలలో పొందుపరిచారు. ఈ రాతలు పరిమితమైనవి. వాటిలో కొన్ని రచనలను చదువుట అసంభవ మైనవి. కావున ఆ కాలానికి సంబంధించిన సంఘటనలను గూర్చి తెలుసుకోవాలంటె రచనలతో పాటు ఆ నాటి ప్రాచీన వస్తుసముదాయాన్ని పరిశోధకుల పరిశోధనలపై ఆధాపడవలసియున్నది. సింధునదీలోయలో ఆ సమయంలో ఒక నాగరికతగా అభివృద్ధి చెందింది.

ప్రపంచంలో ఇంకా ఎక్కడెక్కడ ప్రాచీన నాగరికత అభివృద్ధి చెందిందో తెలుసుకొని ఒక జాబితాను తయారు చేయండి.

### 3. చారిత్రక యుగం -


రచనాభివృద్ధి చెందిన తరువాత మానవుడు వివిధ సంఘటనలను రాతిగోడలు, స్తంభాలు, రాగిరేకులు, తాళపత్రాలు, మట్టి పాత్రలు మొదలైన వాటిపై రాయగలిగారు. ఈ రాతల వల్ల ఆనాటి సామాజిక, ఆర్థిక సాంస్కృతిక స్థితిగతులను గూర్చి అనేక కొత్త విషయాలు తెలియసాగాయి. ఈ సమయానికి చారిత్రక యుగం అంటారు కాని కొన్ని రచనలు అతి పురాతన కాలానికి చెందినవగుటవల్ల వాటిలో అనేకం నశించిపోతాయి.

### భారతదేశ భౌగోళిక స్థితిలో చరిత్రకు గల సంబంధం ఏమిటి?

భూమిపై ఉత్తరార్ధగోళంలో భారతదేశం ఉంది (గ్లోబును చూడండి). ఇది ఆసియా ఖండం యొక్క దక్షిణతీరంలో సుమారుగా మధ్యభాగంలో ఉన్నది. భారతదేశం దక్షిణ భాగంలో మూడు ప్రక్కలందు సముద్రం వుంది. అందుచేత దీన్ని ద్వీపకల్పం లేక ఉపద్వీపం అందురు. ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఐరోపా ఖండాలకు సుమారుగా సమాన దూరంలో భారతదేశం వుంది. ప్రాచీన నాగరికత అభివృద్ధి చెందిన దేశాలు భారత సరిహద్దును తాకి యుండుటవల్ల లేక భారత దేశానికి అతి తక్కువ దూరంలో వుండుట కనిపిస్తుంది. ఈ దేశాలన్నింటిలోకి ఈశాన్యం సరిహద్దును తాకియున్న చైనా, పడమర ఇరాన్ ఉండగా ఇరాక్, ఇజ్రాయిల్ ఈజిప్టు నైసర్గిక గ్రీక్ మొదలైన దేశాలు మన దేశానికి తక్కువ పరిమాణంలో దూరంలో వున్నాయి.

### భారతదేశ నైసర్గిక జీవన విభజన -

నైసర్గిక వైవిధ్యాన్ని అనుసరించి భారతదేశాన్ని ఆరు ప్రాంతాలుగా విభజింపవచ్చును. అవి - హిమాలయ పర్వత ప్రాంతం, ఉత్తర సమతల మైదానం, కేంద్రీయ పీఠభూమి ప్రాంతం, తీరమైదాన ప్రాంతం, సముద్రంలోనిదీవుల సముదాయం పడమర యందు గల ఎడారి ప్రాంతం, వాటిలో కేంద్రీయ పీఠభూమి మిక్కిలి పెద్ద నైసర్గిక భాగం కాగా, పడమరనగల ఎడారి ప్రాంతం మిక్కిలి చిన్న నైసర్గిక భాగమగుచున్నది.




ପ୍ରାକୃତିକ ମାନଚିତ୍ର

భారతదేశపు మేపు

## నైసర్గిక విశేషం -

భారతదేశ చరిత్రను దాని నైసర్గిక స్వరూపం అనేక విధాలుగా ప్రభావితం చేస్తున్నది. భారతదేశంలో నాలుగు ముఖ్యమైన నైసర్గిక భాగాలు గలవు అవి - 1) పర్వత ప్రాంతాలు, 2) నదిలోయ ప్రాంతాలు 3) అడవులు 4) తీరమైదాన ప్రాంతాలు

### 1) పర్వత ప్రాంతాలు

భారతదేశపు ఉత్తర సరిహద్దులో ఉన్న మిక్కిలి ఎత్తైన హిమాలయ పర్వత వరుసలు మధ్య ఆసియా నుండి భారతదేశానికి వేరు చేస్తున్నాయి. హిమాలయ పర్వతాలు అడుగుభాగాలు, లోయలందు సారవంతమైన మట్టి గలదు. నీటి సంపద పరిపూర్ణమైయున్నది ఈ సదుపాయాల వల్ల ఈ ప్రాంతం వ్యవసాయానికి మిక్కిలి అనుకూలంగా ఉంది అందుచేత ఇచ్చట అధిక జనాభా నివసిస్తున్నారు.

అతి ఎత్తైన హిమాలయాలను దాటి భారతదేశంపై శత్రువులు దండెత్తి వచ్చుట సాధ్యం కానిపని. కాని వాయువ్య ప్రాంతంలో గల పర్వత వరుసలలోని ప్రాంతాలలో కొన్ని ఇరుకైన కొండమార్గాలు కలవు ఈ మార్గాల గుండా వివిధ సమయాలలో విదేశీయులు మన దేశంపై దండెత్తి రాగలిగారు. వర్తకవ్యాపారులు, పర్యాటకులు, కూడా ఈ మార్గాల గుండా భారతదేశానికి రాగలిగేవారు. వారి రాకవల్ల వారి ఆచారవ్యవహారాలు, తత్వము, భాషా, సాహిత్యం మొదలైన వాటి ద్వారామన సంస్కృతి ప్రభావితమగుతూ వచ్చేది.

దక్షిణ భారత పీఠభూమి యొక్క తూర్పు భాగముందు తూర్పు కనుమలు, పశ్చిమ భాగమందు పశ్చిమ కనుమలు వున్నవి. పశ్చిమ కనుమలు భారతదేశ మధ్య భాగం నుండి దక్షిణ దిశగా వ్యాపించి ఉన్నాయి. పశ్చిమ కనుమల ప్రాంతంలో అధికంగా వర్షం కురుస్తుండుట వల్ల దట్టమైన అరణ్యాలు గలవు ఇవికాకుండా దక్షిణ భారతదేశంలో అధిక భాగం కొండలు, ఉండుటవల్ల మట్టి నిస్సారంగా వుంటుంది. కాని ఖనిజ సంపదలు ఉ న్నాయి.

మీ గ్రామం పట్టణం చుట్టూ ఏమేమి వ్యాపించి ఉన్నాయో రాయండి.

### 2. నదిలోయలు

మన దేశంలో హిమాలయ పర్వత ప్రాంతానికి, దక్షిణ పీఠభూమి ప్రాంతానికి మధ్య విశాలమైన సమతల మైదానం గలదు ఇది తూర్పు పడమరలకు మధ్యగా పొడవుగా వ్యాపించి యున్నది. సింధు, గంగా, బ్రహ్మపుత్ర మొదలైన జీవ నదులు యొక్క ఒండ్రు మట్టితో ఈ సమతల ప్రాంతం ఏర్పడి ఉన్నది ఈ ప్రాంతంలోని మట్టి మిక్కిలి సారవంతమైనది. అధికంగా నీరు లభిస్తుంది. అందువల్ల ఈ ప్రాంతంలో అనేక రకాల పంటలు అధిక పరిమాణంలో పండుతున్నాయి. అందుచేత ఈ ప్రాంతంలో అత్యధిక జనాభా గలదు ఈ కారణాల చేత నదీలోయ లందు ప్రాచీన నాగరికత వికసించినది.

### 3. అరణ్యాలు -

భారతదేశంలోని హిమాలయ పర్వతాల అడుగు భాగంలోనూ, పశ్చిమ కనుమల పడమటి భాగంలోనూ అధికంగా వర్షం కురుస్తున్నది. దీని వల్ల ఈ ప్రాంతంలో దట్టమైన అరణ్యాలు పెరిగి వున్నాయి. ఇవి కాకుండా దక్షిణ భారతదేశంలోని అధిక ప్రాంతంలోనూ తూర్పు, ఈశాన్య ప్రాంతంలోనూ కొన్ని ప్రాంతాలలో అరణ్యాలు గలవు. అరణ్యాల నుండి లభించే వస్తు సంపదపై ఆధారపడి ఇచ్చట ప్రజలు నివాసాలను ఏర్పరచుకొని ఉన్నారు అరణ్యాలలోని శాంతియుతమైన పరిస్థితులు నాగరికతను ముఖ్యంగా మతం, వేదాంతం, సాహిత్యముల ఉన్నతికి సహకరించేది.

### 4. తీరమైదానాలు -

మన దేశంలో పడమటి భాగంలో అరేబియా సముద్రం, తూర్పు భాగంలో బంగాళాఖాతం, యొక్క తీర ప్రాంతలో సమతల మైదానాలు గలవు. పడమర తీరమైదానం కంటే తూర్పు తీర మైదాన ప్రాంతం అధిక వెడల్పుగా ఉన్నది. పడమటితీర మైదానం గుజరాతు నుండి కేరళ వరకు వ్యాపించియున్నది. తూర్పు తీరమైదానం ఒడిషా నుండి తమిళనాడు వరకు వ్యాపించియున్నది. సబర్మతి, మహి, నర్మదా, తపతి మొదలైన నదులు ఒండ్రుమట్టి ద్వారా పడమటి తీరమైదానం ఏర్పడియుండగా మహానది, కృష్ణ, కావేరి, గోదావరి, మొదలైన నదులు ఒండ్రుమట్టి ద్వారా తూర్పు తీరమైదానం ఏర్పడియున్నది. సముద్రతీర మైదానములు మిక్కిలి సారవంతమైన వ్యవసాయానికి అత్యధికంగా ఉపయోగపడుచుండుట వల్ల ఈ ప్రాంతంలో అధిక జనాభా గలదు. తీరమైదాన ప్రాంతంలోని నదీ ముఖ్యద్వారము లందు అనేక ఓడరేవులు గలవు. వాటి ద్వారా సముద్ర మార్గాలలో వ్యాపారం సాగేది. ఈ ప్రాంతాలలో కూడా అనేక చారిత్రక పట్టణాలు ఉన్నాయి.

భారతదేశం యొక్క పడమటి తీరమైదానంలో ఉన్న పట్టణాల పేర్లను మేపు చేసి ఒక జాబితాను తయారు చేయండి.

## అభ్యాసం

### 1. క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలను రాయండి.

క) మానవుని యొక్క అతిప్రాచీనకాలం నుండి సంభవిస్తున్న సంఘటనల అవిచ్ఛిన్న క్రమాభివృద్ధే చరిత్ర అని ఎందుకంటారో రాయండి.

ఖ) చరిత్రను ఎందుకు చదవాలి ?

గ) చరిత్రను గూర్చి తెలుసుకొనుటకు అవసరమయ్యే వివిధ కారకాలు ఏమి?

ఘ) కాలాన్ని అనుసరించి చరిత్రను ఎన్ని భాగాలుగా విభజించడమైనది?

ఙ) భారతదేశ భౌగోళిక పరిస్థితులు దాని చరిత్రను ఏ విధంగా ప్రభావితం చేస్తాయి ?

చ) భారత చరిత్రను అధికంగా ప్రభావితం చేస్తున్న రెండు నైసర్గిక స్వరుపాలేవి ? అందుకు కారణాలు రాయండి?

### 2. క్రింది ప్రశ్నలకు 30 పదాలకు మించని జవాబులు రాయండి.

క) నైసర్గిక వైషమ్యాన్ని అనుసరించి భారదేశాన్ని ఎన్ని నైసర్గిక భాగాలుగా విభజింపవచ్చును? అవి ఏవి?

ఖ) ఇరుకైన పర్వత మార్గాల ద్వారా భారతదేశానికి ఎవరు వచ్చారు? మన సంస్కృతి ఎలా ప్రభావితమయ్యింది?

గ) పడమటి కనుమలు ఎక్కడి నుండి ఎక్కడ వరకు వ్యాపించివున్నవి ? ఇవి దట్టమైన అరణ్యాలతో నిండి ఉండుటకు కారణాలేమి?

ఘ) సమతల మైదానాలు ఎలా ఏర్పడుతున్నాయి? ఇచ్చట రకరకాల పంటలు బాగుగా పండుటకు కారణాలేమి?

ఙ) సముద్రమార్గాలలో వ్యాపారాభివృద్ధి ఎలా జరిగింది?

చ) నదీలోయ మార్గాలలో అధిక జనాభా నివసిస్తున్నారు? ఎందుచేత?

ఛ) ఏ ప్రాంతాలలో అధిక జనాభా నివసిస్తున్నారు? కారణమేమిటి?

**3. క్రింది ప్రశ్నలలో ఒక్కొక్క వ్యాక్యంలో జవాబులు రాయండి.**

క) ఎచ్చట అనేక ఓడరేవులు ఏర్పడ్డాయి?

ఖ) అడవులలోని ప్రశాంత వాతావరణం ఏఏ రంగాల అభివృద్ధికి సహాయపడింది?

గ) మనదేశంలో ఏ సమతల మైదానాలు ఏ ప్రదేశంలో గలవు?

ఘ) ఏ సమతల మైదానం అధిక విశాలంగా వుంది?

ఙ) పడమర తీర మైదానం అని దేన్ని అందురు?

చ) తూర్పు తీరమైదానం అని దేన్ని అందురు?

**4. బ్రాకెట్లలోని పదాలలో సరైన పదాన్ని ఎంచి ఖాళీలను పూర్తి చేయండి.**

క) నేటికి సుమారు.........................లక్షల సంవత్సారాలకు పూర్వం భూమిపై మానవ సృష్టి జరిగినట్లు భావిస్తున్నారు?

( 12, 13, 14, 15 )

ఖ) ప్రాచీన కాలంలో.........................ఆకులపై వ్రాస్ వారు.

( మర్రి, పనస, తాటి, గుగ్గిలం )

గ) కాలాన్ని అనుసరించి చరిత్రను.........................భాగాలుగా విభజింపవచ్చును.

( 2, 3, 4, 5 )

ఘ) భారతదేశంలో.........................మిక్కిలి పెద్ద నైసర్గిక ప్రాంతం అగును.

( హిమాలయపర్వత ప్రాంతం, ఉత్తరసమతలమైదానం, పడమర ఎడారిప్రాంతం, కేంద్రీయ పీఠభూమి)

**5. కింది వాక్యాలలో గీతలున్న పదాలకు మార్చకుండా తప్పులున్నచో సరిదిద్ది రాయండి.**

క) సింపాంజీల వల్ల క్రమవికాసం వల్ల మనవ సృష్టి జరిగింది. '

ఖ) ఇతిహాసం అనే పదం లాటిన్ పదమైన హిష్టోరి పదం నుండి వచ్చింది.

గ) భువనేశ్వరానికి దగ్గరలో గల రత్నగిరి వద్ద గల రాతిపలకం పై ఇరవైరెండువందల సంవత్సారాలకు పూర్వం రాతలు బయల్పడ్డాయి.

ఘ) బాణభట్ ఒక విదేశీ యాత్రికుడు.

ఙ) మనదేశం తూర్పు భాగంలో అరేబియా సముద్రం గలదు.

**6. ప్రతీ ప్రశ్న దిగువున ఇచ్చిన సమాధానాలతో సరైన సమాధానం ప్రక్కన ( √ ) గుర్తుంచండి.**

క) నర వానర సంబంధం ఎవరితో వుంది?

- పులి
- గాడిద
- ఒంటె
- ఒరంగా ఒటంగా

ఖ) మానవుని భౌతిక గుణాలతో సంబంధం వున్న జీవిఏది?

- గొరిల్లా
- సింపాంజి
- కోతులు
- గాబన

గ) హర్ష చరిత్రను ఎవరు రాశారు?

కౌటిల్యుడు పతంజలి

పాణిని బాణభట్టు

ఘ) పురాతన వస్తుసంబంధితమైన ఒక ఉదాహరణ

ఉపనిషత్తులు మట్టి పాత్రలు

వేదాలు మహాభారతం

ఙ) ఇరాన్ దేశం భారతదేశానికి ఏదిశలో వుండేది?

తూర్పు పడమర

ఉత్తర దక్షిణ



## మీరుచేలియవలసిన పని



వివిధ రకాల ప్రాచీన పట్టణాలు, దేవాలయాలు, బొమ్మలను సంపాదించండి. అవి దేనికి ప్రసిద్ధి రాయండి.


2వ అధ్యాయం

# మొట్ట మొదటి ప్రాచీన సమాజం

ఒక ఉపాధ్యాయుడు కొంత మంది విద్యార్థులతో కలసి ఒక వస్తు ప్రదర్శనశాలకు వెళ్లారు అచ్చట పిల్లలతో వేరువేరు గదులలో తిరుగుతూ వాటిని పరిశీలించు సమయంలో ఒక గదిలో అనేక రాళ్లి వేరువేరు గాజు పెట్టెలలో భద్రపరచి యుండుటను చూశారు. వాటిని చూసి వికాస్ అనే విద్యార్థి, సార్ ఈ సామన్యమైన రాళ్లను ఈ విధంగా జాగ్రత్తగా ఎందుకు ఉంచుచున్నారు? అని అడిగాడు దాన్ని విన్న ఉపాధ్యాయుడు చెప్పసాగాడు.



నేటికి సుమారు 15 లక్షల సంవత్సరాలకు పూర్వం అడవి మనుష్యులు కాలంలో నరవానర ఆదిమానవులు ఉత్పత్తి అయింది. వారి తెలివితేటలు కేవలం ఆహారం సంపాదన, ఆత్మరక్షణలకే పరిమితమై యుండెను. ఆకలి బాధ నుండి కాపాడు కొనుటకై జీవజంతువులను చంపి, వాటి పొచ్చి మాంసాన్ని తినెడివారు. ఒక ప్రాంతంలో వేట, పండ్లు, కాయలు మొదలైన ఆహార పదార్థాలు కొరత ఏర్పడినచో మరొక స్థానానికి వెళ్లిపోయెడివారు. బట్టల వాడుక వారికి తెలియదు. అందుచేత వారు నగ్నంగా తిరిగెడివారు. మాట్లాడడం వారికి తెలియదు. వివిధ రకాల సైగల ద్వారా తమ భావాలను వ్యక్తం చేసేటివారు. ఈ విధంగా సంచార జీవనం చేయుట మిక్కిలి కష్టంగాను ప్రమాదంగాను ఉండేది.



మానవ క్రమ వికాసం

అడవి మానవులు - ఆధునిక మానవులు మధ్య ఏ ఏ భేదాలు ఉన్నాయి పరిశీలించి రాయండి.

తమ ప్రాణాలను కాపాడుకొనుటకై వారు రాతిని ఉపయోగించేవారు. చాలాకాలం వరకు వారికి రాయే నిత్య వ్యవహార వస్తువుగా ఉండెను. అదేవారికి ముఖ్యమైన ఆయుధం. అందుచేత ఆ యుగానికి రాతియుగం అంటారు. రాతితో చేసిన పనిముట్లను వాడుకలోనికి తెచ్చుకోగలిగారు. ఈ రాతి వినియోగాన్ని అనుసరించి ఈ యుగాన్ని రెండు భాగాలుగా విభజించడమైనది. అవి క) పాతరాతియుగం ఖ) కొత్తరాతి యుగం.

### క) పాతరాతి యుగం

పాతరాతియుగంలో మానవుడు ఆహార సంపాదనకు ఆత్మరక్షణకు రాయినే ఏకమాత్ర ఆయుధంగా ప్రయోగించెటివారు. వీరు ఉపయోగించే ఆయుధాన్ని సున్నితంగా, అందంగా ఉండేవికావు. అందుచేత ఈ యుగానికి పాతరాతియుగం పిలువబడినది. తమకు అవసరమయ్యే ఆహారాన్ని సంపాదించుకొనుటకు మరియు జీవనం సాగించుటకు ఈ యుగానికి చెందిన మానవులు కొంత ఆలోచన చేయసాగారు మొదటవారు ఉన్న ప్రాంతంలో పండ్లు, కాయలు, వేటకు జంతువుల కొరతను గుర్తించిన తరువాత ఆ స్థానాన్ని విడిచిపెట్టి పాయెడివారు రెండవది ఋతువులను అనుసరించి వివిధ రకాల చెట్లు పండ్ల కాయలతో నిండియుండుటను గుర్తించగలిగారు. అందుచేత ఋతువులను అనుసరించి స్థానం మార్పిడి చేయసాగారు మూడవది అత్యధిక నీరు, సారవంతమైన మట్టి, భూములు గల నదీలోయలు పశువులకు, పక్షులకు స్థానాలై యుండుటని తెలుసుకోగలిగారు. అందుచేత పశువుల వేటకై వారు ఒక నదిలోయ నుండి మరోనదీలలోయకు వెళ్లెడివారు.

ఆదిమానవులు రాతి పనిముట్లను ఎందుకు ఉపయోగించెడివారు ఆలోచించి రాయండి.


### పనిముట్లు

పంజాబ్‌లోని సోనానది, ఉత్తర ప్రదేశలోని బిలా నదీలోయలు, దక్షిణ పీఠభూమిలోని కొన్ని ప్రాంతాలలో ఆకాలంలో తయారైన రాతిగొడ్డలి, బల్లెం, పార మొదలైనవి లభించేవి. వీటిని వారు త్రవ్వటకు, కోయుటకు, గుండచేయుటకు, వేట చేయుటకు మొదలైన పనులందు వినియోగించేవారని ఊహించడమైనది. వీరి ఆయుధాలు అందంగా, సున్నితంగా లేకుండేవి. కాని ఆ ఆయుధాలు సహాయంతో వారు సులభంగా జీవజంతువులను వేటాడేవారు. చెట్ల బెరడులను తీయగలిగేవారు. జంతువుల చర్మాన్ని తొలగించుటకు తరువాత కాలంలో వీరు ఒక శక్తివంతమైన రాయిని తెలుసుకోగలిగారు. ఈ రాయిని కొట్టుటకు, గుండ చేయుటకు, రాపిడి చేయుటకు మొదలైన పనులందు ఉప యోగించేవారు. చేన్నైకి సమీపంలో శక్తివంతమైన ఈ రాతితో తయారైన సుత్తి లభించింది.



బట్టలు - నివాస గృహములు -

పాతరాతి యుగపు మానవులు ఆహారాన్ని సంపాదించుకునేడివారు. ఆహారం కొరకు ప్రకృతిపై ఆధారపడియుండేవారు. ఆకలివేస్తే తినేవాడు. చలినుండి ఎండనుండి కాపాడుకొనుటకై శరీరాన్ని కప్పుకొనుట వారికి తెలియదు. కాలక్రమంలో వారు జంతుచర్మాలన్నీ చెట్ల బెరడులను బట్టలుగా ఉపయోగించుకోగలిగారు. జీవజంతువుల నుండి కాపాడుకోనుట వీరు చెట్టు తొర్రలందు, కొండగుహలందు ఉండెడివారు.



ఆదిమానవుల

## అగ్గిని ఉపయోగించుట -

ఈ యుగంలో మానవులు మొదటి ఒక రాయిపై మరొక రాయిని ఉంచి రాపిడి చేసి అగ్గిని మండించుట నేర్తుకున్నారు. ఆ అగ్గిపెట్టి చెట్లనీ ఆకులను కాల్చి బూడిద చేసేవారు. దాన్ని పరిశీలించగలిగారు. అందుచేత మండించుటకై ఈ నైపుణ్యాన్ని ఉపయోగించసాగారు. అగ్గిని ఉపయోగించుట వల్ల ఆదిమానవుని జీవన విధానంలో మార్పు సంభవించింది.



1. మొదట అగ్నిని సహాయంతో చలినుండి కాపాడుకోగలిగారు.
2. అగ్గినుండి వెలువడే కాంతి సహాయంతో క్రూరమృగాల నుండి రక్షణ పొందెడివారు.
3. అగ్గిలో జంతు మాంసాన్ని కాల్చి తినుట నేర్చుకున్నారు. పచ్చి మాంసం కంటె కాల్చిన మాంసం అధిక రుచిగా ఉండుటను గుర్తించగలిగారు.

దక్షిణ పీఠభూమిలోని కొన్ని రంగాలలో ఉన్న బూడిద కుప్పలను బట్టి ఈ యుగానికి చెందిన మానవులు అగ్గిని ఉపయోగించేవారిని ఊహించడమైనది.

## చిత్రలేఖనం -

వివిధ గుహలందు ఈ యుగపు మానవులు గీసిన చిత్ర లేఖనాలు బయట పడ్డాయి. ఫ్రాన్సు, స్పెయిన్, ఇటలీ, జర్మనిలోని వివిధ గుహలందు కొండలందు వివిధ రకాల పశువులు, పక్షులు, బల్లాజింకలును వేటాడుట, పరుగెత్తుతున్న అడవి దున్నలు మొదలైన చిత్రలేఖనాలు కనుగొనడమైనది. ఒడిషాలో గురుహాండి, బిక్రమభోయి, మనికొమడ, జోగీమఠం మొదలైన కొండలలో ఇటువంటి చిత్ర లేఖనాలు కనిపించాయి.

ఈనాటికి కూడా మనదేశంలో కొన్ని ప్రాంతాలను ఆదివాసులు వేటాడుట, పండ్లు దుంపలు కూడబెట్టుట కొని తింటూ సంచార జీవనం చేస్తున్నారు. కేరళలో నివసించిన్న ఫాంఢారామ్, ఒడిషాలో కొరాపుట్ నందలి బొండ జాతికి చెందిన ఆదివాసులు ఈ విధమైన ప్రాచిన సంస్కృతిలో ఈనాటికీ జీవిస్తున్నారు.



### ఖ) కొత్త రాతియుగం -

వేలకొలది సంవత్సరాలు సంచార జీవనం చేసి మానవుడు క్రమంగా స్థిరనివాసాలను ఏర్పాటు చేయగలిగారు. అనుకోకుండా ఒకనాడు మీరు గింజల విసంను మొలకలు వెలువడుటకు తెలుసుకున్నారు. గింజలు మట్టిలో నాటి నీల్లుపోయగా మొలకెత్తి అవి చెట్లగా పెరగడం తెలుసుకున్నారు. అప్పటినుండి వ్యవసాయం ప్రారంభమయ్యింది. ఆహారం కొరకు తిరగవలసిన అవసరం అతనికి లేకపోయింది. కాలక్రమంలో అతడు నదీలోయందు గుడిసెలు నిర్మించుకొని స్థిరనివాసం చేయసాగాడు. ఆ తరువాత కాలంలో గోధుమలు, కంది, ధాన్యం పండ్లు, కూరగాయలు పండించుటను గూర్చి నేర్చుకున్నారు.

వ్యవసాయ పనులందు సహాయనికి ఈ యుగంలో మానవుడు తొలిసారిగా పశుల పోషణను ప్రారంభించాడు. మొదటి ఏటలో సహకారనికై కుక్కలను పెంచుట ఆ తరువాత ఆవులు, గొర్రెలు, మేకలు, మొదలైన పశువులను పెంచగలిగాడు. గుర్రం, గాడిదలను తరువాత కాలంలో పసువులను మోసుకొని పోవుటకై ఉపయోగించుకోగలిగారు. నదిలోయలందు అధిక పరిమాణంలో నీరు, సారవంతమైన మట్టి ఉండుటవల్ల అతనికి వ్యవసాయం చేయుటకు మిక్కిలి సదుపాయంగా వుండెను. పశుపోషణ వల్ల అతడు అనేక లాభాలు పొందగలిగాడు.



కొత్తరాతి యుగపు పశువులు

పశువుల నుండి లభించే పాలను, మాంసాన్ని ఆహారంగా ఉపయోగించుకొనేవారు.

బట్టలను తయారుచేయుటకై పశుచర్మాలు గొర్రెల బొచ్చు (ఉన్ని) ని ఉపయోగించి కొనేడివారు.

గాడిద చర్మం, గుర్రం చర్మం ఎద్దులను బరువులు మోయుటకై వినియోగించెడివారు. పశువుల పేడను ఎరువులుగా ఉపయోగించెడివారు. దానివల్ల పంటల దిగుబడిని పెంచుకొనెడివారు.

## చక్రాల వినియోగం -

చక్రాలను వినియోగించుట అన్నది కొత్తరాతియుగపు మానవుల జీవన విధానంలో గొప్ప మార్పులను తీసుకొచ్చింది. వాటి సహాయంతో వారు వివిధ రకాల మట్టి పాత్రలను చేయగలిగారు. కాలక్రమంగా చక్రాలను ఉపయోగించి ఖండించి బండిని తయారు చేయగలిగారు. దీని వల్ల వ్యవసాయ సామాన్లను అధికవేగంగాను అధిక పరిమాణంలోనూ తీసుకొనుట సులభమయ్యింది. తరువాత కాలంలో ఈ చక్రాల దారం తీయటంలో వారికి ఉపయోగపడ్డాయి. వాటితో దారం తీసి బట్టలు నేసేవారు.

ఈ యుగంలో చక్రాలను మనం ఏఏ పనులందు వినియోగిస్తున్నామో ఒక జాబితాను తయారుచేయండి.

## మట్టి పాత్రలు -

భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో ఈ యుగపు మానవులు ఉపయోగించిన మట్టి పాత్రలు లభించాయి. వీటిని వారు నిత్య జీవితంలో ఉపయోగించుకొనెడివారు ఈ పాత్రలలో వారు వంట చేసుకొనెడివారు. ఆహార ధాన్యాలను నిలువచేసుకొనెడివారు. అని పరిశోధకులు ఊహిస్తున్నారు.

## పనిముట్లు -

కొత్తరాతియుగపు మానవులు ఉపయోగించిన ఆయుధాలు పాతరాతియుగపు మానవులు ఉపయోగించిన ఆయుధాలకంటే ఎంతో ఉన్నతంగా వుండెను. అందంగా, వాడిగా, నునుపుగా ఉండేవి. అందుచేతనే ఈ యుగానికి కొత్తరాతియుగం అన్నారు.



కొత్తరాతి యుగపు మానవుల పనిముట్లు

వేటతో పాటు ఇతర కార్యక్రమాలలో కూడా వీటిని ఉపయోగించేవారు. రాయి, ఎముకులతో తయారు చేసిన సూదెలు కూడా వాడెడివారు. చర్మంతో పాటు దుస్తులను తయారుచేసుకొనుటకు ఈ సూదులను ఉపయోగించెడివారు. ఒడిషాలోని మయుర్‌భంజ్ కొత్త రాతియుగానికి చెందిన పనిముట్లు లభించాయి.

ఆయుధాలు వాడిగా ఉండి మెరుస్తుండటకై ఆ సమయంలో ప్రజలు ఏం చేసేవారో రాయండి.

## మత నమ్మకం -

కొత్త రాతియుగంలో మానవులు ప్రకృతిని ఆరాధించెడివారు. అందుచేత ప్రకృతి యొక్క వివిధ రుపాలైన నదులు, కొండలు, సూర్యుడు, చెట్లు మొదలైన వాటి నిప్పు పుజించెడివారు. వారికి పునర్జన్మపై నమ్మకం వుండేది. మనిషి చనిపోతే అతని శరీరంతో పాటు, అతడు ఉపయోగించిన ఆహార పదార్థాలు పనిముట్లను పాతి పెట్టెడివారు.

కాలక్రమంలో ఈ యుగానికి చెందిన మానవులు తెగలుగా ఏర్పడ్డారు. అవసరాన్ని బట్టి వివిధ రకాల పనులు చేసేడివారు. ఒకొక్క తెగకు అందులో ఒకన్ని నాయకుడుగా ఎన్నుకొనెడివారు. అతని నాయకత్వంలో మిగిలిన వారు అతని ఆదేశాను మన్నించెడివారు ఈ విధంగా మానవ నాగరికత వికాసానికి మార్గం ఏర్పడింది.

## అభ్యాసం

### 1. క్రింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

క) పాతరాతి యుగపు మానవుల జీవన విధానం ఎలా ఉండేది?

ఖ) అగ్నిని గూర్చి తెలుసుకున్న తరువాత పాతరాతియుగంలో ప్రజలు ఎటువంటి లాభాలు పొందెడివారు?

గ) పాతిరాతి మానవులు పనిముట్లను ఏఏ పనులందు ఉపయోగించేవారు?

ఘ) కొత్తరాతి యుగపు మానవుల ఆయుధాలకు, పాతరాతియుగం మానవుల ఆయుధాలకు మధ్య భేదాలను రాయండి?

ఙ) ఆదిమానవులు ఏఏ పశువులను పెంచేవారు? వాటివల్ల ఎటువంటి సదుపాయాలు పొందేవారు?

చ) మానవులు మొదటి నదీలోయలందు నివాసాలు ఏర్పాటు చేసుకొనుటకు కారణాలేవి?

### 2. క్రింది ప్రశ్నలకు 30 పదాలకు సరైన జవాబులును రాయండి.

క) కొత్తరాతియుగపు మానవులు వ్యవసాయాన్ని ఎలా ప్రారంభించారు? ఏ వ్యవసాయ చేసేడివారు?

ఖ) చక్రాన్ని కనుగొని కొత్తరాతియుగపు మానవులు వాటిని ఏ ఏ పనులందు ఉపయోగించెడివారు.

గ) పాతరాతియుగపు మానవులకు, కొత్తరాతియుగపు మానవులకు మధ్య గల భేదాలను రాయండి.

ఘ) కొత్తరాతియుగపు మానవులు ప్రకృతిని ఆరాధించేడివారు అని ఎలా చెప్పగలవు?

ఙ) పాతరాతియుగపు మానవులు ఒక నదీలోయ నుండి మరొక నదీలోయలందు నివాసాలను ఎందుకు మార్చెడివారు?

### 3. క్రింది ప్రశ్నలకు ఒకొక్క వాక్యంలో సమాధానాలు రాయండి.

క) ఆదిమానవులు తమ నివాసాలను ఎందుకు మారుస్తుండేవారు?

ఖ) ఆకలి భాధనుండి కాపాడుటకై ఆదిమానవులు ఏం చేసేడివారు?

గ) ఆదిమానవులు రుతువులను అనుసరించి ఎందుకు ఒక స్థానం నుండి మరొక స్థానానికి వెళ్ళేవారు?

ఘ) తమను తాము రక్షించుకొనుటకై పాతరాతియుగపు మానవులు ఏం చేసేడివారు?

ఙ) భారతదేశంలో ఎక్కడెక్కడ రాతియుగపు మానవుల పనిముట్లు బయల్పడినవి ?

చ) ఆదిమానవులు ఏ ఏ పదార్థాలను బట్టలుగా వాడేవారు?

ఛ) శక్తిమంతమైన రాతిని గూర్చి తెలుసుకున్న తరువాత ఆదిమానవులు దాన్ని ఏ ఏ పనులందు ఉ పయోగించుకొన్నారు?

జ) క్రూర మృగాల నుండి రక్షించుకొనుటకై ఆదిమానవులు ఎక్కడ వుండేవారు?
ఝ) ఆదిమానవులకు సంబంధించిన చిత్రలేఖనం ఒడిషాలో ఎక్కడెక్కడ బయల్పడ్డాయి?
ఞ) ఒడిషాలో ఎక్కడ కొత్తరాతియుగపు మానవుల పనిముట్లు బయల్పడినవి?

**4. బ్రాకెట్లలోని పదాలలో సరైన పదాన్ని ఎంచి ఖాళీలను పూర్తిచేయండి.**

క) పాతరాతి యుగపు మానవుల చిత్రలేఖనం..........................అందు బయల్పడినది.
(రాళ్ళు, గుహలు, కొండలు, గుడిసెలు)

ఖ) ఈనాడు కేరళలో..........................తెగవారు సంచార జీవనం చేయుచున్నారు.
( పాండరామ, బండ, పోరజా, జువంగా)

గ) కొత్తరాతియుగపు మానవులు వస్తువులను మోసుకొని పోవుటకై..................ను ఉపయోగించెడివారు.
(గేదెలు, గుర్రాలు, ఏనుగులు, జింకలు)

ఘ) రాతియుగపు మానవునకు చక్రాలు వినియోగం...............పనులందు సహాయపడింది.
(వ్యవసాయం, వేట, రవాణా, ఇళ్ళు నిర్మాణం)

ఙ) మానవుడు మొదటి.......................అందు స్థిరనివాసం ఏర్పాటు చేసుకొనెను.
(పర్వతప్రాంతం, నదీలోయ, అరణ్యము, మంచుప్రాంతము)

**5. క స్తంభంలోని పదాలకు సరైన పదాలను ఖ స్తంభం నుండి ఎంచి రాయండి.**

| క | ఖ |
|---|---|
| గుహలు | బట్టలు |
| కుక్కలు | ఎరువులు |
| జంతుచర్మాలు | గృహనిర్మాణం |
| పేడ | రవాణాకొరకు |
| చక్రాలు | రోడ్లపనులు |
| | రక్షణ కొరకు |



## మీరు చేయవలసిన పనులు



ఈనాడు చక్రాలను మనం ఏ ఏ పనులందు ఉపయోగిస్తున్నామో వాటిని ఒక జాబితాగా రాయండి.

3వ అధ్యాయం

# మొదటి వ్యవసాయం - పశుపోషణ

ఒక రోజు నాన్నగారితో రైలులో వెల్తుండగా అనేక ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు మేస్తుండడం వాటిని కాపలా వారు కాస్తుండడం గిరీస్ చూశాడు. వాటిని గూర్చి తెలుసుకోవాలని వాళ్ళ నాన్నగారిని అడిగాడు. గిరీశ్ నాన్నగారు చెప్పిన విషయాలు తెలుసుకుందాం రండి.



నేటికి సుమారు 10,000 సంవత్సరాలకు పూర్వం ఇజ్రాయిల్ అనే ప్రదేశంలో ప్రజలు మొట్టమొదటి వ్యవసాయ పనులను ప్రారంభిచారనే ప్రమాణాలు మనకు దొరికాయి. సుమారు 12,000 సంవత్సరాలకు పూర్వం భూమిపై శీతోష్ణస్థితిలో ఎంతో మార్పు వచ్చింది. శీతోష్ణస్థితిని మార్పుతో నాటి మానవుడు తన చుట్టుప్రక్కలందు గల పరిస్థితులను గూర్చి తెలుసుకో సాగాడు. ఇవన్నీ కొత్తరాతియుగంలో జరిగిన సంఘటనలు. ప్రజలు సంచార జీవితాన్ని విడిచిపెట్టి ఒక చోట స్థిరంగా నివాసాలను ఏర్పాటు చేసుకున్నారు.

వ్యవసాయ పనులు ఎలా ప్రారంభమయ్యాయో సరిగా తెలియదు చెట్ల పండ్లలోని గింజలు మట్టిలో పడి మొలకెత్తుటకు మానవుడు చూశాడు. ఆ తరువాత తాను స్వయంగా వాటిని పెంచాలని ప్రయత్నించాడు ఇదే వ్యవసాయునికి నాంది అని భావిస్తున్నారు. వ్యవసాయం ప్రారంభించిన తరువాత ప్రజలు వివిధ రకాల ఆహరధాన్యాలను పండించగలిగారు. గోధుములు, యవాలు, మొట్టమొదట పండించగలిగారు. కొత్త రాతియుగానికి చెందిన కొడవలి అనే పరికరం దొరుకుట వల్ల ఆకాలంలో వీరుపైరులను కోసేడివారు. వ్యవసాయ పనులు వల్ల ప్రజలు పలు ప్రాంతాలకు సంచారం చేయకుండా ఒకచోట స్థిరంగా ఉండుటకు ఇష్టపడ్డారు. అచ్చటవారు నివసించేటందుకు ఇళ్ళుకట్టుకున్నారు వ్యవసాయంతో పాటు అడవి జంతువులను వేటాడేవారు.

మీ ప్రాంతంలో వ్యవసాయం చేయుటకై ఏఏ పరికరాలను వాడుతున్నారో తెలుసుకొని రాయండి.

శీతోష్ణస్థితిలో ఉష్ణోగ్రత పెరుగుట వల్ల గడ్డి జాతికి చెందిన మొక్కలను చూడగలిగారు, జింక, మేక, గొర్రె, ఆవు మొదలైన పశువులు అచ్చట నివసించడం ప్రారంభించాయి. వ్యవసాయంతో పాటు ఆనాటి మానవులు

ఈ

పశువులను పెంచుట ప్రారంభించారు మొట్టమొదటి పెంపుడు జంతువుగా కుక్క మానవునికు చేరికయ్యింది. ఆ తరువాత మానవుడు పందులు, మేకలు, గొర్రెలు, ఆవులు, గాడిదలు మొదలైన వాటిని పెంచసాగారు. పశువుల అవసరాన్ని గుర్తించిన వీరు వాటిని మందలుగా ఉంచెడివారు. పెంపుడు పశువులను క్రూరమృగాల నుండి కాపాడుటకై ప్రయత్నాలు చేయసాగారు. దీని ఫలితంగా పశుపోషణ ఒక నియమితమైన కార్యక్రమంగా పరిణమించింది.

ప్రజలు ఒకేచోట స్థిరంగా వుండుటవల్ల ఏ ఏ లాభాలు పొందగలిగారు స్నేహితులతో ఆలోచించి రాయుండి.

భారతదేశంలో కొత్త రాతియుగం ఆలస్యంగా ప్రారంభమయ్యిందని భావిస్తున్నారు. కొత్త రాతియుగానికి చెందిన మానవులు భారతదేశంలో నివాసాలు ఏంచుకున్న స్థలాలు కనుగొనుబడినవి అని నమ్ముతున్నారు.

ఈ సమయంలో వాడిన చేతి పనిముట్లను వాడిగాను, నునుపుగాను, అందంగాను వుండెను. పశువును కూడా వాడేవారు. వివిధ రకాల మట్టి పాత్రలను తయారు చేయుట ప్రజలు ఒక వృత్తిగా స్వీకరంచారు. ప్రజలు ఆహారధ్యానాలు, త్రాగునీరు, పశువు పాలు నిలువాడుంచుకొనుటకు, ఆహారాన్ని వండు కొనుటకు వివిధ రూపాలలో మట్టి పాత్రలను తయారుచేసి వినియోగించుకొనెడివారు. మొదట ఈ మట్టి పాత్రలను చేతితో తయారుచేసెడివారు. తరువాత కుమ్మర చక్రమును ఉపయోగించగలిగారు. మట్టి పాత్రలు అందంగా ఉండుటకై నునుపుగా చేసి వాటిపై బొమ్మలు గీసెడివారు. కొత్తరాతి యుగం చివరి నాటికి గొప్ప మార్పు వచ్చింది. రాతితో చేసిన జంతువుల ఎముకుతో చేసిన అయుధాలను ఉపయోగించుతూ వాడు లోహాల నివియోగం గూర్చి తెలుసుకున్నారు. మొట్టమొదట వీరు రాగిని గూర్చి తెలుసుకున్నారు. రాగితో తగరం, జింకు, కలిపి కంచును తయారుచేయగలిగారు. ఈ యుగాన్ని రాగి, రాతియుగం అందురు. ఈ యుగంలో రాతిపనిముట్లును లోహపనిముట్లును కూడా వాడెడివారు. కర్ణాటకలోని మైశూరు సమీపంలోని బ్రహ్మగిరి నందు ఈ లోహాలతో చేసిన చాకు, కత్తి లభించాయి.

రాగి కంచులను మనం ఏఏ పనులందు ఉపయోగిస్తున్నామో తెలుసుకొని రాయుండి.

పురావస్తు పరిశోధన శాఖవారు భారతదేశంలో వివిధ ప్రాంతలలో తవ్వకాలు చేసి అనేక విషయాలను తెలుసుకోగలిగారు. పోడు వ్యవసాయం, గోధుమలు, మువలు పాటు సుమారు జాతికి చెందిన కొన్ని ప్రవ్వాలకు సంబంధించిన అవశేషాలను జమ్మూ-కాశ్మీర్‌లోని బుర్‌జహోము, పాకిస్తాన్‌లోని మోహరగడ్‌లందు కనుగొనడమయ్యింది.

**మోహరగడ్**

పాకిస్తాన్‌లోని మొహరగడ్ నందు ప్రజలు మొట్టమొదటి వ్యవసాయం, స్థిర వ్యవసాయం ప్రారంభించారు. ఇచ్చట ప్రజలు గ్రామాలను నిర్మించుకొని నివాసాలన ఏర్పాటు చేసుకున్నారు. వీరు పోడు వ్యవసాయాన్ని, పశు పోషణ చేసేడివారు. వీటికి సంబంధించి పశువుల ఎముకులు ఈ ప్రాంతంలో లభించాయి. సుమారు క్రీస్తు 7000 సంవత్సరాలకు పూర్వం ఇక్కడ వ్యవసాయం పశుపోషణ నివాసం ఉన్నట్లు తెలుస్తుంది.

మోహరగడ్‌లోని ఇల్లు అతిసామాన్యమైనవి. మట్టితో ఇల్లు కట్టుకొనెడివారు. ఇళ్ళను సమచతురస్రంలో లంబకోణ చతురస్రంలో కట్టుకొనెడివారు. ఇక్కడ రాతి, సుత్తి, ముత్యంతో చేసిన ఆభరణాలు, నునుపురాళ్ళు నిలవుమణి, గాఢనీలిరంగు రాళ్ళు, ఇసుక రాళ్ళు మొదలైనవి లభించాయి. మొదట మట్టి పాత్రల వినియోగం తక్కువుగా ఉండెను. కాని క్రమంగా వీటిని అధికంగా ఉపయోగించ సాగారు. గాజుల హారాలు కూడా వీరు వాడేడివారు. మట్టి పాత్రలపై వివిధ రకాల బొమ్మలు ఉండేవి. ఇక్కడ జింక, పంది, గొర్రె, మేక మొదలైన జంతువులు ఎముకులుబయలుపడ్డాయి.

మీరు ఉంటున్న లేక చూస్తున్న గ్రామీణ దృశ్యాలను వర్ణించండి.

ఈ సమయంలో చనిపోయిన వారికి సమాధి చేసెడివారు. అందుచేత ఆనాటి అనేక మసీదులు కనిపిస్తుంటాయి. చనిపోయిన వారి సరీరాలను భద్రపరచుట మొహరగడ్ ప్రజలు ప్రత్యేకతల్లో చనిపోయిన వారి శరీరాలను జాగ్రత్తగా భద్రపరిచెడివారు. అందుకోసం సమాదులు నిర్మించెడివారు. మనుష్యులతో పాటు చనిపోయిన శరీరాలన పశువులను కూడా సమాధి చేసేడివారు. అటువంటి కొన్ని సమాధుల నుండి కుక్క ఎముకలు లభించాయి.

ఆధునిక జమ్ము-కాశ్మీర్‌లోని శ్రీనగర్ నుండి సుమారు 20 కి॥మీ దూరంలో గల బురజహామ్ నందు కొత్తరాతియుగానికి చెందిన ఒక వసతి బయల్పడింది. ఇక్కడ వారు గొయ్యిలు చేసి ఇల్లు కట్టుకొనెడివారు. ఇవి ఈనాటి సొరంగ గృహం లాంటివి మట్టితో ఉన్న ప్రవేశద్వారం గోళాకారంలో ఉండిలోనికి పోవుటకు మెట్లు ఉండేవి. ఈ సొరంగ గృహాలు చాలా పెద్దవిగా అవశేషాలు ఇక్కడ లభించాయి.



సొరంగ గృహ

చలి నుండి కాపాడుకొనుటకై ప్రజలు ఇటువంటి ఇళ్లను నిర్మించుకొనెడివారు. ఎముకులతో తయారైన వివిధ రకాల పనిముట్లు ఇక్కడ లభించాయి.

### ఈశాన్య భారతదేశంలో కొత్తరాతియుగపు సూచనలు -

భారతదేశంలో ఈశాన్య ప్రాంతంలో కొన్ని చోట్ల కొత్తరాతియుగపు చెందిన వసతులు బయలుపడ్డాయి. అస్సాంలోని పర్వత ప్రాంతంలందు ఇటువంటి వాటిలో కొన్ని బయలు పడ్డాయి. అస్సాంలో దుజాలిహాడిం కొత్తరాతియుగానికి ప్రసిద్ధి చెందిన ఒక ప్రదేశం ఇక్కడ నునుపుగా ఉన్న రాతితో చేసిన హస్తకళలు, మట్టిపాత్రలు, వంట సామాగ్రి మొదలైనవి. లభించింది. జేడ్ అనే పేరు గల ఒక విలువలైన రాయి చైన దేశం నుండి తెచ్చి కట్లుగా భావిస్తున్నారు. అవశేషాలతో తయారైన వివిధ హస్తకళాలు ఇక్కడ బయలుపడ్డాయి. వంట చేయుటకు ఆహార ధాన్యాలను నిలువా

చేసుకొనుటకు వీరు అనేక రకాల మట్టి పాత్రలను ఉపయోగించెడివారు. మేఘాలయలోని గల పర్వత ప్రాంతంలోని తిపురలోని కొన్ని ప్రదేశాలలోనూ కొత్త రాతి యుగపు అవశేషాలు బయలపడ్డాయి.

దీన్ని బట్టి చూడగా భారతదేశం, పాకిస్తాన్ లందు గ్రామీణ నాగరికత అభివృద్ధి చెందినట్లు తెలుస్తుంది. ఆ తరువాత పట్టణ నాగరికత ప్రారంభమయ్యింది.




కొత్తరాతి యుగపు చెందిన ప్రదేశాలు
బొమ్మ

## అభ్యాసం

1. క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

క) శీతష్ణస్థితి, ఉష్ణోగ్రతలు మార్పులు ప్రజల జీవన విధానం పై ఎటువంటి  ప్రభావం చూపెడివి?

ఖ) కొత్తరాతి యుగం చివర నాటికి ఎలా మార్పులు వచ్చాయి?

గ) గ్రామీణ నాగరికత పాకిస్తాని మొదట ఎక్కడ అభివృద్ధి చెందింది?

ఘ) ఈశాన్య భారతదేశంలో కొత్తరాతియుగానికి సంబంధించిన సూచనాలు ఎలా లభిస్తున్నాయి?

**2. కింది ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు రాయండి.**

క) ఆదిమానవులు ఏ విధంగా వ్యవసాయం పశుపోషణ చేసేడివారు?

ఖ) మొహల్‌గడకు చెందిన కొత్తరాతియుగపు విశేషాలను రాయండి?

గ) మానవుడు మొదట ఏ ఏ లోహాల వినియోగం తెలుసుకున్నారు?

ఘ) బురజహమలో కనుగొన్న కొత్తరాతియుగపు మానవుడికి సంబంధించిరాయండి?

**3. ఒకటి లేక రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

క) కొత్తరాతియుగంలో ఏఏ మార్పు వచ్చాయి?

ఖ) ఆదిమానవులు వ్యవసాయాన్ని ఎలా ప్రారంబించారు?

గ) వ్యవసాయ పనులవల్ల ఏ లాభాలు వుండేవి?

ఘ) వ్యంగడ్డిజాతి మొక్కలను కనుగొన్న తరువాత ఎటువంటి మార్పులు వచ్చాయి?

ఙ) రాగి - రాతియుగం అనగానేమి?

చ) బుర్‌జహమ్‌లోని సారంగపు ఇళ్లను దేనికి ఉపయోగించేడివారు?

ఛ) ఏ ప్రాంతలో అవశేషాలతో నిర్మించిన ఆయుధాలు లభించాయి?

జ) అస్సాం, మినహ భారతదేశంలో ఈశాన్య ప్రాంతంలో గల మరిరెండు స్థానాలలో కొత్తరాతియుగానికి సంబంధించిన సూచనలు లభించాయి, ఆ స్థానాలు ఏవి?

**4. ఖాళీలను పూర్తి చేయండి.**

క) సుమారు..................సంవత్సరాలకు పూర్వం భూమిపై శీతస్ణస్థితిలో గొప్పమార్పు వచ్చింది.

ఖ) కొత్తరాతి యుగాన్ని సంబంధించి లభించిన..............పంటలు కోయుటకు ఉపయోగించెడివారు.

గ) కొత్తరాతి యుగంలో....................మానవుడు మొదటి పెంపుడు జంతువుగా పెంచెను.

ఘ) మొదట భారతదేశంలో........................ప్రాంతం నందు కొత్తరాతియుగం ప్రారంభమయ్యింది.

జ) కొత్తరాతి యుగంలో ఆయుధాలు..............మరియు...............గా ఉండెను.

చ) కాశ్మీరులని....................నందు కొత్తరాతి యుగపు మానవుల వసతి గూర్చి తెలుస్తున్నది.

ఛ) దూజాలిహడిలో విలువైన జెడ్‌రాయిని....................నుండి తెచ్చినట్లు నమ్ముచున్నారు.

జ) మెహర్‌గడ్‌లోని ఇల్లు....................లేక.........................ఆకారంలో ఉండేవి.



## మీరు చేయవలసిన పని



రాగి మరియు కంచును మనం ఏ పనులందు ఉపయోగిస్తున్నారో తెలుసుకొని రాయండి.

4వ అధ్యాయం

# భారతదేశంలో మొదటి నగరికరణం

సురేఖ వాళ్ల నాన్నగారి గదిలో టేబుల్‌పై ఉన్న ఒక పుస్తకాన్ని చూసింది. ఆ పుస్తకపు ఒక పాత వార్తాపత్రిక కాగితం అట్టవేసి ఉంది. అందులో ఒక వార్తాపత్రికను చదివి వినిపించింది. భారతీయ పురాతత్వ శాస్త్రవేత్త హరియాణాలో బెబుయా గ్రామంలో హరప్పా నాగరికతకు చెందిన 10 మంది అస్తిపంజరాలు కనుగొన్నారు. హరప్పా నాగరికత ఏమిటీ అని సురేఖ వాళ్ల నాన్నగారికి అడిగింది వాళ్లనాన్నగారు ఏం చెప్పారో తెలుసుకుందాం రండి.



కొత్తరాతియుగంలో వ్యవసాయం, పశుపోషణ వల్ల ప్రజలు మెల్లమెల్లగా స్థిరనివాసాలను ఏర్పరుచుకో గలిగారు. వీరు కొంతమంది కలిసి జీవన విధానం అలవాటు చేసుకున్నారు. ఫలితంగా గ్రామీణ జీవితం ప్రారంభమయ్యింది. భారత ఉపఖండంలో కొత్తరాతియుగానికి చెందిన జాతులు మొదట సింధూనది పడమర భాగంలో ప్రారంభమై తరువాత ఇతర ప్రాంతాలకు వ్యాప్తిచెందాయి. పాకిస్తాన్‌లోని మొహర్‌గడ్ నందు కొత్తరాతి యుగపుకి సంస్కృతి మొదట ప్రారంభమైనట్లు పురావస్తు పరిశోధకులు భావిస్తున్నారు. వ్యవసాయాభివృద్ధి, లోహాల వినియోగం వల్ల కొన్ని వసతులు పట్టణాలు, నగరాలు పెరిగాయి. ముఖ్యంగా కంచు వినియోగలోనికి వచ్చిన తరువాత భారదేశంలోని వాయువ్య ప్రాంతంలో కొన్ని నగరాలు పెరిగాయి. ముఖ్యంగా కంచు వినియోగంలోనికి ప్రతి నగరానికి విశాలమైన వ్యవసాయ భూమి, అడవులు, నది చుట్టూ ఉండేవి. కాలక్రమంలో ఈ నగరాలు ధ్వంశమై కాల గర్భంలో కలసిపోయాయి. పురాతత్వ శాస్త్రవేత్తలు మట్టిని త్రవ్వినప్పుడు ఇవి బయలుపడ్డాయి. వీరు సింధూనది లోయలో అనేక చోట్ల తవ్వి రెండు ప్రాచీన పట్టణాలను కనుగొన్నారు. అవే హరప్పా, మొహంజోదారో అనే పట్టణాలు ప్రస్తుతం ఈ రెండు పట్టణాలు పాకిస్తాన్‌లో వున్నాయి. ఈ నాగరికత సుమారు క్రీ॥పూ 5000 సంవత్సరాలకు ముందు ప్రారంభమైనట్లుగా చరిత్రకారులు మరియు పురాతత్వశాస్త్ర భావిస్తున్నారు.

క్రీ॥శ 1921 సంవత్సరాలకు పురాతత్వ శాస్త్రవేత్త అయిన దయారామ్ సహాణి మట్టి కింద వున్న హరప్పా నగరాన్ని కనుగొనెను. ఇది సింధునది ఉపనది అయిన రావి నదిలోయలో వుండెను. అదే విధంగా క్రీ॥శ1922 లో మరొక శాస్త్రవెత్త అయిన రాఖాలదాస్ బెనర్జీ సింధునది లోయలో గల మొహంజోదారో పట్టణాన్ని మట్టికింద కనుగొనెను మొహంజదారొ అనగా మృతనగరం అని అర్థం. హరప్పా నుండి మొహజదారో 350 మైళ్ళు దూరంలో వున్నది. కాని ఈ రెండు పట్టణాల మధ్య అనేక పోలికలు వున్నాయి.

హరప్పా, మొహంజోదారొ రెండు పట్టణాలు కూడా సింధునదిలోయలో వుండుటవల్ల దీన్ని సింధూలోయ నాగరికత అని పిలిచారు. హరప్పా నందు తవ్వకాల వల్ల మొదటి ఈ నాగరికత గూర్చి తెలియుటవల్ల దీన్ని హరప్పా నాగరికత అందురు. ఈ హరప్పా నాగరికతకు సంబంధించి కాలక్రియంలో ఒక నిర్ధిష్టమైన అభిప్రాయం ఏర్పడెలేదు.

దీనికి సంబంధించి కొంత మంది చరిత్రకారులు అభిప్రాయాలను బట్టి మొషోపటామియా నాగరికత కంటే పూర్వమే హరప్పా నాగరికత వికాసం చెందినట్లు తెలుస్తున్నది. ఎందుకంటే హరప్పాలోని సీలు ( ) లేక నాణెం ( ) లు మొషోపటామియాలోని ఉర్ కీశ్ స్థానులలో లభించాయి. ఈ నాగరికత క్రీపూ 2500 నుండి క్రీపూ 1500 మధ్యకాలంలో అభివృద్ధి చెంది ఉంటుందని కొంతమంది పురాతత్వ శాస్త్రవెత్తలు భావిస్తున్నారు. పురాతత్వ శాస్త్రవేత్తలు భారతదేశంలో మరికొన్ని ప్రాంతాలలో కూడా ప్రాచీన నాగరికత అవశేషాలను కనుగొన్నారు. ఈ అవశేషాలన్ని హరప్పా నాగరికతకు చెందిన అవశేషాలుగా పోలివున్నాయి. అందుచేత ఇది హరప్పా నాగరికతలో అంతర్భాగాలై వుండివుంటాయి. వాటిలో పంజాబ్‌లోని రోపర్, గుజురాత్ లోథల్, ధోలవిరా రాజస్థాన్‌లోని కాలింగాన్, హరియానలోని బన్‌వాలి మొదలైనవి ముఖ్యమైనవి.




హరప్పా నాగరిత యొక్క ముఖ్యస్థానాల సముదాయం బొమ్మలు

మహానదిలోయలో గల కొన్ని పట్టణాల పేర్లను మేపు నందు చూసి రాయండి.

## నగర నిర్మాణ ప్రణాళిక -

హరప్పా నాగరికతలో నగర నిర్మాణం ముఖ్యమైన విశేషం. ప్రణాళిక ననుసరించి నగర నిర్మాణ చేయుడమయ్యింది. ప్రతీ నగరాన్ని రెండు భాగాలుగా విభజించడమయ్యింది. ఒక భాగం ఎత్తైన ప్రదేశంలో నిర్మించడమయ్యింది. చుట్టు ప్రహరిగోడ ఉంది. అందుచేత ఇది దుర్గం వలే సురక్షితంగా ఉండేది. ఈ స్థానంలో పాలకులు, రాజోద్యోగులు, మత ప్రచారకులు, వర్తకులు నివాసం ఉన్నట్లు భావిస్తున్నారు. ఇచ్చట సమాన్యగృహాలు మత సంస్థలు, ధాన్యాగారాలు ఉండేవి. దీని దిగువ భాగంలో రెండవ నగర భాగం ఉంటివి. అనగా అడుగు భాగంలో ఉండేది. ఇచ్చట సామాన్య ప్రజలు, రైతులు, శ్రామికులు నివాసర ఉ ండేవారు.



పట్టణ పైభాగంలో సురక్షిత స్థానం బొమ్మ



నగర నిర్మాణ ప్రణాళిక బొమ్మ


నగర నిర్మాణ ప్రణాళిక అధునిక నగరాలవలే ఉ న్నతంగా ఉండెను. రహదారులు పొడివుగాను, వెడల్పుగాను తిన్నగా నగరం మధ్యలో పొడవుగా వుండెను. ఈ రహదారుల నుండి వెలువడే శాఖలు పరస్పరం లంబకోణాకారంలో వుండేవి. మోహంజోదారోలోని ముఖ్యరహదారి 800 మీటర్లు పోడవు. 10 మీటర్లు వెడల్పు ఉండేవి. రహదారులకు రెండు మొత్తం పట్టణాలు సమచతురస్రాకారంలోని దీర్ఘ చతురస్రాకారంలోను విభజింపబడిఉండేవి.

## నివాస గృహాలు -

రహదారులుకు రెండు ప్రక్కలందు నివాస గృహాలను ప్రణాళికలను అనుసరించి నిర్మించి యుండెను. ఇల్లు కాల్చిన ఇటుకులతో నిర్మించబడియుండేది. ఈ ఇల్లు ఒక అంతస్తు లేక రెండు అంతస్థులు కలిగియుండేవి. ఇంటిలోనికి గాలి, వెలుతురు వచ్చేందుకు తగిన విధంగా కిటికీలు, ద్వారాలు ఉండేవి. పై అంతస్థునకు వెల్లుటకై కర్రతో నిర్మించిన మెట్లు వుండేవి. ప్రతీ నివాస గృహం మధ్యలో ఒక వరండా వుండేది. వరండాకు దగ్గరలో నున్నానాల గది ఉండేది. ప్రతి ఇంటి నుండి మురికినీరు, వ్యర్థాలు, పోవుటకై ఇంటిలోపల చిన్నచిన్న కాలువలు వుండేవి. ఈ కాలువలు రహాదారులకు రెండు ప్రక్కలందు గల ప్రధానకాలువలతో కలుపబడి వుండేవి. దీన్ని

బట్టి చూడగా ఇచ్చట ప్రజలు ఆరోగ్య విషయంలో చైతన్యవంతులై వుండేవారని తెలుస్తున్నది. కర్రలతో నిర్మించిన ఇల్లు మిద్దెలు సమతలంగా ఉండేవి. శ్రామిక వర్గానికి చెందిన వారు ఈ కర్రఇళ్లలో నివసించేవారు. ఇవి చాలా చిన్నవిగా వుండేవి.

### స్నానాగారం -



హరప్పా నాగరికతలో బృహత్ స్నానాగారం మిక్కిలి ఆకర్షణీయంగా వుండేది. మోహంజోదారోలో నిర్మించ బడిన ఇట్టి స్నానాగారం దీర్ఘచతురస్రంలో వుండేది. దీని పొడవు 55 మీటర్లు వెడల్పు 8 మీటర్లు వుండెను. దీని గోడలు, మెట్లు కాల్చిన ఇటుకలతో నిర్మించేవారు. మెట్లు నీటి లోపల అడుగుభాగం వరకు నిర్మించేవారు. ఈ మెట్లు వెడల్పుగా ఉండేవి. స్నానాగారం పై భాగంలో ఒక నుయ్యి ఉండేది. ఈ నూతి నుండి నీరు గొట్టంతో స్నానాగారంలోనికి వచ్చేది. స్నానాగారం నుండి నీరు బైటకు పోవుటకు కూడా ఏర్పాట్లు ఉండేవి. స్నానాగారం అడుగు భాగంలో ఒక గొట్టం మట్టి కింద చాలా దూరం పొడవుగా వుండేది. దీని ద్వారా మురికి నీరు పోయెది. స్నానాగారం చుట్టూ చిన్న చిన్న గదులు వుండేవి.

మోహంజోదారో స్నానాగారాలు, ఈనాడు వాడుకలో వున్న స్నానాగారాలు మధ్య ఏఏ భేదాలు ఉన్నాయో రాయండి.

### ధాన్యాగారాలు -

హరప్పాలోని సురక్షిత ప్రాంతాలలో ఉత్తర దిక్కులో ఒక పెద్ద ధాన్యగారం ఉన్నాట్లు తెలుసుకోవడమయ్యింది. దీనిపొడవు 66 మీటర్లు, వెడల్పు 16 మీటర్లు. దీని మధ్య రెండు గదులుండేవి. ఈ రెండు గదుల మధ్య పొడవైన మార్గం గలదు. ఈ ధాన్యాగారానికి దక్షిణమందు కొన్ని గోళాకారపు వరండాలు వుండేవి. ఈ వరండాలోని ధాన్యాలు పొసేవారు దిగుబడి టేసేవారు మోహంజోదారో వద్ద ఒక విశాలమైన ధాన్యాగారం బయల్పడింది దీని పొడవు 48 మీటర్లు, వెడల్పు 15 మీటర్లు వుండెను. కాలిబన్‌గాం వద్ద ఇ ఒక ధాన్యాగారం బయల్పడింది.

మీ ఇంటిలో ఆహార ధాన్యాలను ఎక్కడ ఎలా నిలువా చేస్తున్నారో రాయండి.

## సభాభవనం -

మోహంజోదారో నగరం మధ్యలో 70 మీటర్లు పొడవు, 23 మీటర్లు వెడల్పు గల ఒక పెద్ద గృహం వుండేది. ఇది 25 స్తంభాలు కలిగి వున్నది. ఇది కాల్చిన ఇటుకలతో నిర్మించిన భవనం ఈ భవనంలో 5 గదులు వుండేవి. ఈ భవనం సభామందిరంగాని, ప్రార్థనా పరంగా గాని అయింటుందని పూతత్వ వేత్తలు భావిస్తున్నారు.

## సామాజిక జీవితం -

హారప్పా నాగరితకు చెందిన ప్రజల సామాజిక, రాజకీయ జీవితానికి సంబంధించి ఇచ్ఛితంగా తెలిసిరాలేదు. కాని పురాతత్వమన నుసరించి వీరు సామాజిక లేక సాంఘిక వ్యవస్థ కలిగి ఉండేవారని భావనగలదు.

## వ్యవసాయ పనులు -

హరప్పా నాగరికత చెందిన ప్రజల మధ్య వ్యవసాయం ముఖ్య వృత్తి. నదితీరంలో సారవంతమైన సమతల భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉండేది. వీరు ఒక కొత్తరకమైన నాగలిని ఉపయోగించుకొని వ్యవసాయ పనులు చేసేడివారు. వీరు ముఖ్యంగా గోదుమి, బార్లీ, ప్రత్తి పండించెడివారు. గోదుములు బార్లీగింజలుతో పిండిని చేసి రొట్టెలను తయారుచేసుకొని తినేడివారు. ఆదేకాకుండా పండ్లు, చేపలు, మాంసం, గుడ్లు తినేడివారు ఖర్జూరం వీరికి ప్రియమైనది.

వ్యవసాయానికి అవసరమయ్యే పరికరాల జాబితాను తయారుచేయండి.

## బట్టలు - ఆభరణాలు -

హరప్పా నాగరికతకు చెందిన ప్రజలు ప్రత్తి ఉన్నితో తయారైన బట్టలను ధరించెడివారు. ముఖ్యంగా ప్రత్తిని పండించి దాని నుండి దారంతీసి బట్టలు నేసెడివారు. ఈ బట్టలను స్త్రీ, పురుషులు ధరించేవారు. ఆడవారు, మగవారు కూడా వివిధ లుంగీలు, వంటి బట్టలను కట్టుకొనెడివారు. స్త్రీలు గాగ్రా వాంటి వాటిని ధరించేడివారు. ఆడవారు, మగవారు కూడా వివిధ రకాల ఆభరణాలను ధరించేవారు. హారాలు, ఉంగరాలు, వడ్డాణం, చేతి కడియాలు, సిరోమణి, చెవి పోగులు, ముక్కు పోగులు, మొదలైన ఆభరణాలను ధరించేవారు. వీరిలో ధనవంతులు, వర్తకులు, వ్యాపారులు వెండి, బంగారం, ఎముకల ఆభరణాలను ధరించెడివారు. పేదవర్గానికి చెందినవారు రాగి, ఎముకలు, ప్రవాళలు, మట్టితో తయారైన ఆభరణాలను ధరించెడివారు. మగవారు పొడవైన జుత్తు, గడ్డం కలిగి వుండేవారు. స్త్రీలు ఏనుగు దంతాలు, కొమ్ముతో చేసిన దువ్వెనలను వాడెడివారు. వాటితో తలదువ్వుకొనెడివారు.



**శిల్పకళ -**

హరప్పా నాగరికతకు చెందిన ప్రజలు మట్టితోను, లోహాలతోనూ వివిధ రకాల బొమ్మలు తయారుచేసడివారు. బంగారం, వెండి, రాగి, తగరం, యశదము (జింకు) అనేక వస్తువులను తయారుచేసేడివారు.ఇంటికి అవసరమయ్యే గృహోపకరణాలు అనగా, తాళి, పాత్రలు, కూజాలు, బొమ్మలు, సూది, కొడవళి, ఖడ్గం, బాణం, బల్లెం వంటి వాటిని వివిధ రకాల లోహాలతో తయారుచేసేడివారు. కొంతమంది శిల్పులు కంచుతో రకరకాల విగ్రహాలు (మూర్తులు) తయారు చేసేడివారు. రకరకాల ఆభరణాలను కూడా తయారుచేసేడివారు. మొహంజోదారోలో నృత్యం చేస్తున్న స్త్రీ కంచు మూర్తి లభించింది. మట్టిపాత్రల నిర్మాణం హరప్పా నాగరికతలో ముఖ్యమైన శిల్పకళగా ఉండేది. చక్రాలను వినియోగించుకొని అనేక అందమైన మట్టి పాత్రలను తయారు చేసేడివారు. వాటితో కుండలు,





మట్టిపాత్ర




మట్టితో తయారుచేసిన బండి

కూజాలు, కళాయిలు, పళ్లెం, కంచం, మొదలైన వాటిని తయారు చేసేడివారు. ఈ మట్టి ప్రాత్రలపై కనేక చిత్రాల జంతువులు, వక్షులు, మనుషులు మొదలైన బొమ్మలను మట్టితో తయారుచేసేడివారు. వాటికి వేరువేరు రంగులు వేసేడివారు.

మీ ఇంటిలో గల మట్టితో చేసిన వస్తువుల పేర్లను రాయండి.


**నాణెలు -**

హరప్పా నాగరికతలో వివిధ ప్రదేశాలలో అధిక సంఖ్యలో కాల్చిన మట్టి నాణేలు లభించాయి. వాటి ఆధారంగా ప్రజలు జీవితానికి సంబంధించిన అనేక విషయాలు తెలుస్తున్నాయి. ఈ నాణేలపై వృషభం, గేదె, ఆడవిదున్న ఏనుగు, పాములు, మొసలి, వివిధ రకాల వృక్షాలు అనేక స్త్రీమూర్తులు యోగాసిన మూర్తులు చిత్రించబడి వున్నాయి. ఈ నాణేలుపై ఒక



బొమ్మల లిపిగత నాణెముల బొమ్మలు.

విధమైన లిపి చెక్కబడి వున్నాయి. ఇప్పటి వరకు దీన్ని సరిగా చదవలేకపోతున్నారు ఇది వారియొక్క మతం, వ్యాపారం సామాజిక వ్యవస్థలను సూచిస్తున్నాయి.



సింధూ ప్రాంతంలోని నాణేలు

## వాణిజ్యం -

హరప్పా నాగరికతకు చెందిన కొన్ని నాణేలపై పడవ బొమ్మలు కనిపిస్తాయి. వీరు నౌకావాణిజం చేసేడివారని వీటిని బట్టి తెలుస్తున్నది. వీరు తమకు మిగిలిన అహార ధాన్యాలను వివిధ రకాల ఆభరణాలు, మట్టిపాత్రలు మొదలైన వాటిని తీసుకొని పోయి వ్యాపారం చేసేడివారు. గుజరాత్ సందలి లోథలో వద్ద ఓడరేవు వున్నట్లు కనుగొన్నారు. వీరు భారతదేశం లపల మరియు బయట వ్యాపారం చేసేడివారు ముఖ్యంగా ఆఫగనిస్థాన్, మెసపటోమియాలతో వ్యాపారం చేసేవారనే ఆవరాణాలు లభించాయి.



గుజరాత్‌లోని లోథల్ వద్ద బయల్పడ్డి ఓడరేవు బొమ్మ

## లిపి -

హరప్పా నాగరికతకు చెందిన ప్రజల భాష లిపికి సంబంధించి సరైన వివరణ తెలియుడంలేదు. నాణేలపై ఉన్న చిహ్నాలను చూసి మీరు బొమ్మలు లిపిని వాడేడివారని చెప్పడం జరుగుతుంది. ఇప్పటికి 400 పైగా ఇటువంటి చిహ్నాలను లేక బొమ్మలను అవిష్కరించడం అయ్యింది. ఈ బొమ్మల ద్వారా వీరు తమ భావాలను తెలియజేసేడివారు.



దేవి విగ్రహం

## మతం -

హరప్పా నాగరికతలో ఎటువంటి దేవాలయాల అవశేషాలు లభించలేదు. రాతి విగ్రహం రాగిలేక కాల్చిన మట్టి నాణేలపై చెక్కబడి యున్న వివిధ రకాల మూర్తు బొమ్మలను పరిశీలించినచో వీరు పశుపతి దేవి వృషభం, వాయు, వృక్షాలు మొదలైన

వాటిని పుజించేడిలవారని తెలుస్తున్నది. కొన్ని నాణేలపై దేవిబొమ్మ కలదు. అందుచేత మీరు దేవిపూజ చేసినట్లు భావించబడుతుంది. హరప్పా నాగరికతలో ప్రజలు చనిపోయిన వ్యక్తి తిరిగి బతుకుతాడని భావించేడివారు అందుచేత వారు శవాలను ఉత్తర దిశగా తలను పెట్టి సమాధి చేసేడివారు. చనిపోయిన వ్యక్తితోపాటు అతను వాడుకున్న సొత్రలు అద్దం, మొదలైన వాటిని కూడా పాతి పెట్టిడివారు.



పశుపతి విగ్రహం

## హరప్పా నాగరికత పతనం -

క్రీస్తుపూర్వం సుమారు రెండు వేల సంవత్సరాల నాటికి హరప్పా నాగరికతకు పతనం ప్రారంబమైయ్యింది. దీని పతనానికి కొన్ని కారణాలు గలవు అవి -

పరిశోధకులు అభిప్రాయననుసరించి ప్రకృతి పై పరీత్యాల వల్ల ఈ నాగరికత పతనముయ్యింది. సింధు నదికి వచ్చే వరదల వల్ల ప్రజలు నగరాన్ని వీడి వేరే చోటికి వెళ్ళిపోయారు.

కొంతమంది చరిత్రకారులు అభిప్రాయాన్ని అనుసరించి తరచూ భూంకంపాలు వస్తుండటంవల్ల ఈ నాగరికత నశించిపోయింది.

మరికొంతమంది అభిప్రాయాన్ని అనుసరించి ఆర్యుల దండయాత్రల వల్ల ఈ నాగరికత నశించిపోయింది. మొహంజోదారో నందు ప్రజాహత్యలు జరిగినట్లు ప్రమాణాలు లభించాయి. అక్కడ దొరికిన అస్థిపంజరాలు వాడి గల ఆయుధాలు ద్వారా గాయపడినట్లు కనిపిస్తున్నాయి.

మరికొంతమంది చరిత్రకారులు కలరా, ప్లేగు, వంటి అంటువ్యాధులు, వ్యాపించుట వల్ల ఈ నాగరికత అంతముయ్యింది. అంటున్నారు ఎందుకంటే కొన్ని చోట్ల వివిధ రహదారులు ప్రక్క అస్థిపంజరాలు పడియుండుటను కనుగొన్నారు.

## అభ్యాసం

### 1. కింది ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

క) హరప్పా నాగరికతను పోలిన నాగరికత భారతదేశంలో ఎచ్చటెచ్చట బయల్పడెను?

ఖ) హరప్పా మొహంజోదారో రెండు పట్టణాల శిథిలాలను ఎప్పుడు ఎవరు కనుగొన్నారు?

గ) హరప్పా నాగరికతను ఎందుకు భారతదేశ మొదటి నాగరికత అంటారు?

ఘ) మొహంజోదారో నందు బయలుపడిన స్నానాగారం నిర్మాణ ప్రణాళిక ఏ విధంగా వున్నది?

ఙ) హరప్పా నగర నిర్మాణ ప్రణాళికలను వివరించండి?

చ) హరప్పా నాగరికతలో ప్రజల నివాస గృహాలు నిర్మాణశైలి వివరించండి?

ఛ) మొహంజోదారో నందు బయలు పడిన స్నానాగారం నిర్మాణశైలి ఎట్లుండెను?

జ) హరప్పా నందు బయలుపడిన ధాన్యాగారం గూర్చి రాయండి?

ఝ) హరప్పా నాగరికతలో ప్రజలు వస్త్రధారణ, అలంకారాలు ఎట్లా ఉండేవి?

ఞ) హరప్పా ప్రజలు మట్టి శిల్పము, లోహా శిల్పము లందు నిపుణులని ఎలా చెప్పగలరు?

ట) హరప్పా ప్రజరు మట్టితో ఏఏ దేవిదేవతలను పుజించేవారు?

ఠ) హరప్పా నాగరికత పతనానికి కారణాలేవి? అందులో ఏ కారణాలను ముఖ్యమని మీరు భావిస్తున్నారు? ఎందుచేత ?

డ) ఏఏ అంశాలనుబట్టి హరప్పా ప్రజలు మత విశ్వాసం, పూజా పద్ధతులు మనం తెలుసుకోగలుగుతున్నాం?

## 3. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబు రాయండి.

క) హరప్పా మొహంజోదారో నాగరికతను సింధూలోయ నాగరికత అనుటకు కారణమేమి?

ఖ) హరప్పా ప్రజలు ఏ లిపిని వాడేవారు?

గ) మొహంజోదారో పదం అర్థం ఏమిటి?

ఘ) హరప్పా నాగరికతకు చెందిన ప్రజల ముఖ్య వ్యవసాయం ఏమిటి?

ఙ) హరప్పా నాగరికతలో ప్రధాన శిల్పం ఏమిటి?

## 4. బ్రాకెట్లలోని పదాలలో సరైన పదాన్ని ఎంచి ఖాళీలను పూర్తి చేయండి.

క) హరప్పా నాగరికతలో ఇళ్లను.......................................తో నిర్మించెడివారు.

(కాల్చిన ఇటుకలు, రాళ్ళు, మట్టి, సున్నపురాయి)

ఖ) హరప్పా నగరం ఇప్పుడు.........................నందు గలదు.

( భారతదేశం, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్, బెలూచిస్తాన్)

గ) హరప్పా ప్రజలకు...................................లోహాన్ని గూర్చి తెలియదు.

(రాగి, కంచు, తగరం, ఇనుము)

ఘ) హరప్పా ప్రజలు................వ్యవసాయం చేసేడివారు.

( వరి, జొన్న, ప్రత్తి, సార)

**5. క స్తంభంలోని పదాలను ఖ స్తంభంలోని పదాలతో జత చేయండి.**

| క | ఖ |
|---|---|
| లోథల్ | స్నానాగారం |
| మొహంజోదారో | రావినది |
| బొమ్మలలిపి | సమతల |
| హరప్పా | నాణెం |
| ఇంటి ప్రక్కపు | ఓడరేవు |
| | భారతదేశం |

**6. కింది వాక్యాలలో గీతలున్న పదాలను మార్చి తప్పులున్నచో సరిదిద్ది రాయండి.**

క) హరప్పా ప్రజల ముఖ్య ఆహారం అన్నం.

ఖ) ధన్యాగారాలలో సాధారణంగా పంటల మార్పిడి చేసేడివారు.

గ) హరప్పాలో ఇంటి పై అంతస్థుకు వెళ్ళుటకై రాతిమెట్లు ఉండేవి.

ఘ) హరప్పా నాగరికతకు చెందిన ప్రజలు వర్తక వ్యాపారాలను ముఖ్య వృత్తిగా కలిగియుండేవారు.



## మీకోసం పని



మీ ఇంటిలో ఆహార ధాన్యాలను ఎక్కడ ఎలా నిలువ చేసేవారో రాయండి.

5వ అధ్యాయం

# విభిన్న జీవన విధాన ప్రణాళికలు

వేసవి సెలవుల్లో మానస్ కటక్‌లోని వాళ్ళ మామగారి ఇంటికి వెళ్ళాడు. వాళ్ళ నాన్నగారు అతన్ని ఒక గ్రంథాలయానికి తీసుకొని వెళ్ళారు. ఆ గ్రంథాలయంలోని ఒక గదిలో అనేక పురాణ గ్రంథాలు వున్నాయి. అందులోని నాలుగు వేదాలపై మానస దృష్టి పడింది. వేదం అంటే ఏమిటో తెలుసుకోవాలని అతను వాళ్ళ నాన్నగారిని అడిగాడు. వాళ్ళ నాన్నగారు ఏం చెప్పారో తెలుసుకుందాం రండి.



మన భారతదేశంలో అన్నింటికంటె అతి పురాతనమైన గ్రంథం పేరు వేదం. వేదం అనగా జ్ఞానం అని అర్థం. మొత్తంపై నాలుగు వేదాలున్నాయి. అవి - ఋగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అధర్వణ వేదం. అందులో ఋగ్వేదం మొదట పంజాబు ప్రాంతంలో రాయబడింది. మిగిలిన వేదాలు తరువాత గంగానదీ లోయలో రాయబడ్డాయి. వేదాలు ఆర్యుల గ్రంథాలు. ఇందుల మంత్రాలను ఋషులు, మునులు సంస్కృత భాషలో మౌఖికంగా రచన చేశారు. ప్రజలు రాయడం చదవడం తెలుసుకున్న చాలాకాలం తరువాత వేదాలు లిఖిత గ్రంథాలయ్యాయి. మొదట వేదాలలోని మంత్రాలను ప్రజలు విని జ్ఞాపకం ఉంచుకొనెడివారు. అందుకే వేదానికి మరొక పేరు శృతి.

క్రీపూ. సుమారు 1500 సంవత్సరాలుకు అనగా సుమారు 3500 సంవత్సరాలకు పూర్వం ఋగ్వేద రచన జరిగిందనే నమ్మకం ప్రజలలో ఉంది. ఇది పది భాగాలు లేక మండలాలుగా విభజింపబడియున్నది. దీనిలో ఇంద్ర, వరుణ, అగ్ని, మిత్ర మొదలైన దేవతలను ఉద్దేశించిన ప్రార్థనలు గలవు. ఋగ్వేదంతో ఇరాక్‌లోని అతి ప్రాచిన గ్రంథమైన అవస్థ తో అనేక పోలికలున్నాయి. సామ వేదం యొక్క అర్థం గానం. సామవేదంలో అనేక సంగీత మయ ప్రార్థనలు ఉండగా యజుర్వేదంలో మతం, పూజా, కర్మల, పద్యాలు, గలవు. అధర్వణవేదంలో భూతప్రేతాలను తోలిగించే మంత్రాలు, గుణాగారిడి, విద్యలు గలవు.

ఋగ్వేద కాలంలో క్రీపూ. 1500 నుండి 1000 సం౹ల వరకు భావిస్తున్నారు. మరికొంతమంది క్రీపూ. 1000 నుండి 600 సం.ల మధ్య కాలంలో ఋగ్వేద రచన జరిగినట్లు భావిస్తున్నారు. మొదటి కాలాన్ని ఋగ్వేద యుగమని తరువాత కాలాన్ని తదుపరి లేక ఉత్తర వైదిక యుగమని అంటారు.

వేదాలు వలే మరికొన్ని ప్రాచీన మత గ్రంథాలకు సంబంధించి ఒక జాబితాను తయారు చేయండి.

వేదంలోని ఒక భాగాన్ని ఉపనిషత్తు అంటారు. ఇందులో అత్మ, పరమాత్మ లేక బ్రహ్మ మోక్షం మొదలైన విషయాలను గూర్చి రచన చేయబడింది. వైదిక సాహిత్యం నుండి మనం ఆర్యుల సామాజిక జీవితం, ఆర్థిక విధానం, మతం, పాలనా వ్యవస్థల గూర్చి తెలుసుకోగలుగుతాము.

వైదిక సాహిత్యాన్ని విడిచి పెట్టినచో పురాతత్వవేత్తల తవ్వకాలవలన ఆయుగానికి చెందిన నాగరికతను గూర్చి తెలుసుకోగలుగుతున్నాం. హాస్తినాపురం, అతరంజిఖేరా, నోహా మొదలైన ప్రదేశాలలో లభించిన మట్టి పాత్రల నుండి తదుపరి వైదిక యుగ సంస్కృతిని గూర్చి తెలుసుకోగలుగుతున్నాం. ఇవి మట్టి రంగులో చిత్రీకరించబడియున్న మట్టి పాత్రలు ఇంకా నలుపు, ఎరుపు రంగులో ఉన్నవి కూడా లభించాయి.

భారతదేశ పటాన్ని గీసి అందులో వైదిక నాగరికత అభివృద్ధి చెందిన ప్రాంతాలను గుర్తించండి.

**శాసన లేక పాలనా వ్యవస్థ -**

ఆర్యులు అధిక సంఖ్యలో ఆవులు, గుర్రాలు మొదలైన పశువులతో వేరువేరు తెగలుగా భారతదేశంలో ప్రవేశించారు. మొదటి సంచార జీవనం చేసిన తరువాత తరువాత వ్యవసాయ పనులను ప్రారంభించారు. జన, విశ్ అనే శబ్దాలు రెండూ రుగ్వేదంలో మొదటి సంచార జీవనం అనేక సార్లు ఉపయోగించబడియున్నది. తెగ లేక దళంలోని ప్రజలందరినీ జన్ విధంగా గ్రహించగా విశ్ అన్నది దళంలో కొన్ని సంఘటనలను తెలియజేయుచున్నది. దళంలో అందరికంటె శక్తి వంతుని రాజన్ గాప్రజలు గుర్తించారు. కొంతమంది జనాలతో కలిపి గ్రామాలు ఏర్పడ్డాయి. కుటుంబంలోని ముఖ్యవ్యక్తిని కులప అని గ్రామం యొక్క ముఖ్యవ్యక్తిని వ్రజపతి లేక గ్రామిణి అనేవారు రాజరికం ముఖ్య పరిపాలనా వ్యవస్థగా ఉండేది. రాజు మిక్కిలి సామర్థ్యంగల వానిగా ఉండెను.

ఇప్పటి గ్రామ పరిపాలనా వ్యవస్థతో పైన తెలిపిన వ్యవస్థకు ఏమి పోలికలు లేక తేడాలు ఏమి ఉన్నవో స్నేహితులతో ఆలోచించండి.

**గ్రామీణ జీవితం -**

ఆర్యదళాలు వివిధ గ్రామాలలో నివసించెడివారు కొన్ని కుటుంబాలతో కలసి ఒక గ్రామం ఏర్పడేది. కుటుంబంలోని సభ్యులంతా ఒకటిగా జీవించేవారు. వ్యవసాయం వీరి ముఖ్య వృత్తిగా వుండేంది. దానితో పాటు వీరు పశుపోషణ కూడా చేసెడివారు. ఆవులను సుమారుగా సంపదగా భావించెడివారు. కుటుంబంలో పెద్ద దిక్కు తండ్రి. అతన్ని కులప అంటారు. సమాజంలో స్త్రీలకు ఉన్నత స్థానం వుండేది. స్త్రీలు, పురుషులతో పాటు అనేక కార్యక్రమాలు, యజ్ఞ యాగాదులలో పాల్గొనెడివారు. ఘోషా, లోపముద్ర మొదలైన స్త్రీలు వైదిక మంత్రోచ్ఛరణ చేసేవారు.

వైదిక యుగం ప్రారంభంతో పాటు భారతదేశానికి గుర్రాల ప్రవేశం జరిగింది. గుర్రాలతో నడిచే రధారు కూడా రధా ఉపయోగించుట జరిగింది.

ఆర్యులను మూడుతరగతులుగా విభజించుట జరిగింది. పాలనా తరగతిలో రాజు, అతని ఉద్యోగులు, వీరులు వుండేవారు. పురోహితులు రెండవ తరగతిలో మూడవ తరగతిలో సామాన్య ప్రజలు ఉండేవారు. రుగ్వేద యుగం చివర నాటికి వైదిక సమాజం నాలుగు జాతులుగా విభజించడమైనది. అవి- బ్రాహ్మణులు, ధార్మిక కార్యక్రమాలు చేయవారు) క్షత్రియులు (పరిపాలన, యుద్ధాలు చేయువారు) వైశ్యులు (వ్యవసాయం వివిధ పదార్థాలు ఉత్పత్తి చేయువారు) శూద్రులు (మూడు జాతుల వారికి సేవచేయువారు)

ప్రజలు, పాలను వాటి పదార్థాలను అధిక పరిమాణంలో తినెడివారు. వీటికి తోడు వివిధ రకాల పండ్లు, దంపలు, కాయగూరలు, పప్పులు, మాంసం మొదలైనవాటిని తినెడివారు. గోధుమలు, బార్లీ వీరి ముఖ్య ఆహారం తదుపరి వైదిక యుగంలో ధాన్యం పండించుటను నేర్చుకున్నారు. ఋగ్వేదంలో పానియంగా సోమరసాన్ని, సురను సేవించినట్లు పేర్కొనబడియున్నది.

ప్రకృతిలోని వివిధ శక్తులను ఆర్యులు పూజించెడివారు, వీరు ఉష, సూర్యుడు, అగ్ని, వరుణుడు, ఇంద్రుడు మొదలైన దేవతలను పూజించెడివారు. వారిని ఆరాధించెడివారు భూమిని తల్లిగా భావించి పూజించెడివారు. దేవదేవీలను తృప్తి పరచుటకై పూజలు చేసెడివారు. దీనికోసం నెయ్యిని, పాలును అగ్నికి సమర్పించెడివారు.

## అదే కాలానికి చెందిన రాగి - రాతియుగం యొక్క మానవ వసతులు - ఇనామ్ గ్రామము

మహరాష్ట్రలోని భీమానది ఉపనది అయిన ఘోధనది సమీపంలో ఇనామ్‌గ్రామం వుండేది. వాయువ్య భాగంలో పంజాబు ప్రాంతం, గంగానదీ పరివాహిత ప్రాంతంలో ఆర్యనాగరికత వెలసిన కాలంలో ఇనామ్‌గ్రామం రాగి-రాతియుగపు నాగరికత అభివృద్ధి చెందింది. పురాతత్వ పరిశోధకులు అభిప్రాయాన్ని అనుసరించి ఈ నాగరికత సుమారుగా క్రీపూస్త్ర సుమారు 1500 నుండి 600 అనగా 900 సంవత్సరాలలో అనేక విధాలుగా అభివృద్ధి చెందింది ఇచ్చట పురాతత్వ శాఖ తత్వకాలలలో సుమారు 134 మట్టితో కట్టిన నాలుగు మూలల ఇళ్ళు బయల్పడ్డాయి. సాధారణంగా ఇంటిలో ఒకటి లేక రెండు గదులు వుండేవి. ఐదు గదులున్న ఇంటిలో ఆ కాలంలో పాలకులు ఉండేవారని నమ్ముతున్నారు. హరప్పా వలే ఇచ్చట కూడా ధాన్యాగారం కనిపించింది.

అండాకారం లేక దీర్ఘ వృత్తాకారంలోని గొయ్యిని పొయ్యిగా ఉపయోగించెడివారు. ఇంటి లోపు, బైట ఇటువంటి పొయ్యిలు కనిపించాయి. ప్రజలు గోతులు తవ్వి ఆహార ధాన్యాలను నిలువచేసెడివారు. (పాతర వేయుట). కొన్ని గోతులలో వీరు చెత్తా చెదారం వేసెడివారు. ఎరుపు నీలుపు, నలుపు రంగు గల మట్టి పాత్రలను వీరు ఉపయోగించెడివారు. రాళ్లతో తయారు చేసిన ఆయుధాలతో చెట్లను నరికెడివారు. కార్యక్రమాలలో ఉపయోగించెడివారు. రాగితో తయారైన వనిముట్లను ప్రజలు ఉపయోగించెడివారు. ఇనామ్‌గ్రామంలోని ప్రజలు



లోథాల్ లోధొరికినటువంటి మట్టి గుఱ్ఱం

రాజస్థాన్ నుండి రాగి తెచ్చుకొనెడివారు. ఇచ్చట రంద్రాలు, పట్టుకారులు (చిమిటా) మేకులు, బాణంమొనలు మొదలైనవి కనిపెట్టారు. అవరాణలు హరాలు, గాజులు, పట్టీలు, మొదలైన ఆభరణాలను రాగితో తయారు చేసేడివారు. బాదాము ఎరుపు రంగులో మట్టి పాత్రలు ఏనుగు దంతాలు, ముత్యాలతో తయారైన మాలలు ఇచ్చట లభించాయి. అదేవిధంగా మట్టి క్రింద విగ్రహాలు బయల్పడ్డాయి. కాల్చిన ఇటుకలతో తయారైన పశువుల యొక్క చిన్నచిన్న విగ్రహాలు లభించాయి. వీటిని ఆడుకొనుటకు లేక ధర్మ కర్మక్రమాలు చేయుటలోనూ ఉపయోగించుకొనేడివారు. ఎద్దు బొమ్మ గల మట్టిపాత్ర ఇచ్చట లభించింది.

ఈనాడు రైతులు పండించే పంటలను ఎలా నిలువ చేస్తున్నారో తెలుసుకొని రాయండి.

## సమాధి స్థానం -

ఇనామ గ్రామంలో కొన్ని సమాధులు బయలుపడ్డాయి. అధిక భాగం సమాధులలో మగవారి ఎముకలు లభించాయి. చనిపోయిన మనిషి యొక్క తలను ఉత్తర దిశగా ఉంచి సమాధి చేసేడివారు. ఇంటిమధ్యలో సమాధి ఉండేది. ఆహారం, నీరుగల పాత్ర శవంతో పాటు ఉంచేవారు. ప్రజలు మాతృ ఉపాసన చేసేడివారు భావిస్తున్నారు. ప్రజలు, గోధుములు, బార్లీ, బఠాణీలు, జొన్నలు, ధాన్యం చిక్కుడు మొదలైన పంటలను పండించెడివారనే ప్రమాణాలు లభించాయి. ఇచ్చట ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కుక్కలు, గుర్రాలు, గాడిదలు, పందులు, జింకలు, ఉడుతలు మొదలైన వాటి ఎముకలు కూడా లభించాయి. మొసలి, తాబేలు, పీతలు, చేపలు వంటి వాటి ఎముకులుకు కూడా లభించాయి మాంసం, చేపలు, ఆవుపాలు, జామి, ఖర్జురం వివిధ రకాల పండ్లు కూడా వీరు తినెడివారు. ఇనామగ్రామం వ్యవసాయభివృద్ధి యుండేది.

సుమారు 900 సంవత్సరాల వరకు అభివృద్ధి చెందిన ఈ నాగరికత పతనం ప్రారంభమయ్యింది. తక్కువ వర్షపాతం లేక పొలాల సారం తగ్గిపోవుట వల్ల వ్యవసాయం తగ్గిపోయినట్లు భావిస్తున్నారు. దీని ఫలితంగా వ్యసాయాన్ని విడిచిపెట్టి ప్రజల జంతువుల వేట, ఆహార సంపాదనలో వుండేవారు. ఇళ్ల ఆకారం మిక్కిలి చిన్నచిన్న అయిపోయాయి.

సుమారు క్రీపూ. 1800-1200 సంవత్సరాల మధ్య కాలంలో బాబిలోనియా దాని సమీపంలో స్థానాలలో హిటాయిట్ పేరు గల ప్రజలు ఇనుపరాయి నుండి ఇనుమును వేరు చేసె నైపుణ్యాన్ని సంపాదించగలిగారు ఇనుపరాయి కరిగించి దానినుండి ఇనుమును వేరు చేసేవారు తరువాత ఈ నైపుణ్యాన్ని పారశీక దేశస్థులు నేర్చుకున్నారు హిందూకుశ్ పర్వతమాల మల గుండా భారతదేశంలో ప్రవేశించిన పారశ్రిక ఆర్యులకు ఇనుమును ఉపయోంగించుట తెలియుండెను. క్రీపూ. 1000 సంవత్సరం నాటికి భారతదేశంలో వాయువ్య ప్రాంతం, ముఖ్యంగా గాంధార ప్రాంతంలో ఇనుము వాడుకలోనికి వచ్చినట్లు ప్రయోగాలు లభించాయి. ఈ ప్రాంతంలో ఆర్యులను తొలగించుటకై ఇనుప గొడ్డలిని వాడినట్లు తెలుస్తున్నది. తరువాత కాలంలో నలుపు రంగు ఇనుమ వాడుకలోనికి వచ్చింది.

ఇనుప యుగం లేక తదుపరి వైదిక యుగం ప్రారంభం సుమారు ఒకేసారి జరిగినట్లు చరిత్రకారుల అభిప్రాయం ఉత్తర భారతదేశంలో హస్తినాపూర్, భగవాన్‌పూర్, అతరంజఖేర లందు ఒక విధమైన బూడిద రంగులో చిత్రించి వున్న మట్టిపాత్రలు లభించాయి. పురాతత్వ వేత్తలు వీటిని చిత్రించిన భూడిదరంగు పాత్రలందు వీటిలో ఇనుము కొంత వరకు కలిసివున్నట్లు భావిస్తున్నారు. ఇటువాంటి పాత్రలు తదనంతర వైదిక యుగమందు వాడుకలో వుండేను. ఇవికాకుండా ఎరుపు, నలుపు, రంగు గల మట్టి పాత్రలు వినియోగించుట వల్ల భారతదేశంలో రెండు పెద్ద మార్పులు జరిగినవి. ఇనుముతో తయారుచేసిన అయుధాల సహాయంతో ఆర్యులు నల్లరంగు గల ఆదిమ భారతీయులను, సులభంగా ఓడించగలిగారు. గొడ్డలి సహాయంతో ఆరణ్యాలను నరికి అధిక వ్యవసాయం భూమిని తయారు చేయగలిగారు. దీనివల్ల పంటలు ఉత్పత్తి పెరిగిన ఆర్యులు వాస్తవ నివాస స్థలం వారి పరిచయం ఈనాటికి రహస్య ంగానే ఉండిఉంది. వీరు ఆసియా ఖండంలోని మధ్య ప్రాంతంలో నివాసం ఉండేవారని చాలామంది నమ్మకం. కాలక్రమంలో వీరిలో ఒక దలం (తెగ) పడమర దిక్కున ఐరోపాలో వివిధ స్థానాంలలో నివాసం ఏర్పరచుకున్నాకు. మరొక తెగ ప్రప్యా ప్రస్తుతం ఇరాన్ ప్రవేశించారు. పారశీకం నుండి భారతదేశానికి ప్రవేశించారు. భారదేశంలో ప్రవెశించిన వీరిని భారతీయ ఆర్యులు అంటారు. వీరు మాట్లాడే భాషను సంస్కృత భాష అంటారు. తీ ప్రస్తుత సంస్కృత భాష మాట్లాడే ఈ నాటి సంస్కృత భాషకు ఎంతో ఖినంగా వుండేది. వివిధ తెలుగు తెగలకు చెందిన ఆర్యులు సింధీ జితస్తా (జీలం) చద్రభాగ్ (చినాబ్) ఇరావతి (రావి), బిపాశ (బియాస్), శతద్రు (సట్లేజ్) మొదలైన ప్రదేశలలో నివాసాలను ఏర్పరచుకున్నారు ఈ నదులను వారు సప్తసిందు అని పిలిచెడివారు ఈ ప్రాంతాన్ని బ్రహ్మవర్త అని పేరు పెట్టారు.

## జనపద మరియు మహాజనపద

రుగ్వేద యుగంలో జనజాతి రాష్ట్రవ్యవస్థ తరువాత వైదికయుగంలో క్షత్రియ రాష్ట్ర వ్యవస్థలో మార్పు చెందారు. రాష్ట్రాలు జపదాలు అచ్చట నివసించే ప్రముఖ్యజాతి పేరనునుసరించి పిలువబడేవి. రుగ్వేదంలో రాష్ట్రాంలో లేక రాజ్యంలో ముఖ్య వ్యక్తిని రాజు అనేవారు. ఈ పదవి వంశపారంపర్యంగా వచ్చింది. వారి అధికారాలు పరిమితమై యుండెను సభ సమితి, విధావి మొదలైన జనజాత పరిస్తులంలో రాజుయొక్క అధికారాలు పరిమితమైయుండెను. తరువాత వైదిక యుగంలో పరిస్థితుల వల్ల ప్రాముఖ్యత తగ్గిపోయింది రాజు యొక్క శక్తి పెరిగిపోయింది.

క్రీపూ. ఆరవశతాబ్ది నాటికి జనపదాలు తమ సరిహద్దులను పెంచుకొనెందుకు ప్రయత్నాలు చేయసాగాయి. సరిహద్దులను పెంచుకున్న జనపదాలను మహాజనపదం అందురు. క్రీపూ. 600 సంవత్సరాల నాటికి ఉత్తర భారతదేశంలో 10 జనపదాలు ఉన్నట్లు బౌద్ధిగ్రంధాలను బట్టి తెలుస్తున్నది. వాటిలో కోసల, మగధ, బసు, అవంతిలు మిక్కిలి శక్తివంతమైన విగా ఉండేవి. ఇవి కాకుండా అకాలంలో కొన్ని ప్రజస్వామ్య రాజ్యలు కూడా వుండేవి. తరువాత కాలంలో బింబిసారుడు, అజాతశత్రువు అనే రాజులు మగధ మరికొన్ని మహాజనపదాలను వసపరచుకొని శక్తిమంతమైన రాష్ట్రంగా ఏర్పడింది.

మనదేశంలోని రాష్ట్రాలు వాటి రాజధానుల పేర్లను రాయండి.

ప్రతీ మహా జనపదాలు రాజధానితో పాటుమరికొన్ని ప్రముఖ ప్రదేశాలు లేక పట్టణాలు వుండేవి. మహా జనపదాలు దుర్గాలు కూడా నిర్మించుకొనేవి. శక్తివంతమైన సైనిక బలగాలను ఏర్పరంచుకొనేవి. కొంత మంది రాజులు శక్తివంతమైన తమశక్తిని పెంచుకొనుటకై రాజసూయయాలు. అశ్వమేధయాగాలు చేసేడివారు. ఈ యాగాలు ఎంతో ఆడంబరంగా జరిగేవి.

## అభ్యసం

### 1. ఒకటి లేక రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.

క) వేదం యొక్క మరొక్క పేరు ఏమిటి?

ఖ) నాలుగు వేదాల పేర్లు రాయండి?

గ) ఏ వేదంలో భూతపేతాలను దూరం చేసే మంత్రాలు ఉన్నవి ?

ఘ) జన మరియు విశ్‌ల అర్థం ఏమిటి ?

ఙ) యంజ్ఞాలలో ఏ పదార్థాలను వినియోగించెడివారు?

చ) ఋగ్వేదంలోని మంత్రాలు ఏ ప్రాంతంలో రాయబడినవి?

ఛ) తదుపరి వైదిక యుగం కాలాన్ని రాయండి.

జ) ఇనామ్‌గ్రామం వద్ద ఏ నాగరికతను కనుగొనడమయ్యింది?

### 2. కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

క) నాలుగు వేదాలలో ఏం రాసి వుంది?

ఖ) ఋగ్వేదయుగంలో నాగరికతలోని పరిపాలనా వ్యవస్థ గూర్చి రాయండి?

గ) వైదిక యుగంలో స్త్రీలస్థానం ఎట్లు వుండేది?

ఘ) వైదిక నాగరికతకు చెందిన మత విషయాలను గూర్చి రాయండి?

ఙ) ఇనమ్‌గ్రామం నుండి లభించిన మట్టిలో తయారైన విగ్రహాలను గూర్చి రాయండి?

చ) ఇనామ్‌గ్రామం లో ఏఏ జంతువుల ఎముకులు లభించాయి?

ఛ) ఇనుపయుగానికి సంబంధించి వివరంగా రాయండి.

**3. క స్తంభంలోని పదాలను ఖ స్తంభంలోని పదాలను జతచేసి రాయండి.**

| క స్తంభం | ఖ స్తంభం |
|---|---|
| వేదాలు | పరిషత్తు |
| సభా, సమితి | రాజ్యంలో ముఖ్యవ్యక్తి |
| ప్రజాపతి | మహా జనపదం |
| రాజు | మగధ |
| కోసల | గ్రామంలో ముఖ్యుడు |
| బింబిసారుడు | స్మృతులు |
| | కుటుంబంలో ముఖ్యుడు |



## మీ కోసం



మన దేశానికి చెందిన కొంతమంది విశిష్ట నారీమణుల ఫోటోలను సంపాదించి వారి యొక్క గొప్పతనాన్ని గూర్చి రాయండి.

# కొత్త ఆలోచనల అభ్యుదయం

సురేశ్ స్కూల్ నుండి ఇంటికి వస్తున్నాడు తోవలో వారి పొరుగింటి దగ్గర కొంతమంది చేరి ఉన్నారు. ఇంటిలోపల నుండి ఏడుపులు వినిపిస్తున్నాయి. అక్కడేం జరిగిందో తెలుసుకోవాలనుకున్నాడు. పొరుగున ఉన్న బాలూ అంకుల్ అమ్మగారు చనిపోయారని తెలిసింది. ఆమెను శ్మశానానికి తీసుకొనిపోవుటకై అక్కడ కొంత మంది గుమిగూడి ఉన్నారు. మనిషి చనిపోతే ఎక్కడకు వెళ్తాడు అన్న సందేహం సురేశుకి వచ్చింది. చనిపోయిన తరువాత వారి పరిస్థితి ఏమిటి? ఇప్పుడు అ విషయాన్ని మనం తెలుసుకుందాం రండి.



పై సందేహానికి మనం ఉపనిషత్తుల నుండి సమాధానం పొందగలం. భారతీయ వేదాంతం యొక్క మౌళిక అంశాల గూర్చి ఆలోచన చేయబడివున్నది. మానవుడు నిరాశకు గురైనప్పుడు భగవంతుని గూర్చి ఆలోచిస్తాడు. భగవంతునకు తనను తాను సమర్పించుకొనేందుకు ప్రయత్నిస్తాడు. బ్రహ్మజ్ఞానం పొందుటకై వ్యాకులత చెందుతాడు. మనసులో అధ్యాత్మిక భావాలను నింపుకొంటాడు. వీటిని జాగ్రత్త చేయుటలో ఉపనిషత్తుల పాత్ర ఎంతో గలదు. ఒక ఆదర్శవంతుడైన శిష్యుడు తన యొక్క శ్రద్ధ, భక్తి, నిష్ఠ దృఢమైన మనం నామినికి శక్తితో సేవాబలంతో అసాధ్యమైనా సాధన చేయగలడు. అర్జునుడు తన గురువైన శ్రీకృష్ణుని నుండి బ్రహ్మజ్ఞానం నం పొందగలిగిన



విధం శ్రీమద్భగవద్గీత అను గ్రంథంలో చెప్పబడియున్నది. బ్రహ్మ అన్నది పరమాత్మ లేక పరమేశ్వరుడు వీటికి సంబంధించి ఉపనిషత్తులో వివరంగా తెలియచేసి వున్నారు.

మహాభారతంలో శ్రీకృష్ణనడు అర్జునునితో ఏ విధంగా వుండెనో ఇతరులతో ఆలోచించి రాయండి.

ఇటువంటిదే మరొక ఉదాహరణ కఠోపనిషత్తులో నాచికేత ఉపాఖ్యానమందు గలదు. నాచికేతుడు ఏ విధంగా తన శ్రద్ధ, భక్తీ, నిష్ఠ, వేదల బలంతో యమధర్మరాజు నుండి బ్రహ్మ జ్ఞానం పొందగలిగాడో ఇందులో వర్ణించ బడినది.

పుస్తకాన్ని చదివి నాచికేత ఉపాఖ్యానం గూర్చి మరింత తెలుసుకొనుటకు ప్రయత్నించండి.

ఉపనిషత్తులు వేదాలలో ఒక భాగం ఇందులో అనేక జటిల సమస్యలకు పరిష్కారాలు చెప్పడమయ్యింది. అది జీవాత్మ, పరమాత్మ భూమి ఏర్పడుటలోని రహస్యాలు మొదలైన విషయాలలో ఆలోచనలు చేయుడమయ్యింది.

### ఉపనిషత్తులలోని విషయ వస్తువు -

గురు, శిష్యుల మధ్య జరిగే సంభాషణలలో బ్రహ్మతత్వం యొక్క గూడ రహష్యాలు ఉపనిషత్తులలో వర్ణించడమైనది. ఉపనిషత్తులు అనేకం వున్నాయి. అందులో ఈనాటికి 200 ల ఉపనిషత్తులు లభ్యమైనట్లు తెలుస్తుంది. వాటిలో 16 ఉపనిషత్తులు ప్రధానమైనవి. ప్రతి ఉపనిషత్తులో వేరువేరు విషయస్తువులు వున్నాయి.

భారతీయ వేదాంతాలు ఉపనిషత్తులకు వేరువేరు ఆలోచనలలో వాఖ్యానించి వున్నారు. భారతీయ వేదాంత శాస్త్రాలను పండితులైన శంకరాచార్యులు చేసిన అద్వైతవాదం అధిక ప్రాముఖ్యత గడించింది. శంకరాచార్యులు వారి వాఖ్యాలో ప్రపంచానికి సమాజానికి అతి దగ్గరలో వున్నాయి. వల్లభాచార్యులు, మద్వాచార్యులు, రామానుజులు మొదలైన భారతీయ తత్వవేత్తలు ఉపనిషత్తులను వేరువేరు విధాలుగా వ్యాఖ్యానించారు.

**కొన్ని ఉపనిషత్తుల పేర్లను తెలుసుకొని జాబితాను తయారు చేయండి.**

## జైనమతం - బౌద్ధమతం

### మహావీరుడు - జైనమతం -

ఒకసారి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి వినోదయాత్రకు భువనేశ్వర్ వెళ్లారు అచ్చట వారు ఉదయగిరి, ఖండగిరి లందు వున్న జైన గుహలలోని ధౌలిస్థూపం చుశారు. జైన గుహలు, భౌద్ధ స్థూపం అన్నవి ఏమిటీ తెలుసుకోవాలని పిల్లలు భావించారు. హిష్టరీ టీచర్‌ని ఈ విషయం గూర్చి అడిగారు అతను చెప్పిన విషయాలను తెలుసుకుందాం రండి.

నేటికి సుమారు 2500 సంవత్సరాలకు పూర్వం క్రీస్తూఆరవశతాబ్దంలో భారతదేశమందు మహాపురుషులు జన్మించారు. వారు కొత్త ఆలోచనలతో రెండు మతవాదనలను ప్రచారం చేశారు వారు మహావీరుడు గౌతమబుద్ధుడు.

ఉదయగిరి, ఖండగిరిలందు గల గుహలను గూర్చి మరికొన్ని విషయాలను తెలుసుకొని రాయండి.

మహావీరుడు జైనమతంను ప్రచారం చేశారు. జైనమతం యొక్క సాంప్రదాయాన్ని అనుసరించి వర్ధమానునికి ముందు 23 మంది తీర్థకర్లు వారి ఆలోచనలను ప్రచారం చేశారు. వారిలో రుషభనాధుడు

మొదటి తీర్థంకరుడు. మహావీరుడు 24 వ తీర్థంకరుడు మహావీరునకు ముందు ఉన్న తీర్థంకరుడైన పార్శ్వ నాదుడు. కాశీరాజైన అశ్వసేనుని కుమారుడు. అతడు మహావీరునకు 250 సంవత్సరాలకు ముందు వుండెను. అతడు జైనమతానికి సంబంధించి నాలుగు నీతి భోధనలను చేసెను అవి జీవహింస చేయకుండుట, అసత్య మాడకుండుట, దొంగతనం చేయకుండుట, ధనాశలేకుండట. అందుచేత పార్శ్వనాధుని బోధనలను చతర్యాదు ధర్మం అందురు. మహావీరుడు వీటికి మరొక బోధన చేర్చెను. అది బ్రహ్మచర్యం. ఆ తరువాత అవే పంచమాయ ధర్మం గా మార్పు చెందింది. ఈ ఐదు నీతి బోధనును జైన మతస్థులు పంచమహవ్రతాలుగా ఆలోచిస్తారు.



మహావీరుడు పార్శ్వనాధుడు ప్రచారం చేసిన ధర్మబోధనలను నుసరించి ప్రచారం చేశాడు. అతడు వైశాలి నగరంలో కుందుగ్రామ యందు ఒక క్షత్రియ కుటుంబంలో జన్మించాడు. పుట్టినప్పడతన పేరు వర్ధమానుడు. అతని తండ్రి సిద్ధార్థుడు, తల్లి త్రిశల. వర్ధమానుడు యశోధ అనే కన్యను వివాహ చేసుకున్నాడు అతనికి ఒక కూమార్తే పుట్టింది. అతడుతనే 30 ఏట సత్యాన్ని గూర్చి తెలుసుకోవాలని ఇల్లు విడిచి వెళ్లిపోయారు. అతడు 12 సంవత్సరాల కఠోరమైన సాధన చేశాడు. పదమూడవ పట అనగా 42 సంవత్సరాల వయసులో అతడు జ్ఞానాన్ని పొందాడు. అతడు వాస్తవిక పొందుట వల్ల అతన్ని జీనుడు అందురు. జిన పదం నుండి అతడు ప్రచారం చేసిన మతం జైనమతం అని చెప్పబడింది అతడు ఇంద్రియాలను జయించుట వల్ల మహావీరునిగా పిలువబడ్డారు.

### మత ప్రచారం -

మహావీరుడు అనేక ప్రాంతాలు తిరిగి జైనమత ప్రచారం చేశాడు మగధ రాజులైన బింబిసారుడు, అజాత శత్రువుల చేత జైనమతాన్ని ఆచరింపచేశాడు 30 సంవత్సరాలు మగధ, అవంతి, వైశాలి, మిథిలి, శ్రీవత్స మొదలైన రాజ్యాలలో తన మతాన్ని ప్రచారం చేస్తూ తన 72 వ ఏట పావా అనే చోట పరమపదించారు.

### మత సిద్ధాంతాలు -

సరళమైన, నిరాడంబరమై జీవన విధానంపై మహావీరుడుకి నమ్మకం వుండేది. అతనికి భగవంతని దనికి మర్ణమాగాలు, మరకర్మలు, జంతుబలి జాతిబైదం పై నమ్మకం లేదు. ప్రతి జీవియడల శ్రద్ధ, దయ చూపించుట మానవ ధర్మం. అని అతడు భావించెను అహింస జైనమతంలో మూల సిద్ధాంతం, జైన మతస్థులు అహింసా విధానాన్ని అతి కఠినంగా పాటించేవారు. వీరు రాత్రులందు దీపాలు కూడా వెలిగించేవారు. కాదు నోటికి ముక్కుకి గుడ్డతో కప్పు కొనెడివారు నెమ్మదిగా నడిచేవారు. ఇటువంటి వాటిపై వారికి నమ్మకం వుండేది. ఎందుకంటే వాటిద్వారా క్రిమికీటకాదులకుకాడా జీవన హాని కలగదని వారు నమ్మేవారు. పునర్జన్మపై మహావీరుడుకి నమ్మకం వుండేది. పునర్జన్మ నుండి ముక్తిని పొందుటకై అతడు ధర్మాలను ఆచరించాలని భోదించాడు. అవి సతత్ విశ్వాసం, (మంచినమ్మకం) సత్‌జ్ఞానం (మంచి జ్ఞానం) సత్‌కార్యం (మంచిపని) వాటికి జైనులు త్రిరత్న ములు అంటారు.

కర్మ సిద్ధాంతంపై మహావీరుడు అధిక శ్రద్ధ చూపాడు ప్రతివ్యక్తి యొక్క సుకర్మ (మంచిపని) కుకర్మ (చెడుపని) పై అతని పునర్జన్మ ఆధారపడి వుంటుంది. సుకర్మలు చేసిన వారికి పునర్జన్మ వుండదు. ఆత్మ వుండదు. ఆత్మ సంయమనం, పవిత్రమైన ఆచరణ నీతి మయజీవన విధానాల వల్ల ఆత్మకు మోక్షం లభిస్తుంది. ఆత్మ కర్మ బంధాల నుండి ముక్తి పొందెడాన్ని నిర్వాణం అందురు. నిర్వాణం అన్నదీ జైనమతస్థులు ప్రధాన లక్ష్యం - ఇది కేవలం ఉపవాసం ధ్యానం, కఠోరసంయమనం ద్వారా సంభవిస్తుంది.

అహింసా సిద్ధాంతాన్ని జైనమతస్తులు ఎలా పాటిస్తున్నారో తెలుసుకొని రాయండి.

## మత ప్రచారం -

క్రమంగా మహావీరుని జైనమతం ప్రజాభిప్రాయాన్ని పొందగలిగింది. ఇది భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు వ్యాప్తి చెందింది. ఈ మత సిద్ధాంతాలను పాళి ప్రాకృత భాషలో రాయుట వల్ల ప్రజలకు సులభంగా అర్థమయ్యేది. జైనమత ప్రచారకులు భారతదేశంలో వివిధ ప్రాంతాలలో సంచారం చేసి మత ప్రచారం గావించారు. కేవలం భారతదేశానికి ఈ మతం పరిమితమైపోయింది. ప్రస్తుతం గుజరాతు, రాజస్థాన్, లందు జైనవమతస్థులు అధిక సంఖ్యలో ఉన్నావరు.

జైనమతస్తుల జీవన విధానాన్ని తెలుసుకొని రాయండి.

మహావీరుని తరువాత జైనమతం శ్వేతాంబరులు, దిగంబరులు అనే శాఖలుంగా విడిపోయింది. తెల్లవస్త్రాన్ని కట్టుకున్న సన్యాసులలో కూడిన శాఖను శ్వేతాంబరులని ఎటువంటి వస్త్రాధారణ లేకుండా నగ్నంగా వుండే. సన్యాసులతో కూడిన శాఖను దిగంబరు లని అంటారు.

## గౌతమబుద్ధుడు - బౌద్ధమతం -

నేపాల్ దేశంలోని హిమాలయాలు దిగువ భాగంలో కపిలవస్తు నగరం వుండేది. శాక్య వంశానికి చెందిన శుద్ధోధనుడు రాజు దీన్ని పరిపాలించు చుండెను. అతని భార్య మాయదేవి లుంబిని వనంలో ఒక మగ బిడ్డను కన్నది. ప్రసవించిన ఏడు దినాలకి ఆమె చనిపోయింది. ఈ ఏడు దినాల పసికందును. అతని పిని తల్లి గౌతమి

పెంచింది. గౌతమి పెంచుట వల్ల ఆ బాలునకు గౌతమబుద్ధుడు అనే పేరు వచ్చింది. గౌతముని మరొక పేరు సిద్ధార్థుడు. జ్ఞానం లేక బోధి పొందుటవల్ల అతడు బుద్ధుడు. గౌతమ బుద్ధుడు మహావీరునకు సమకాలికుడు.



ఒక సామంతరాజు వంశంలో పుట్టినప్పటికి గౌతమునకు సంపాద జీవనం యడల వైరాగ్యముండెను. రాజకీయ పరిసరాలకు అతడు దూరంగా వుండేవారు. కుమారుని పరిస్థితులు చూసిని తండ్రి శుద్ధోధనుడు యశోధ అనే కన్యతో గౌతమునకు వివాహం చేయించాడు. వివాహానంతరం గౌతమునుకు రాహులుడనే కుమారుడు జన్మించాడు. కాని వివాహం, సంతానం రాజ్య సుఖాలు అతన్ని సంసార బంధంలో బంధించలేక పోయాయి. గౌతముడు తనగరంలో ప్యాటించే సమయ ంలో ఒక ముసలివాన్ని, ఒక రోగిని, ఒక శవాన్ని చూశాడు. ఈ దృశ్యాను చూసిన తరువాత అతని వైరాగ్యం పెరిగింది. సంసారంలో వుంటే ఈ కష్టాలన్ని అనుభవించ వలసి వుంటుందని అతడు భావించాడు.



ఆ మరుసటి దినం గౌతముడు ఒక సాధువుని కలిశాడు. సన్యాసమొక్కటే సంసారికి దు:ఖాన్ని కష్టాన్ని దూరం చేయగలుగతుందని అ సాధువు బోధించెను. ఇది అతన్ని ఆకర్షించింది. కాబట్టి ఇరవై తొమ్మిది సంవత్సరాల ప్రాయంలోనే ఒక గాఢమైన రాత్రివేళ భార్యను, కుమారున్ని రాజభవనాన్ని విడిచి పెట్టి సత్యాన్వేషణకై బయలు దేరాడు. ఈ సంసారత్యాగాన్ని బౌద్ధ గ్రంధాలలో మహాభినిష్క్రమణం అని పేర్కొన్నారు.

ఇంటిని విడిచిపెట్టిన గౌతమబుద్ధుడు అనేక సంవత్సరాలు అనేక స్థానాలలో తిరిగి జ్ఞానం సంపదనకై మార్గాలను అన్వేషింపసాగాడు. అతడు ఆరాదకాలము, రుద్రక రామపుత్ర అనే సన్యాసుల వద్ద శిష్యునిగా చేరెను. కాని తనకు తృప్తి కలగలేదు. అందుచేత గయను చేరుకొని నిరంజన నదీతీరంలో గల ఒక అశ్వత వృక్షం (రావిచెట్టు) కింద తపస్సు చేసెను. చాలాకాలం తపోనిష్ట (ధ్యానమగ్నత)లో వున్న తరువాత అతనికి జ్ఞానోదయం కలిగింది. అందుచేత అతడు బుద్ధుడు అని పిలువబడ్డారు. ఏ చెట్టు నీడలో అతడు తపస్సు చెసెనో అ చెట్టునకు బోధిద్రుమం (బోధివృక్షం) అని ప్రదేశానికి బుద్ధగయ అని పేరు వచ్చింది. ప్రస్తుతం అది బీహార్‌లో బోధగయగా పిలువబడుతుంది.



### ధర్మప్రచారము -

జ్ఞానాన్ని సంపాదించిన తరువాత బుద్ధుడు మొదటసారి సార్‌నాథ్‌లోని హరిణ ఉద్యానవనమందు ఐదుగురికి ధర్మభోధన చేశాడు ఈ మొదటి ధర్మప్రచారాన్ని బౌద్ధమతంలో ధర్మచక్రప్రవర్తన అని అంటారు.

బుద్ధుడు తన దివ్య జ్ఞానాన్ని విస్తరింప జేయుటకై భారతదేశంలో వివిధ ప్రదేశాలకు వెళ్ళాడు మగధకు వెళ్ళి అచ్చట రాజులు బింబిసారుడు. అజాత శత్రువులకు తన మతదీక్షనిచ్చారు. కోసల వెళ్ళి అచ్చట రాజు ప్రసేనజిత్తునకు, రాణి మల్లికాకు మతబోధ చేశాడు. వారిని తన శిష్యులుగా స్వీకరించాడు. కపిలవస్తునకు వెళ్ళి తన తండ్రి శుద్ధోధనుడు కుమారుడు రాహులునకు బౌద్ధమతంలో చేర్చాడు. క్రమంగా శ్రావస్తి, నలందా, కౌశాంబి, చంపా, పావా, కుశినగరం, మొదలైన ప్రదేశాలలో పర్యటించి తన మత విధానలను సరళమైన భాషలో ప్రచారం చేశాడు. 45 సంవత్సరాల బుద్ధుడు తన మతాన్ని వివిధ ప్రాంతాలలో ప్రచారం చేస్తుతన 80వ పట ఉత్తర ప్రదేశ్ నందు కుశీ నగరమందు ఆత్మత్యాగం (మరణించుట) చేశాడు.

బౌద్ధమత చిహ్నాలు ఒడిషాలో ఎక్కడెక్కడ వున్నాయో తెలుసుకొని జాబితాను తయారు చేయండి.

### బౌద్ధమత సిద్ధాంతాలు -


బుద్ధుడు నాలుగు సత్యాలను ప్రచారం చేశాడు. వాటిని చతువ ఆర్యసత్య అంటారు అవి 1) మనవ జీవితం దు:ఖమయం, 2) ఈ దు:ఖానికి కోరికలు కారణమగుచున్నాయి. 3) కోరిక లేనిచో దు:ఖాలు ఉండవు. 4) ఆర్య అష్టాంగమార్గాల ద్వారా కోరికలు నశించును, కోరికలు లేనిచో నిర్వాణం లభించును.

ఈ ఆర్య అష్టాంగ మార్గాలు 1) సత్ విశ్వాసం, 2) సత్ చింతన, 3) సత్ కర్మ, 4) సత్‌వాక్, 5) సత్ ఆచారం, 6) సత్ ఉద్యమం, 7) సత్‌జీవనం, 8) సత్ సంకల్పం. ఇది బ్రాహ్మణమతం లేనిచో యొక్క కోమలత్వానికి జైనమతం యొక్క కఠినత్వానికి మధ్య మార్గంగా వుండుటవల్ల దీన్ని మొధ్యపద్ అన్నారు.

గౌతముడు అహింసా విధానానికి అధిక ప్రాముఖ్యత నిచ్చాడు. అందుచేత ఒక మనిషి మరొక మనిషినేగాని, జంతువునగాని హత్య చేయరాదు లేక గాయపరచరాదని తన శిష్యులకు బోధించాడు.

బుద్ధుడు ఈశ్వరారాధనకు అంగీకరించలేదు. విగ్రహారాధన, యజ్ఞయాగాలు, బల్యిప్పుట విధానములను వ్యతిరేఖించెను. నితిమంతమైన జీవన విధానానికి అతడు అధిక ప్రాధాన్యతనిచ్చాడు.

## బౌద్ధ సంఘం -



సంఘాన్ని ఏర్పరచడానికి బుద్ధుడు అధిక ప్రాధాన్యత నిచ్చారు. అతడు తన శిష్యులతో కలసి బౌద్ధసంఘంతన స్థాపించారు. ఈ బౌద్ధసంఘం సభ్యులు సన్యాసులుగా సంబిభావంతో వుంటారు. బౌద్ధ విహారాలలో బౌద్ధ సన్యాసులు మత సంబంధమైన చర్చలు చేస్తుంటారు. ధ్యానంలో వుంటారు. ఈ బౌద్ధ విహారాలు విద్యాకేంద్రాలుగా పనిచేస్తుంటాయి. బౌద్ధ వులకు ఇక్కడ విద్యా బోధన జరుగుతుండేది. బౌద్ధమత ప్రచారం కూడా జరుగుతుండేది. కాని కాషాయ వస్త్రధారణ చేసే వారు

భౌద్ధ మతంలో చేరడానికి ఒకరు తల నీలాలు సమర్పించి తన నస్త్రాలను త్యగించి ఈ మూడు వాక్యాలు ఉ ఛ్చరించవలెను.

బుద్ధం శరణం గచ్ఛామి
ధర్మం శరణం గచ్ఛామి
సంఘం శరణం గచ్ఛామి

అని ఉచ్ఛరించవలసి ఉంటుందని బౌద్ధమ గ్రంథమైన త్రిపథిక చెబుతుంది. బౌద్ధమత వ్యాప్తికై ఎంతోమంది రాజులు వర్తకులు అర్థిక సహాయాన్ని అందజేశారు.

దీనితో విహారాలు (మఠాలు) స్థూపాలు నిర్మించబడ్డాయి. భారతదేశంలో సారనాథ్ సాంచి బోధగయ, ఒడిశాలోని ధవులి, రత్నగిరి, లలితగిరి, ఉదయగిరి, లంగుడి మొదలైన కొండలలో బౌద్ధ స్థూపాలు, విహారాలు గలవు. బౌద్ధ శిల్పకళకు ఈ స్థూపాలు ముఖ్య నిదప్శనాలు. బౌద్ధమతం యావత్తు భారతదేశంతో పాటు భారదేశానికి వెలుపల టిబెట్టు, చైనా, జపాన్, శ్రీలంక వియన్మార్, ఇండోనేషియా కొరియలలో ప్రచారం జరిగింది. ఆతరు వాతకాలంలో భౌద్ధ ధర్మం రెండు శాఖలుగా చీలిపోయెను అవి హనయానము, మహాయనము.

స్థూపాలు ఏ ఆంకారంలో వున్నాయి. దీన్ని బౌద్ధ మతస్తులు ఎందుకోసం వినియోగించేవారు తెలుసుకొని రాయండి.

## అభ్యాసం

**1. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

క) ఉపనిషత్తుల నుండి మనం ఏం తెలుసుకుంటున్నాం?

ఖ) ఏ విషయంపై ఉపనిషత్తులందు ఆలోచన గలదు?

గ) కఠోపట పనిషత్తులో ఏ విషయం పేర్కొనబడింది?

ఘ) పార్శ్వనాధుడెవరు? అతడేమి చేసెను?

ఙ) మహావీరుని జన్మం గూర్చి రాయండి?

చ) ఏ కారణాల వల్ల జైనమతం ప్రచారమయ్యింది?

ఛ) మహావీరుడు కర్మసిద్ధాంతం పై ఏమి చెప్పెను

జ) జైనుల పంచమహా వ్రతాలు ఏమిటి

ఝ) జైనమత చిహ్నాలు గల కొన్ని ప్రదేశాలను పేర్కొనండి?

ఞ) బుద్ధుని జన్మం, బాల్యం గూర్చి రాయండి?

ట) గౌతమడు ఇల్లు విడిచిపోవుటకు కారణమేమి?

ఠ) గౌతముడు బుద్ధునిగా ఎట్లుమారెను?

డ) బుద్ధుడు తన మతాన్ని ఏ విధంగా ప్రచారం చేసెను?

ఢ) బౌద్ధ మతంలోని సత్యాలు ఏమి?

ణ) ఆర్య అష్టాంగ మార్గాలు ఏవి?

**2. ప్రతి ప్రశ్న దిగువున గల జవాబులలో సరైన జవాబును ఎంచి ఖాళీలను పూర్తి చేయండి.**

క) అర్జునుడు శ్రీకృష్ణని నుండి..........................పొందెను.

క) కర్మజ్ఞానం ఖ) శాస్త్రజ్ఞానం గ) బ్రహ్మజ్ఞానం ఘ) సృష్టిజ్ఞానం

ఖ) .......................ను అధ్యయనం చేయుటవల్ల బ్రహ్మప్రాప్తి కలుగును.

క) బ్రహ్మణ్యాలు ఖ) ఉపనిషత్తులు గ) అరణ్యాకాలు ఘ) వేదాలు

గ) భారతీయ వేదాంతి అయిన...................అద్వైత వాదాన్ని ప్రచారం చేసెను.

క) శంకరాచార్యుడు ఖ) వల్లభచార్యుడు గ) అశోకుడు ఘ) ఖారవేలుడు

ఘ) జైనమత వ్యాప్తికై.........................అనే రాజు అధిక చర్యలు తీసుకొనెను.

క) బిందుసారుడు ఖ) అజాతశత్రువు గ) అశోకుడు ఘ) ఖారవేలుడు

ఙ) ............................తరగతికి చెందిన జైన సన్యాసులు తెల్లవస్త్రాలు కట్టుకుంటారు.

క) దిగంబరులు ఖ) శ్వేతాంబరులు గ) అజజీక ఘ) నిర్గంధ

చ) సారనాథ్ లో బుద్ధుడు..................మంది శిష్యలను బౌద్ధ మతంలో దీక్ష ఇప్పించాడు.

(క) 2 (ఖ) 5 (గ) 11 (ఘ) 23

ఛ) ఒడిషాలో బౌద్ధ చిహ్నం.............................నందు గలదు.

క) రత్నగిరి ఖ) ఖండగిరి గ) నియమగిరి ఘ) మహేంద్రగిరి

## 3. కింది ప్రశ్నలకు రెండేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

క) భారతీయ రుషలు, మునులు, ఉపనిషత్తులను ఎలా వ్యాఖ్యానించారు?

ఖ) మహవీరునకు ముందు ఎంతమంది జైన తిర్థాంకరులుఉండెను.

గ) జిన పదం యొక్క అర్థం ఏమిటి? మహావీరుడు ప్రచారం చేసిన మతంను ఏమందురు?

ఘ) మహవీరుడు ఎచ్చట పరమపదించారు?

ఙ) కర్మవాదం గూర్చి మహావీరుడేమి చేసెను.

చ) బుద్ధునకు గౌతముడని పేరెట్లు వచ్చెను.

ఛ) బుద్ధుడు కోసల రాజ్యంలోనూ కపిలవస్తు రాజ్యమును ఎవరికీ బౌద్ధమత దీక్షను ఇచ్చెను?

జ) త్రిపిటిక అనాగానేమి?

## 4. కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో జవాబు రాయండి.

క) ఉపనిషత్తులో చెప్పిన జటిల విషయాలేమి?

ఖ) ఉపనిషత్తులలోని బ్రహ్మతత్వం గూర్చి ఎవరెవరి మధ్య సంభాషన జరుగుచుండును?

గ) జైనమత మూల సిద్ధాంతం (మంత్రం) ఏమిటి?

ఘ) జైనమతస్థులు ఎన్ని శాఖలుగా విడిపోయిరి.

ఙ) మహాభినిష్క్రమణం అనగానేమి?

చ) ధర్మచక్ర ప్రవర్తన అనగానేమి?

**5. కింది పదాలను జతచేసి రాయండి.**

| (క) స్తంభం | (ఖ) స్తంభం |
| --- | --- |
| మధ్య మార్గం | జైనమందిరం |
| అబుపర్వతం | జైనమతం |
| నాచికేతు | ఉపనిషత్తు |
| | బౌద్ధమతం |



## మీకోసం



వివిధ బౌద్ధ కీర్తి చిహ్నాలు బొమ్మలను సంపాదించి అల్బమ్ తయారు చేయండి.

7వ అధ్యాయం

# పారశీకులు - గ్రీకులు దండయాత్రలు



వినోద్ వాళ్ల నాన్నగారితో కలిసి ఢిల్లీ వెళ్లాడు. అక్కడ లాల్ కిల్లా (ఎర్రకోట)లో స్వతంత్ర దినోత్సవ పేరేడ్‌చూసే అవకాశం కలిగింది. మన సైన్యంలోని జవాన్లు ప్యారేడ్‌లో మార్చింగు చేయుట చూశాడు. తరువాత జవాన్ల గూర్చి తెలుసుకోవాలనుకున్నాడు అందుచేత వాళ్ల నాన్నగారికి సైనికులు ఏం పని చేస్తుంటారు? అని అడిగాడు వారు మన దేశాన్ని విదేశీయులు దండయాత్రన్ని కాపాడుతుంటారు. అని వాళ్ల నాన్నగారు చెప్పారు. మన దేశం పై అతిప్రాచీన కాలం నుండి దండయాత్రలు జరుగుతుండేవి. వినోద్ ఆ ప్రాచీన దండయాత్రలను గూర్చి తెలుసుకోవాలనుకున్నాడు. వాళ్ల నాన్నగారు ఏం చెప్పారో మనం తెలుసుకుందాం రండి.

అతిప్రాచీన కాలంలో భారతదేశాన్ని స్వర్ణమయ దేశం (బంగారు దేశం) అనేడివారు. ఇది అత్యధిక ధన సంపదలతో పరిపూర్ణమై ఉండేది. ఈ ధన సంపదలను పొందుటకొరకు, తమ సామ్రాజ్యాన్ని విస్తరింప జేసుకొనడం కొన్ని విదేశీశక్తులు భారతదేశం పై దండ యాత్రకు వచ్చాయి.

## పరశీకుల దండయాత్ర -

క్రీపూ 6 వ శతాబ్ధం మొదటి భాగంలో మధ్యాసియాలో పారశీకం దేశం (నేటి ఇరాన్) లో ఒక విశాల సామ్రాజ్యం ఏర్పడింది. ఈ దేశాన్ని అకమేనిడ్ పాలకులు పరిపాలిస్తుండేవారు. పారశీక చక్రవర్తి మొదటి డేరయస్ క్రీపూ. 522 లో పారశీక పాలకుడయ్యాడు ధనాశపరుడై అతడు భారతదేశం యొక్క వాయువ్య భాగంను వశపరచుకున్నాడు. ఆ ప్రాంతంలో ఎటువంటి శక్తి వంతమైన పరిపాలన లేనందు వల్ల శక్తి వంతమైన డేరియస్



అచ్చట గల పంజాబ్, సింధూప్రదేశ్, సింధూనది యొక్క పడమర ప్రాంతాలను వశపరచుకొని తన సామ్రాజ్యంలో కలుపుకొనెను. పారశీకులు వశపరచుకొన్న భారతదేశ ప్రాంతం మిక్కిలి సారవంతమైన అధిక జనాభాను కలిగియుండెను సామాజిక పారశిక రాజులు ఈ ప్రాంతం నుండి అధిక పన్నులు వసూలు చేయుచుండెను. అలెగ్జాండర్ పారశీకాన్ని వశపరచుకున్న వరకు ఈ ప్రాంతం పారశీకుల ఆధీనంలో వుండెను. డేరియస్ తరువాత జెరక్సస్ రాజయ్యెను అతడు భారతీయులను సామాజిక పారశిక సైన్యంలో నియమించి గ్రీక్‌లకు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించెను.

## పారశీకుల దండయాత్రా ఫలితాలు -

పారశీకులకు భారతీయులకు మధ్య సుమారు 200 సంవత్సరాలు సంబంధం ఉండెను. ఈ రెండు దేశాల మధ్య వర్తక వ్యాపారాలు సంబంధాలు. జల, స్థలమార్గాలలో వుండేవి. కాని సాంస్కృతిక రంగాలలో పారశీకులు ప్రభావం అధికంగా వుండేది. పారశీకుల నుండి భారతీయుల ఖరోష్టి అనే కొత్త లిపిని నేర్చుకున్నారు. దీని అక్షరాలను కుడి ప్రక్కకు నుండి ఎడమ ప్రక్కకు రాస్తారు. వాయువ్య ప్రాంతంలో యొక్క కొన్ని శిలా శాసనాలు ఈ ఖరోష్టి లిపిలో రాయబడి వున్నాయి.

అశోకుడు నిర్మించిన స్తంభాలపై పారశీక నాగరికతా ప్రభావం పడి వుంది. అశోకుని శాసనాలలో పారశీక పదాల వినియోగం కనిపిస్తుంది. భారదేశ ధనధాన్య సంపదలను గూర్చి పారశీకుల నుండి గ్రీక్‌లు తెలుసుకొని భారతదేశంపై వారు దండెత్తి వచ్చినట్లు చరిత్రకారులు భావిస్తున్నారు.

ఆసియా మేపును చూసి ప్రాచీన పారశీక దేశం ఎచ్చట వుండేది గుర్తించండి. ఆ దేశం గూర్చి మరిన్ని విషయాలను తెలుసుకొని రాయండి.

## గ్రీక్ దండయాత్ర -

అలగ్జాండర్ క్రీపూ 356 లో గ్రీక్ నందలి మాసిడోనియా అనే చిన్న రాజ్యంలో జన్మిష్మించాడు. అతని తండ్రి ఫిలిప్ మాసిడోనియాకి రాజుగా వుండెను. చిన్న తనంలో అలెగ్జాండరు గ్రీక్ వేదాంతి అయిన అరిష్టాటిల్ వద్ద విద్య నేర్చుకున్నాడు. తండ్రి ఫిలిప్ మరణించిన తరువాత కేవలం 20 సంవత్సరాల వయసులోనే అలగ్జాండర్ సింహాసనాన్ని అధిరోహించాడు. సింహాసనానికి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆసియామైనరు పారశికం, సిరియా, ఈజిప్టు, ఆఫ్గనిస్థాన్ మొదలైన ప్రాంతాలను జయించాడు. అతని వీరత్వం, సాహసం వల్ల అతన్ని దిగ్విజయయవీరుడు అన్నారు. ప్రపంచాన్నంతా ఒడించాలని కలలుగనేవాడు.

క్రీపూ. 334 తన నలభై వేల సైన్యంతో అలెగ్జాండర్ ఆసియాపై దండయాత్రను ప్రారంభించాడు. పారశీకం దిశగా ప్రయాణం సాగించి పారశీక చక్రవర్తి అయిన మూడవ డేరియస్‌ను ఓడించాడు. అలేగ్జాండరి సిరియా, ఈజిప్టు (మిశోరి) పై కూడా దండయాత్ర దేశాడు. పారశీకుల నుండి ఈజిప్టునకు విమోచనం కలిగించి అచ్చట అలెగ్జాండ్రియా అనే నగరాన్ని నిర్మించాడు.

క్రీపూ 326 లో అలెగ్జాండర్ భారతదేశ దిశగా దండయాత్రను సాగించాడు. అతడు ఖైబర్ పర్వత మార్గం గుండా భారతదేశంలో ప్రవేశించాడు. వాయువ్య భాగంలో గాంధార, కాంబోజ వంటి అనేక చిన్నచిన్న రాజ్యాలు వుండేవి. ఈ రాజుల మధ్య ఐకమత్యం లేకుండెను. వీరు పరస్పరం అంతఃకలహాల్లో నిమగ్నమై ఉండేవారు. సింధూ, వితస్త నదుల మధ్య గల తక్షశిల గాంధార రాజ్యానికి రాజధానిగా వుండేది. ఈ నది యొక్క మరొకప్రక్క మరొక్క రాజ్యాన్ని పేదలువంశం పరిపాలిస్తుండేది. ఈ రాజ్యం పేరుగాని రాజధాని పేరుగాని ఇంతవరకు తెలియదు.

భారతదేశ వాయవ్యంలో గల రాజ్యాలలో కొంత మంది రాజులు అలెగ్జాండర్ అధికారాన్ని అంగీకరించి లొంగిపోయారు తక్షశిల రాజైన అంబి కూడా అలెగ్జాండర్‌ను ఎదిరించలేక లొంగి పోయారు. పౌరవరాజ్యం రాజైన పురు (పురుషోత్తముడు) అలెగ్జాండర్ మార్గానికి అవరోధం కలిగించారు. ఫలితంగా పురుషోత్తమునికి అలెగ్జాండర్‌కి మధ్య భయంకరమైన యుద్ధం జరిగింది. దీన్ని హైడాస్‌ఫేస్ యుద్ధం అంటారు.

ఈ యుద్ధంలో అలెగ్జాండర్ విజయం పొందాడు. అధికంగా గాయపడినప్పటికీ పురుషోత్తముడు చివరి వరకు పోరాడెను చివరకు బంధింపబడ్డారు. బంధిఅయిన పురుషోత్తముడుతో అలెగ్జాండర్ నా నుండి నీవు ఏమి కోరుకుంటున్నావు? అని ప్రశ్నించాడు. నిర్భయుడైన పురుషోత్తముడు ఒక రాజుయడల మరొక రాజు ఏ విధంగా ప్రవర్తించాలో దాన్నే కోరుకుంటున్నాను అన్నాడు.

ఈ విధమైన ఒక భారతీయ రాజు యొక్క సాహసం వీరతత్వం అలెగ్జాండర్ హృదయాన్ని కదిలించ గలిగింది. అలెగ్జాండరు పురుషోత్తముని ప్రాణాలు కాపాడడం కాదు, గౌరవ మర్యాదులతో అతని రాజ్యాన్ని అతనికి ఇచ్చివేసి సత్కరించాడు. అచ్చట నుండి తూర్పు దిశగా దండయాత్ర సాగించాలని అలెగ్జాండర్ భావించాడు. కాని అప్పటికే బాగా అలసిపోయి వున్న సైనకులకు ఇంకా యుద్ధం చేయాలని ఆలోచన లేకపోయెను. అంతేకాదు శక్తిమంతమైన మగధ సైన్యాన్ని ఎదిరించుటగ్రీక్ సైనీకులు సాహసం చేయులేకపోయారు. అందుచేత తప్పనిసరి పరిస్థితులలో అలెగ్జాండర్ జైత్రయాత్రను ముగించుకొని వెనుకకు తిరిగి పోవలసిన పరిస్థితి వచ్చింది. అతడు సింహాసనానికి పోవుచున్న దారిలో బాబిలోనియా నందు జ్వరంతో బాధపడుతూ క్రీపూ 323 సంవత్సరాలకు కేవలం తన 32 వ ఏట మరణించారు.



అలెగ్జాండర్ వంటి మరింతమంది దిగ్విజయవీరుల పేర్లను తెలుసుకొని ఒక జాబితాను తయారు చేయండి.

### అలెగ్జాండర్ దండయాత్ర ఫలితాలు -

అలెగ్జాండర్ దండయాత్రా ఫలితాలు చాలా దూరం వరకు ప్రచారమయ్యాయి. అతని దండయాత్ర భారతీయ సమాజాన్ని ఎంతో ప్రభావితం చేసింది. అవి -

- అలెగ్జాండర్ దండయాత్ర భారతదేశంలో రాజకీయ ఐక్యతకు సహాయపడింది. భారతదేశంలో ఒక విశాల మౌర్య సామ్రాజ్యం ఏర్పడింది.
- ఈ దండయాత్ర వల్ల భారతదేశం - ఐరోపా మధ్య వర్తక వ్యాపార సంబంధాలు పెరిగాయి.
- భారతదేశం, గ్రీక్ రాజ్యం మధ్య సాంస్కృతిక సంపర్కం ఏర్పడింది.
- అంతకు మునుపు భారదేశం, గ్రీక్ రాజ్యం ఒకే ఒక స్థలమార్గం వుండేది. కానిఈ దండయాత్ర వల్ల మూడు స్థలమార్గాలు ఏర్పడ్డాయి దీనికి తోడు ఒక జలమార్గం గూడా ఏర్పడింది.
- భారతీయ గ్రీక్ కళలు సమ్మేళనం వల్ల గాంధార శిల్పకళ సృష్టించబడింది.
- మొత్తం పై అలెగ్జాండర్ దండయాత్రల వల్ల ప్రాక్ పాశ్చాత్య దేశాలమధ్య సంబంధం మరింత పెరిగింది అని చెప్పవచ్చును.

## అభ్యాసం

**1. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

క) పారశీక చక్రవర్తి మొదటి లేక ప్రథమ డేరియస్ భారతదేశంపై ఎందుకు దండయత్ర వచాసిను?

ఖ) అలెగ్జాండర్ భారత దండయాత్రకు కారణమేమి?

గ) పురుషోత్తముడు (పురు) వరు ? అలెగ్జాండర్‌తో అతనికి గల సంబంధం ఏమిటి?

ఘ) అలెగ్జాండర్ దండయాత్ర ఫలితాలేమి?

ఙ) క్రీపూర్వం 6 వ శతాబ్ధంలో పారశీకంలో ఏ రాజ్యం భారతదేశంపై దండెత్తి వచ్చెను ? ఎందుచేత?

**2. బ్రాకెట్లలలోని పదాలలో సరైన పదాన్ని ఎంచి ఖాళీలను పూర్తి చేయండి.**

క) తక్షశిల..........................రాజ్యానికి రాజధానిగా వుండెను.

(కాంబోజ, మగధ, గాంధార, పంజాబ్)

ఖ) డేరియస్..........................సంవత్సర పారశీక చక్రవర్తి అయ్యెను.

(క్రీపూ. 468, క్రీపూ. 522, క్రీపూ. 322, క్రీపూ. 427)

గ) అలెగ్జాండర్..........................సంవత్సరాల వయసులో సింహాసనంను అధిరోహించెను.

(17, 18, 19, 20)

**3. కింది దానికి ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి.**

క) ఫిలిప్ ఏ రాజ్యానికి రాజై యుండెను?

ఖ) అలెగ్జాండర్‌కు నిర్మించిన నగరం ఏది?

గ) అలెగ్జాండర్ విద్య నేర్పిన గురువు ఎవరు?

ఘ) అంబి ఏ దేశానికి రాజు?

ఙ) ఉత్తర భారతదేశంలో అందరికంటె శక్తిమంతమైన రాజెవరు?

చ) భారతీయులు పారశీకులు నుండి ఏ లిపిని నేర్చుకున్నారు?



## మి కోసం



అనేక దిగ్విజయ యాత్రలు చేసిన చక్రవర్తులు బొమ్మలను సంపాదించండి. వారిని గూర్చి వివరంగా వ్రాయండి.

8వ అధ్యాయం

# మౌర్య సామ్రాజ్య స్థాపన

మితాలి తన టేబుల్ పై ఒక రుపాయి, రెండు రూపాయిలు, ఐదురూపాయిలు, నాణేలతో పాటు ఐదురూపాయలు నోట్లు, పదిరూపాయలు నోట్లు ఉండడం చూసింది. వాళ్ళ నాన్నగారు గదిలోకి వచ్చి టేబుల్ పై వున్న రుపాయలను చూసి మితాలి ఈ డబ్బులు అలా పారవేశా వెందుకూ? అని అడిగారు. మితాలి నాన్నగారు ప్రతి నాణెం మీద, నోట్లు మీద మూడు సింహాల బొమ్మ వుంది. దాన్ని చుస్తున్నాను. ఈ బొమ్మ ఎక్కడ నుండి వచ్చింది? ఎందుకు వచ్చింది. ఇది అన్ని నాణెలు, నోట్లపై ఎందుకు ఉన్నది? మితాలి వాళ్ళ నాన్నగారు మూడు సింహాల విషయం ఏం చెప్పారో చూద్దాం రండి.



ప్రాచీన కాలంలో ఉత్తర భారత దేశంలో మగధ అనే శక్తిమంతమైన సామ్రాజ్యం వుండేది. ఈ సామ్రాజ్యం రెండు వేల సంవత్సరాలకు స్థిరంగా వుంది. మౌర్య వంశపు రాజులు పరిపాలించెడివారు. మౌర్య వంశ పరిపాలనకు ముందు నంద వంశపు రాజులు పరిపాలించారు. నంద వంశపూ రాజులు నిరంకుశంగా, దుర్మార్గంగా పరిపాలించెడివారు వారి దుష్ట పరిపాలనలో ప్రజలు అనేక కష్టాలు అనుభవించారు. దీని వల్ల నందవంశపు రాజులు ప్రజాభిమానాన్ని కోల్పోయారు. చాణక్యుడన బడు ఒక పెద్ద మేధావి. పండితుడు ఉండెవాడు. అతడు నంద వంశాన్ని నాశనం చేయుటకు ప్రతిజ్ఞ చేసేను. తన వంశం (ప్రతిజ్ఞ) ఫలించుటకై తగిన అవకాశం కోసం వేచివుండెను. సరిగా అదే సమయంలో అతడు చంద్రగుప్తుడనే ఒక యువకనితో కలిసాడు. చంద్రగుప్తుని చంద్రగుప్తుడు మౌర్య వంశపురాజు సహాయంతో నంద వంశ పతనం చేయవచ్చునని చాణక్యుడు భావించాడు. మగధపై దండయాత్రకు చంద్రగుప్తుడికి సిద్ధం చేశాడు. ఈ నాడు పంజాబ్ ప్రాంతంలోట దుర్థర్మ జాతికి చెందిన సైన్యం సహాయంతో నందవంశ రాజులను ఓడించి మగధను వశపరుచుకున్నాడు. మగధలో మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు.

ఒక పరిపాలకుడు ఏ కారణాల వల్ల ప్రజాభిమానాన్ని కోల్పోతాడో స్నేహితులతో ఆలోచించి రాయండి.

ఈ మౌర్య సామ్రాజ్య స్థాపన పరిపాలనకు సంబంధించిన విషయాలన్నీ మెగస్థానిస్ రాసిన ఇండికా అనే గ్రంధంలో వివరించాడు. అదే విధంగా చాణక్యుడు రాసిన అర్థశాస్త్రం అశోకుని శిలాశాసనాలను కూడా వాటి గురించి తెలియజేస్తుంది.

## చంద్ర గుప్త మౌర్యుడు

చంద్ర గుప్త మౌర్యుడు నంద రాజైన ధననందుని ఓడించి మగధలో మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు అదే సమయంలో అలెగ్జాండర్ సేనాధిపతి అయిన సేసెల్యుకస్ నికేతర్ భారతదేశంలో గ్రీక్ ఆక్రమిత ప్రాంతం పాలిస్తుండేవాడు. చంద్రగుప్తుడు సెల్యుకస్‌తో యుద్ధంచేసి అతన్ని ఓడించెను. యుద్ధంలో ఓడిన సెల్యుకస్ చంద్రగుప్తునితో సంది చేసుకొనెను.

సంధి నియమంప్రకారం గ్రీకువారు
ఆక్రమించుకున్న ఆఫ్గనిస్థాన్ (కాబూల్) కాందహార్, హెరాత్ ) బెలూచిస్థాన్ మొదలైన భారతదేశంలోని వాయవ్య ప్రాంతంలో చంద్రగుప్తుని పశ్చిమ భారదేశంలోని గుజరాతు నందు అంతర్గతమైయున్న సౌరాష్ట్రం వరకు మొత్తం అన్ని ప్రాంతాలను మౌర్య సామ్రాజ్యంలో విలీనం చేసెను.

చంద్రగుప్త కాలంలో మౌర్య సామ్రాజ్యం వాయువ్యమున పారశీకం వరకు, తూర్పున బీహార్, పశ్చిమాన సౌరాష్ట్రం, దక్షిణమున కర్ణాటక వరకు వ్యాపించియుండెను. ఇతని సామ్రాజ్యాంలో పాటలీపుత్రం రాజధానిగా వుండెను. అతడు 25 సంవత్సరాలు రాజ్యపాలన చేశాడు క్రీపూ 298 వ సం॥లో అతడు మరణించాడు.

## చాణక్యుడు



చంద్రగుప్త మౌర్యుడు తన ముఖ్య సలహా దారునిగా చాణక్యుని నియమించాడు. చాంణక్యునికి కౌటిల్యుడు అనే మరొక పేరు కూడా కలదు. కౌటిల్యుడు. అర్థశాస్త్రం అనే ఒక గ్రంథాన్ని రాశాడు. మౌర్యవంశలో పరిపాలన విధానం, రాజకీయ విధానం, సామాజిక, ఆర్థిక వ్యవస్థలు గూడి ఇందులో వర్ణించబడి వున్నాయి.

## మెగాస్థినిస్ -


గ్రీక్ రాజైన సెల్యుకస్ నికెతర్ ఆదేశానుసారం గ్రీక్ రాజదూతగా మెగస్థానిస్ చంద్రగుప్త ఆస్థానంనకు వచ్చాడు. అతడు మౌర్యుల ఆస్థానంలో ఐదు సంవత్సరాలు వున్నాడు. ఇచ్చట ఉన్న సమయంలో అతడు ఇండికా అనే గ్రంథాన్ని రాశాడు. అందులో మౌర్యుల రాజకీయ రాజభవనాలు, వాటిలో పాటలిపుత్ర నగరం గూర్చి వర్ణించాడు.

## బిందుసారుడు -

చంద్రగుప్తుని తరువాత అతని కుమారుడు బిందుసారుడు సింహాసనం అధిరోహించాడు. ఇతడు గొప్ప పరాక్రమవంతుడున తండ్రి. తండ్రి నిర్మించిన విశాల సామ్రాజ్యాన్ని బాధ్యతగా పాలించాడు. గ్రీక్‌లు ఇతనికి అమిత్రఘాత అనే బిరుడు ఇచ్చారు. ఇతడు తన పాలనాకాలంలో 16 మంది రాజులను ఓడించిడు. వారి రాజ్యాలను మౌర్య సామ్రాజ్యంలో కలిపాడు.

## అశోకుడు -

క్రీపూ 273 లో బిందుసారుని తరువాత అశోకుడుమౌర్య చక్రవర్తి అయ్యాడు. అశోకుడు చిన్ననాటి నుండి నిర్భికుడు, గొప్ప సాహసవంతుడు. అతని క్రూరత్వమునకు, భయంకరమైన పాలనకు అతని చండాశికుడు అందురు. బిందుసారుని పరిపాలనా కాలంలో తక్షశిల తిరుగుబాటులు వచ్చాయి. అశోకుడు తిరుగుబాటులను అణిచివేయుటువల్ల తక్షశిల, ఉజయని అందు ప్రాంతీయ పాలనా ధికారిగా అతడు నియమించబడ్డాడు. బిందుసారుని మరణం తరువాత అశోకుడు మగధ సామ్రాజ్యానికి చక్రవర్తి అయ్యాడు. కాని అతని పట్టాభిషేకం మాత్రం నాలుగు సంవత్సరాలు తరువాత అయింది.



## కళింగ యుద్ధం -



సువర్ణరేఖ నది మొదలుకొని గోదావరి నది వరకు విశాలమైన సముద్రతీర ప్రాంతం కళింగ రాజ్యం నందు అంతర్భాగమై యుండెను. ఇది ప్రాచీన భారతదేశంలో ఒక శక్తివంతమైన రాజ్యంగా వుండేది. ఒక శక్తివంతమైన స్వతంత్ర రాజ్యం వుండుటవలన అశోకుడు సహించుక లేక పోయాడు. ఈ కళింగ రాజ్యం అత్యంత సిరిసంపదలు, ఐశ్వర్యంతో నిండియుండెను. వర్తక వ్యాపారులకు కేంద్రబిందువుగా వుండేది. క్రీపూ. 262 లో అశోకుడు కళింగపై దండెత్తి వచ్చాడు. అనేక మంది అభిప్రాయలను బట్టి చూడగా భువనేశ్వర్ సమీపంలో గల దయానది తీరమందలి ధవుళి పర్వతం సమీపంలో అశోకుని సైన్యాన్ని ఎదిరించింది. ఈ యుద్ధంలో ఒక లక్షమంది చనిపోయారు లక్షన్నర మంది బందీలయ్యారు యుద్ధం వల్ల సంభవించిన మరణాలు, రక్తపాతం, క్షతగ్రస్తులు, క్షతగ్రాతులు అయిన సైనికుల ఆర్తనాదాలు అశోకుని మనసుని కరిగించాయి. అతడు మిక్కిలి కలతచెందాడు అతడి మనసు మారిపోయింది అచ్చట అతడు అయుధాలను విడిచి పెట్టి జీవితంలో మరెన్నడూ యుద్ధం చేయరాదని నిర్ణయం తీసుకున్నాడు.

ఈ నాడు భువనేశ్వర్ సమీపంలో గల అశోకుని కీర్తి చిహ్నమైన దవుళ స్థూపం గూర్చి స్నేహితులతో ఆలోచించి రాయండి.

## అశోకుడు బౌద్ధమతం స్వీకరించుట - ప్రచారం చేయుట -

కళింగ యుద్ధం అశోకుని జీవన విధానాన్ని పూర్తిగా మార్చివేసింది కళింగ యుద్ధంలో సంభవించిన రక్తపాతాలకు అశోకుని చండశాసనుడు నుండి ధర్మశాసనుడుగా మార్చి వేసింది. ఈ యుద్ధం తరువాత అశోకుడు బౌద్ధమతం స్వీకీరించాడు ఈ మతం యొక్క అభివృద్ధి, ప్రచారానికి స్వయంగా అన్ని చర్యలు తీసుకున్నాడు.

మతప్రచారానికై అశోకుడు స్వయంగా లుంబినీ, సారనాథ్, కుశీనగర్ మొదలైన ప్రదేశాలలో యాత్రలు చేశాడు. అతని ఈ యాత్రలను ధర్మయాత్రలు అంటారు.

### శిలాశాసనాలు -

బౌద్ధమత వ్యాప్తికై అశోకుడు తన సామ్రాజ్యంలో అనేక దేవాలయాలు, స్తంభాలు, స్థూపాలు విహారాలు నిర్మించాడు. భువనేశ్వరంలో ధవుళి పర్వతం పై అతని శిలాసాసనం ఒకటి వున్నది. అతని మరొక శిలాశాసనం గంజాం జిల్లాలోని జవుగడ నందు వున్నది. ఇవి కూడా తన దమ్మ నీతిని సూచిస్తాయి దమ్మ అన్నది ఎదో ఒక మతాన్ని తెలియజేసేది కాదు అశోకుడు తన శాసనాలలో సామాన్య ప్రజలు తమ కర్తవ్యాల పట్ల చైతన్యులగుడకై నీతి నియమాలను రాయించడమయ్యింది. ఆ నియామాలు (1) జీవహింస చేయరాదు, (2) జీవుల యడల అహిసాభావాన్ని కలిగి వుండాలి, (3) తల్లిదండ్రులు పెద్ద వారి ఆదేశాలాను పాటించాలి, (4) పెద్దలను గౌరవించాలి, (5) బంధుజనులు, ఆత్మీయులు, బ్రాహ్మణులు, వృద్ధులు, ఆపదలో ఉన్నవారి యెడల మంచితనం, గౌరవం కలిగియుండుట, (6) సేవకులు, వారియడలు దయ కలిగి వుండుట, (7) సత్యం పలుకుట, (8) కనీస పొదుపు పాటించుట మొదలైనవి ప్రేమ, స్నేహం ద్వారా హృదయాలను జయించివచ్చును. అందులో ప్రజలంతా పరస్పరం సోదరభావం కలిగియుండుట అవసరం.

### ధర్మమహామాత్ర -

అశోకుడు ధర్మమహామాత్ర పేరున ఉద్యోగులను నియమించెను. ఈ ధర్మ మహామంత్రాలు సామ్రాజ్యమంతటా తిరుగుతూ ప్రజలకు తాను ప్రతిపాదించిన ధమ్మ (ధర్మం) నీతిని వివరించెడివారు. బౌద్ధమతం యడల ప్రజలను ఆకర్షించుకొనుటకై ధమ్మ నీతిని భోధించెడివారు. అంతేకాదు అశోకుడు రాజుక ప్రాదేశిక యుక్త అనే పేర్లతో ఉద్యోగులలో నియమించెడివారు. వీరు ప్రజల యడల శ్రద్ధ చూపుటతో పాటు వారిశ్రేయస్సు కొరకు పని చేసేడివారు.

### ప్రజలుకొర కార్యక్రమాలు -

ప్రజా సంక్షేమం కోసం అశోకుడు ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహించాడు. ప్రజలు రాకపోకలు చేయుటకై రహదారులను నిర్మించాడు బాటసారులు సౌకర్యం కొరకు రహదారులకు రెండు ప్రక్కలందు చెట్లు నాటించాడు. ప్రజలు ఆరోగ్యం, త్రాగు నీటిని అందజేయటకై అనేక నూతులను తవ్వించాడు. బాటసారులు విశ్రాంతి తీసుకొనుటకై సత్రము నిర్మించాడు. మనుష్యులకు, పశు వులకు చికిత్సలు చేయుటకై ఆసుపత్రులు నెలకొల్పాడు.

అశోకుని శిలాసాసనాలు, స్తంబాల పై గల రాతలను బట్టి అతని రాజ్యం ఏ విధంగా ఉండేదని మీరు భావిస్తున్నారో రాయండి.

**భారతదేశానికి వెలుపల ఉన్న దేశాలతో సంబంధాలు -**

మౌర్య చక్రవర్తులకు భారతదేశానికి వెలుపల వున్న దేశాలతో కూడా సంబంధాలు వుండేవి. పశ్చిమ అసియాలో ప్రజల మధ్య సోధరభావం, అహింస, శాంతి మొదలైన మానవిమ వివాదాలకు దూరాలు ఏర్పడ్డాయి. అశోకుడు తన కుమారుడిని, కుమార్తను సింహాళీ దేశానికి పంపించి అక్కడ బౌద్ధమతంను ప్రచారం చేయుటతో పాటు సోదర భివం నెలకొల్పోడు. అదే విధంగా బ్రహ్మదేశంనకు శోణ, ఉభర అనే ఇద్దరు బౌద్ధ బిక్షువులను పంపించెను.





**అశోక స్తంభం -**

అశోకుడు కళలు, శిల్పాలకు పోషకుడుగా ఉండేవాడు. అతడు అనేక ప్రాసాదాలను, స్థూపలను స్తంభాలను బౌద్ధ విహారాలను నిర్మించాడు. వాటిలో సారనాథ సంధుగల స్తంభం ప్రధానమైనది. ఈ స్తంభం యొక్క శీర్షమందు నాలుగు సింహాలు గలవు ఈ నాలుగు సింహాలు నాలుగు దిక్కులను ముఖం పెట్టి వుంటాయి. భారత ప్రభుత్వం అశోక స్తంభం పై గల ఈ సింహాలను జాతీయ చిహ్నంగా ప్రకటించింది. ఈ చిహ్నం మధ్యలో గల చక్రాన్ని జాతీయ పతాకంలో ఉంచడమయ్యింది. ఈ సింహాల చిహ్నం భారతదేశంలోని నాణెలు, నోట్లుపై ముద్రిస్తున్నారు ఈ స్తంభం యొక్క ఎత్తు 2.15 మీటర్లు ఈ అశోక స్తంభంలో నాలుగు సింహాలు, ఒక గుర్రం, గుర్తు కలవు దినిలో 24 రేకులు ఉన్నాయి.

మన జాతీయ పతాకం బొమ్మను గీసి తగిన రంగులు వేయండి.

## అభ్యాసం

**1. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

క) చంద్రగుప్త మౌర్యుడు నంద వంశాన్ని నాశనం చేసి మగధ సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించాడో రాయండి?

ఖ) సెల్యూకస్ నికటలో ఎవరు? చంద్రగుప్తునితో అతని యుద్ధం ఎట్టి ఫలితాలు ఇచ్చింది ?

గ) చాణక్యుడు రాసిన అర్థశాస్త్రం లో దేనిని గూర్చి చెప్పబడియున్నది?

ఘ) మెగస్థనీస్ ఎవరు? అతని రాతలందు ఏమున్నది?

ఙ) కళింగ యుద్ధానికి గల కారణాలను ఫలితాలను రాయండి?

చ)కళింగ యుద్ధంగ అశోకుని మనసును ఎట్లా మార్చగలిగింది?

ఛ)అశోకుని ధమ్మ నీతి ఏమిటి?

జ) అశోకుడు ఏ మతాన్ని స్వీకరించాడు. దాని ప్రచారానికై ఏ ఏ చర్యలు తీసుకున్నాడు?

## 2. కింది దానిని గూర్చి క్లుప్తంగా రాయండి.

అశోకుని శిలాశాసనాలు అశోక స్తంభం, ధర్మమహామాత్ర

## 3. క్రింది ప్రశ్నలకు రెండేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

క) చంద్రగుప్తుడు ఎవరితో ఒక గొప్ప సైన్యవాహినిని ఏర్పరచాడు?

ఖ) అశోకుడు కళింగపై దండెత్తుటకు గల కారణాలు రెండు రాయండి.

గ) బిందుసారుడు తక్షశిలలోని కలహాలను అణిచివేయుటకై ఎవరిని పంపించెను?

ఘ) చంద్రగుప్త మౌర్యుని సామ్రాజ్యం ఎక్కడనుండి ఎక్కడవరకు వ్యాపించి వుండెను?

## 4. క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో సమాధానం రాయండి.

క) బౌద్ధమత వ్యాప్తికై అశోకుడు తన కొడుకు, కుమారులను ఎచ్చటికి పంపించెను?

ఖ) అశోకుడు తన స్వభావం వల్ల ఏ పేరు కలిగి వుండేవారు?

గ) కళింగ యుద్ధం ఎప్పుడు జరిగింది?

ఘ) చంద్రగుప్తుడు ఎవరిని ఓడించి మగధ సామ్రాజ్యం స్థాపించెను?

## 5. కింది వాక్యాలలో తప్పులు వున్నచో సరిదిద్ది రాయండి.

క) గ్రీక్ వీరుడైన అలెగ్జాండర్ సైన్యాధిపతిగా మొగస్థనీస్ వుండెను.

ఖ)చంద్రగుప్తుడు చాణక్యున్ని సైన్యాధిపతిగా నియమించెను.

గ) అశోకుడు ధర్మ మహామాత్ర లను యుద్ధాలలో వినియోగించుకొనెడివాడు.

ఘ) అశోక స్తంభంలో నాలుగు పులుల బొమ్మలు గలవు.

**6. బ్రాకెట్లలోని పదాలలో సరైన పదాన్ని ఎంచి ఖాళీలను పూర్తి చేయండి.**

క) మగధలో నందవంశాన్ని నాశనం చేయుటకై..........................శపథం చేసెను.

(చంద్రగుప్తుడు, అశోకుడు, చాణక్యుడు, సెల్యూకస్‌నికతెన్)

ఖ) మెగస్థానిస్ గ్రీక్ యొక్క..........................

(రాజదూత, రాజు, సేనాపతి, మతప్రవక్త)

గ) అశోకుడు కళింగ యుద్ధంలో..........................మందిని బంధించెను.

(యాభైవేలు, ఒకలక్ష, లక్షన్నర, రెండు లక్షలు)

ఘ) సత్యానికి గుర్తు అయిన ధర్మచక్రంలో..........................రేకులు గలవు.

(12, 24, 20, 21)

**7. కింది పదాలను జతచేసి రాయండి.**

| క స్తంభం | ఖ స్తంభం |
|---|---|
| ఇండికా | చంద్రగుప్తుడు |
| ధమ్మ | మెగస్థనిస్ |
| కౌటిల్యుడు | చాణక్యుడు |
| | అశోకుడు |



## మీ కోసం



ఒడిషా మేపును చూసి అందులో కళింగ యుద్ధం జరిగిన ప్రాంతాన్ని గుర్తించండి.

9వఅధ్యాయం

# క్రీపూ. 200 నుండి క్రీశ. 300 మధ్య భారదేశం

ఆరోజు ఆదివారం బబుల్ ఉదయాన్నే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకొని టిఫిన్ తిన్నాడు. పత్రికల అబ్బాయి న్యూస్ పేపరుతో పాటు వార్తాపత్రిక కొన్నాడు. అందులో మౌర్య చక్రవర్తికి సంబంధించిన చక్కని కథ ఒకటి వుంది. ఆకథను చదివిన తరువాత అశోకుడు గొప్ప చక్రవర్తి అని, మంచి పరిపాలకుడని బబుల్ తెలుసుకున్నాడు. దానికి తోడు అశోకుని మరణం తరువాత బలహీనమైన అతని వారసులు అతని విశాల సామ్రాజ్యాని కాపాడుకోలేకపోయారని తెలుసుకొనిఅశోకుని తరువాత భారతదేశ పరిస్థితి ఏమయ్యింది అనే ప్రశ్న అతని మనసులోనికి ఏర్పడింది. ఈ ప్రశ్నకు జవాబుకై మరుసటి రోజు బడిలో చరిత్ర పుస్తకాన్ని చదివి తనకు కావలసిన జబాబు పొందగలిగాడు.



భారతదేశంలో క్రీపూ 200 లో మౌర్య సామ్రాజ్యం వంటి పెద్ద సామ్రాజ్యం ఏర్పడినప్పటికి ఈ సమయంలో మధ్య ఆసియా, భారతదేశం మధ్య అనేక విధాలైన సంబంధాలు ఏర్పడ్డాయి మౌర్య పాలన తరువాత తుర్పు, మధ్య, దక్షిణ, భారతదేశంలో శృంగ, కాణ్వ శాతవాహిన వంటి వంశాలకు చెందిన రాజులు పరిపాలన చేస్తుండగా పశ్చిమ భారతదేశం మధ్య ఆసియాలందు మరికొంతమంది పాలకులు పరిపాలన చేస్తుండేవారు.

### భారతీయ గ్రీకుల పరిపాలన -

క్రీపూ. రెండవ శతాబ్దంలో పశ్చిమ భారతదేశంపై ఒకటి కంటె అధిక విదేశీయులు దండయాత్ర చేశారు. వీరిలో ఆఫ్గనిస్తాన్ ఉత్తర భాగంలో ఆముదరియా నదికి దక్షిణయందు గల వ్యాక్ట్రియా రాజ్యం పరిపాలిస్తున్న గ్రీక్‌లు మొదటి హిందుకుశ్ పర్వతాన్ని దాటి వచ్చారు ఈ ఆక్రమదారులు వేరు వేరు సమయంలలో వచ్చారు వీరిలో కొంతమంది అక్కడ పరిపాలన చేయగా మరికొంతమంది వారి రాజ ప్రతినిధులను నియమంచారు.

శోకు జతికి చెందిన ప్రజల అధిక బత్తిడి వల్ల ఈ ప్రాంతాలను పాలకులు తరువాత కాలంలో పరిపాలన చేయలేకపోయారు. ఈ సమయంలో చైనాలో పెద్ద గోడ నిర్మాణం జరుగుట వల్ల శోకులు చైనా దిశగా వెళ్లలేకపోయారు. దిని ఫలితంగా వీరు ఇరుగు పొరుగున ఉన్న గ్రీక్, పల్లవ రాజ్యాలపై దృష్టీ పెట్టారు. శకుల వత్తిడి వల్ల నాక్ట్రియాలోని గ్రీక్ పాలకులు భారతదేశం దిశగా సాగారు.

గ్రీక్‌లు ఏ దిక్కులో భారత దేశంలోనికి ప్రవేశించారో, మేపును చూసి నిర్ణయించండి.

గ్రీక్‌లకు ఈ కాలంలో పరిపాలన చేస్తున్న బలహీనులైన అశోకుల వారసులు ఎదిరించలేక పోయారు. ఫలితంగా బ్యాక్ట్రియాలో పరిపాలన చేస్తూ గ్రీక్‌లు మొదటి భారదేశ వాయువ్య ప్రాంతాన్ని అక్రమించుకొని, ఆ తరువాత అయోధ్య, పాటలీపుత్రం వరకు చొచ్చుకు వచ్చారు. కాని గ్రీక్‌లు సంపూర్ణముగా కావధానంగా భారతదేశంలో రాజ్యము నెలకొల్ప లేకపోయారు.

గ్రీక్ పాలకులలో మెనెండల్ (క్రీపూ. 165 - 145) ప్రముఖుడు కొంతమంది అతన్ని మిలిందె అందురు. అతడు తన రాజధాన్ని శాకల (ప్రస్తుతం పంజాబ్‌లోని సియాల్‌కోట్) నందు స్థాపించాడు. మెనెండల్ బౌద్ధగురువైన నాగార్జున నుండి బౌద్ధమత దీక్ష తీసుకున్నాడు. బౌద్ధ మతానికి సంబంధించి అతడు అనేక ప్రశ్నలను నాగార్జునుడి అడిగి తెలుసుకోవాలనుకున్నాడు నాగార్జునుడు చెప్పిన సమాధానాలు మిలిందపనహ అనే గ్రంథంలో రాయబడి వున్నాయి.

భారతీయ గ్రీక్‌లు భారతదేశంలో అనేక నాణేలను వాడుకలోనికి తెచ్చారు. తరువాత శతబ్దాలలో ఇతర రాజులు కూడా నాణేలను వాడుకలోనికి తెచ్చారు అవికాకుండా భారతదేశంలో వీరు బౌద్ధ శిల్పకళలకు పోషకులుగా వుండేవారు. దీనివల్ల ఒక కొత్త శిల్పకళ ఏర్పడింది దీన్ని గాంధార శిల్పకళ అంటారు.



భారతీయ గ్రీక్‌లు ప్రవేశపెట్టిన నాణెలు

భారతదేశంలో పరిపాలన చేసిన గ్రీక్‌లు క్రమంగా భారతీయ సంస్కృతి, మతంలను స్వీకరించారు. వీరి మధ్య పరస్పర సంబంధం పెరిగింది వైవాహిక సంబంధాలు పెట్టుకొని భారతీయ పేర్లు కూడా పెట్టుకున్నారు. దీని వల్ల వీరు కూడా భారతీయులుగా పరిగణింపబడ్డారు. వీరి పునాదులు కనుమరుగె పోయాయి.

బొమ్మలోని గ్రీక్ నాణేలను మనం వాడుతున్న నాణెలను మధ్య ఏ భేదాలు ఉన్నాయో పరిశీలించండి ఉంటే రాయండి.

## శకుల పరిపాలన -

భారతీయ గ్రీకల తరువాత వాయువ్య భాగంలో భారతదేశంలో శకులు పరిపాలన చేశారు. గ్రీక్‌ల కంటే శకులు భారతదేశంలో అధిక భాగమందు తమ రాజ్యాన్ని వ్యాపింపజేశారు. శకులు మంగోలియ జాతిలో ఒక శాఖకు చెందినవారు. వీరు మొదట సరదరియా నదికి పడమర భాగమందు వసతులు ఏర్పరచుకున్నారు. వీరిని యు-చి-జాతి వారు అక్కడ నుండి తరిమి వేయగా భారతదేశం దిశగా వచ్చారు. భారతీయ గ్రీక్ రాజ్యాన్ని వశపరచుకొని పరిపాలన చేయసాగారు. శకులు ఐదుభాగాలుగా విడిపోయి భారతదేశం, ఆఫ్గనిస్తాన్ లందు పరిపాలన చేశారు. ఈ భాగంలో మొదటి భాగం ఆఫ్గనిస్తాన్‌లోను రెండవ భాగం భారతదేశంలోని తక్షశీలకు రాజధానులను నిర్మిచుకున్నారు. మూడవ భాగం మథురలో వుండి రెండు వందల సంవత్సరాలు పరిపాలన చేశారు. నాల్గవ శాఖవారు భారతదేశంలో నివాసాలను ఏర్పరచుకొని క్రీ.శ. నాల్గవ శతాబ్ధం వరకు పరిపాలన చేశారు. ఐదవ భాగం దక్షిణవైపు పై భాగంలో పరిపాలన చేశారు.

భారతీయ రాజుల నుండి గాని, ప్రజలనుండి గాని శకులకు ఎటువంటి ప్రత్యేకతలు లేకుండెను కాని ప్రచారంలో వున్న కథలను బట్టి ఉజ్జయినికి చెందిన ఒక రాజు శకులను ఎదుర్కొని వారిని పారద్రోలుటకు సిద్ధమయ్యేను. అతడు క్రీపూ. 58 లో శకులను ఓడించి విక్రమాదిత్యుడిని బిరుదు పొందెను. అప్పుడు నుండి విక్రమాదిత్య నాడుకలోనికి వచ్చింది. అతని తరువాత అనేక మంది రాజులు విక్రమాదిత్య బిరుడుతో పరిపాలన చేసేవారు. ఈ ఆచారం క్రీశ. 1400 వరకు పశ్చిమ, దక్షిణ భారతదేశమందు ఆచరణలో వుండెను.


శకులు భారతదేశంలో వివిధ ప్రాంతాలను పరిశీలించినప్పటికీ కేవలం పశ్చిమ భారతదేశంలో వీరు నాలుగు శతబ్ధాల సుదీర్ఘకాలం పరిపాలన చేశారు. శాకరాజులలో రుద్రదామనుదు (క్రీశ 130-150) శ్రేష్టమైనవాడు. ఇతడు మాలవ, సౌరాష్ట్ర, గుజరాతు, ఉత్తర కోంకణ తప్పించి, నర్మదానదీలోయలో గల కొన్ని రాజ్యాలను వశపరచుకొనెను మౌర్యుల పాలనలో నీటి పారుదలకై తవ్వించి చాలా కాలం వరకు వినియోగం లేకుండా ఉండిపోయిన సుదర్శన సరస్సును మరమ్మత్తులు చేయించెను. దీనివల్ల మంచి పేరు సంపాదించుకొనెను.

పంటపొలాలకు నీటి పారుదల చేయు విధానాన్ని పరిశీలించి రాయండి.

రుద్రదామనుడు సంస్కృతాన్ని అధికంగా ఇష్టపడేవాడు ఈ భాషలో అతనికి లోతైన పాండిత్య పటిమ వుండేది. అతడు కవులను, పండితులను ఆదరించి గౌరవించేవాడు. అతనికి వ్యాకరణం, రాజకీయం, సంగీతం, వేదాంతం లందు కూడా అతనికి మంచి పరిజ్ఞానం ఉండేదని అతని కాలంలోని ఒక ప్రాచీన శిలాశాసనం నుండి తెలుస్తున్నది. భారతదేశంలో పరిపాలన చేస్తున్న శాతవాహనులు, లచ్ఛివి మొదలైన రాజకుటుంబాలతో ఇతడు వైవాహిక సంబంధాలు పెంచుకున్నాడు. శకులు భారతీయులు విధి విధానాలు, ఆచార, వ్యవహారాలను అలవర్చుకున్నారు. భారతీయ సంస్కృతిని గ్రహించి గ్రీక్‌ల వలే పూర్తిగా భారతీయులైపోయారు.

### కుషాన్ రాజ్యం -

క్రీస్తు పుట్టుకకు రెండు వందల సంవత్సరాల మధ్యలో పశ్చిమ ఆసియా భూభాగానికి వివిధ జాతుల వారు వచ్చారు. వీనిలో శకులు, పల్లవులు యు-చిలు ముఖ్యమైనవారు. ఈ జాతులకు చెందిన ప్రజలు వచ్చుట వల్ల పశ్చిమ ఆసియాలోని వివిధ ప్రాంతాలలో వారి ప్రభావం పెరిగింది. దీని వల్ల గ్రీక్‌లు ఆధిపత్యం తగ్గిపోయింది. ఈ జాతులలో యు-చి జాతి ఐదు జాతులుగా విడిపోయింది. వారిలో కుషాన్ లెగ ప్రసిద్ధమైనది.




కుషాన్ల ఉత్పత్తిని గూర్చిన విషయాలు చైనా భాషలో రాయబడివున్న ప్రాచీన గ్రంథాలలో ఉన్నాయి. దీన్ని అనుసరించి క్రీపూ. రెండవ శతాబ్దంలో చైనా దేశం పడమర భాగంలో యు-చి పేరు గల ఒక శక్తివంతమైన సంచార జాతి ఉండేది. హూణులు అనే మరొక శక్తివంతమైన సంచరజాతి దీనిని రాష్ట్రనుండి తరిమి వేసింది. యు-చి వారు పశ్చిమ ఆసియాకు వచ్చి అచ్చట నుండి శకులను తరిమి వేశారు బాక్ట్రియా లేక ఉత్తం ఆఫ్గనిస్తాన్‌ను వారు ఆక్రమించుకున్నారు. ఆ తరువాత వారు హింధూకుశ్ పర్వతాన్ని దాటి సింధునది దిగువ ప్రాంతాలలోను విస్తీర్ణమైన గాంగేయ ఉపవాహిక ప్రాంతంలోను తమ ఆధిపత్యాన్ని విస్తరించుకున్నారు.

కుషాన్ల సామ్రాజ్యం అమదరియా నుండి గాంగానది వరకు మధ్య ఆసియాలోని ఖోరాసన నుండి ఉత్తర ప్రదేశలోని వారణాసి వరకు వ్యాపించియుండెను. ఈ మధ్య ఆసియాలోని కొన్ని ప్రాంతాలు, ఆఫ్గనిస్థాన్‌లోని కొంత భాగం పాకిస్థాన్, ఉత్తర భారతదేశంలోని అధిక భాగం కుషాన్ సామ్రాజ్యంలో అంతర్భాగమై యుండెను.

మేపును గీసి అందులో కుషాన్ సామ్రాజ్యాన్ని గుర్తించండి.

కుషాన్లు భారత దేశంలో పరిపాలనా సాఫల్యతను పొందగలిగరు వారిలో మొదటి కాడ్‌ఫిసెస్, రెండవ కాడ్‌ఫిసెస్ ప్రముఖమైనవారు. ఈ ఇద్దరు రాజులు తమ రాజ్యంలో అనేక నాణెములను వాడుకలోనికి తెచ్చారు రెండవ కాడ్‌ఫిసెస్ బంగారు నాణెలను ప్రవేశపెట్టాడు ఇవి భారతదేశంలోని వాడుకలోనికి వచ్చిన మొదటి బంగారు నాంణేలు కొన్ని నాణేలపై ఈశ్వరుని బొమ్మ వుండుట వల్ల మీరు శివభక్తులై ఉంటారని భావిస్తున్నారు.


### కుషాన్ చక్రవర్తి కనిష్కుడు -

కుషాన్ రాజవంశంలో కనిష్కుడు మూడవ వాడు ఇతడు సర్వశ్రేష్ఠునిగా ప్రసిద్ధిటగాంచాడు. ఇతడు క్రీశ 78 లో సింహాసనంనికి ఎక్కెను ఈ సంవత్సరం నుండి శతాబ్ధి లెక్కలోనికి వచ్చింది.

### రాజ్య విస్తరణ -

కనిష్కుడు సింహాసనంనికి అధిరోహించినప్పటికి అతని రాజ్యం ఆఫ్గనిస్థాన్, సింధు ప్రదేశ్‌లో ఒక విశాల భాగం, పంజాబు, మరియు పార్థియాలోనూ మరియు బాకిమాలో కొన్ని ప్రాంతాలలో విస్తరించియుండెను. కనిష్కుడు ఖోటాన్, కాశ్మీరు, గంగా నదిలోయలో కొంత భాగం మాళవ మొదలైన వాటిని జయించి తన సామ్రాజ్యంలో కలుపుకొనెను అతని సామ్రాజ్యం పడమరన పారశీ నుండి తూర్పున పాటలీపుత్రం (బీహార్‌లో పాట్నా) వరకు వ్యాపించియుండెను. పురుషపురం (పాకిస్థాన్‌లో పెషావర్) అతని రాజధానిగా వుండెను.

అశ్వఘోషుని బోధనలకు ఆకర్షితుడై కనిష్కుడు బౌద్ధం స్వీకరించెను ఈ మత వ్యాప్తికి ప్రచారానికి అనేక కార్యక్రమాలు చేసెను అతడు అనేక స్థూపాలను, బౌద్ధ విహారాలను నిర్మించెను. అప్పటికీ బౌద్ధ మతం హీనయానం, మహాయానం అనే రెండు శాఖలుగా చీలిపోయి వుండెను. కనిష్కుడు



కుషాన్లు ప్రవేశపెట్టిన నాణెముల

మహాయాన బౌద్ధ మతానికి పోషకుడిగా ఉండెను. అతడు నాల్గవ బౌద్ధ సమ్మేళనాన్ని నిర్వహించెను. ఈ సమేశీనంలో బౌద్ధ పండితులు వద్ద బౌద్ధగ్రంథాలను పరిశీలించి వాటికి సరైన బ్యాక్యాలు చేశారు. ఈ వ్యాఖ్యాలు మహాబిషట్ పేరుతో ప్రచారమయ్యింది. బౌద్ధమత ప్రచారానికి, వ్యాప్తికై ఇతడు మధ్య ఆసియా చైనా దేశాంలకు ప్రచారకులను పంపించాడు. బౌద్ధమత ప్రచారానికి, వ్యాప్తికై ఇతడు వాడుకలోనికి తెచ్చాడు ఆ నాణెలపై వివిధ రకాల హిందు, గ్రీక్ దేవతల బొమ్మలు వుండుట వల్ల ఇతడు పరమత సహనం గలవాడని తెలుస్తున్నది.

కనిష్కుడు తన సామ్రాజ్యంలో వర్తక వ్యాపారాలు అభివృద్ధికై కృషి చేశాడు, చైన, రోమ్ దేశాలతో తన సామ్రాజ్యానికి వాణిజ్య సంబంధాలు వుండేవి. కనిష్కుడు బుద్ధుని అతని శిష్యుల యొక్క శరీర అవశేషాలను భద్రపరచుటుకై స్థూపాలు నిర్మించాడు. అతని ఆ స్థానంలో చరకుడు, అశ్వఘోషుడు, నాగర్జునుడు వంటి విద్యావేత్తలు వుండేవారు కనిష్కుని కాలంలో సంస్కృత భాషలో అనేక గ్రంథాలు రాయబడ్డాయి. అతని ప్రోత్సాహంలో గాంధార కళ అభివృద్ధి చెందింది. కనిష్కుని యొక్క తలలేని శరిరం విగ్రహం  మధురలో బయలుపడింది.

కనిష్కుడు 23 సంవత్సరాలు రాజ్య పరిపాలన చేశాడు. ఈ కాలంలో కుషాన్ల సామ్రాజ్యం అనేక రంగాలలో అభివృద్ధి చెందింది. అతని తరువాత అతని వారసులు బృహీనులగుట వల్ల కుషాన్ సామ్రాజ్యం పతనమై పోయింది.



తల లేని కనిష్కుని శరీరం

## దక్షిణ భారతదేశంలో శాతవాహన సామ్రాజ్యం -

నాణెలు, శిలాశాసనాలు, మత్స్య పురాణంల నుండి శాతవాహన సామ్రాజ్యం గూర్తి అనేక విషయాలు తెలుసుకోగలుగుతున్నాం. వీటిని బట్టి చూడగా క్రీపూ. ప్రథమ, ద్వితీయ, శతాబ్ధిలలో నర్మదా, తపతి, గోదావరి, కృష్ణ నదుల మధ్య ప్రాంతంలో శాతవాహన సామ్రాజ్యం ప్రతిష్ఠించ బడింది. ఈ సామ్రాజ్యం తూర్పున బంగాళఖాతం నుండి పడమరన అరేబియా సముద్రంలో వరకు వ్యాపించి వుండేది. ప్రతిష్ఠాపురం శాతవాహనుల సామ్రాజ్యనికి రాజధానిగా వుండేది. ప్రస్తుతం ఈ పట్టణం పట్టణం మహరాష్ట్రలోని పైథాన్ పేరుతో పిలువబడుతుంది.

పురాణాలలో శాతవాహనులను ఆంధ్రులుగా చెప్పబడివున్నది. పురాణాలను అనుసరించి శాతవాహన వంశానికి మూల పురుషుడు సిముకుడు. ఇతడు శృంగ-కాణ్వ పరిపాలనలను అంతమోదించి ఈ వంశ ప్రాధాన్యతలను ప్రతిష్ఠించాడు. అతని సోదరుడైన కృష్ణుడు ఈ వంశంలో తరువాత రాజయ్యాడు. అతని తరువాత ఈ వంశంలో మూడవ రాజు శాతకర్ణ మాళవను జయించి, విజయ చిహ్నంగా అశ్వమేధయాగం చేశాడు. కాని శకులరాజు శాతకర్ణ యుద్ధంలో ఓడించి, శాతవాహన సామ్రాజ్యంలో అనేక ప్రాంతాలను వశపరచుకున్నాడు. శాతకర్ణి మరణించిన తరువాత అతని భార్య తన ఇద్దరు చిన్నపిల్లల సరకుకునిగా కొంతకాలం శాతవాహన సామ్రాజ్యాన్ని పరిపాలిచెను.

**మీరు చూసిన ఏదైన యుజ్ఞం గూర్చి రాయండి.**

క్రీశ రెండవ శతాబ్దం మొదటిభాగంలో గౌరమీపుత్ర శాతకర్ణి లేక రెండవ శాతకర్ణి శాతవాహన వంశపు కీర్తిని ప్రతిష్ఠంను పంచెను. అతడు శకులు, యువలు, పార్థీవస్లను ఓడించెను శకులు వశపరచుకున్న ప్రాంతాలనస్త్రు తిరిగి స్వాధీనం చేసుకొనెను అతని  తరువాత వశిష్టపుత్ర ఫలమావి అతని తరువాత యజ్ఞ శ్రీశాతకర్ణి శాతవాహన వంశానికి పెంచారు.

యజ్ఞశ్రీశాతకర్ణి సమయంలో శాతవాహన సామ్రాజ్య పతనం ప్రారంభమయ్యింది. చివరకు శకులు, పల్లవులు కుషాన్ల దండయాత్రల ఫలితంగా శాతవాహన సామ్రాజ్యం అంతమైపోయింది.

### శాతవాహనుల పరిపాలనా పద్ధతులు -

రాజ్యంలో రాజే సర్వాధికారి. సామ్రాజ్యాన్ని కొన్ని ప్రదేశాలుగాను, ప్రదేశాన్ని కొన్ని జనపదాలుగాను విభజింపబడియుండెను.

పాలనా, సౌకర్యం కొరకు మన రాష్ట్రంలో ఏ విధంగా విభజించడమయ్యింది.

శాతవాహన సామ్రాజ్యానికి మధ్య ఆసియా, రోమ్ సామ్రాజ్యంతో వర్తక సంబంధాలు వుండేవి. దిగుమతుల కంటె ఎగుమతులు అధికంగా వుండేవి శాతవాహనులు బ్రహ్మణ మతస్థులు రాజులకు పరమిత సహనం కలదు. వర్తకులు బౌద్ధ గుహాలు, చైతన్యగృహాలు, స్థూపాలు నిర్మించారు. శాతవాహనులు శకులతో వివాహ సంబంధాలను కలియుండిరి. వీతురాజులో రోడ్లు మార్గాలను అభివృద్ధి చేశారు.

### ఖారవేలుడు -

క్రీపు మొదటి శతాబ్దంలో కళింగలో (ప్రస్తుతం ఒడిషా) ఒక రాజవంశం అవతరించింది. ఈ రాజవంశాన్ని మహామేఘ వాహన రాజవంశం అందురు. వీరి పూర్వ పురుషులు చేది వంశమువారని ప్రతీతి. ఈ వంశంలో శ్రేష్టమైన రాజు మహామేఘ వహనుడు ఐరఖారవేలుడు. అతడు కళింగను ఒక శక్తివంతమైన రాజ్యంగా తీర్చిదిద్దాడు. యావత్తు భారతదేశంలో కళింగ గౌరవం పెరిగింది. అతడు దిగ్విజయవీరుడు. ప్రజోపకార పరిపాలకుడు. కళలు, సంస్కృతం యడల గాఢమైన అనురాగం కలవాడు. అతడు జైనమతమును స్వీకరించెను. అయినప్పటికీ ఇతర మతాలను గౌరవించెను.

ఖారవేలుడు మహామేఘనాధ వాహన వంశంలో మూడవ రాజు. తండ్రి మరణం తరువాత అతడు పరిపాలనాభారాన్ని స్వీకరించాడు. అప్పటకీ అతని ముందు వయసు కేవలం 15 సంవత్సరాలు. భువనేశ్వరంలోని ఉదయగిరి కొండలలో గల ఏనుగు గుహలో ఇతని పదమూడు సంవత్సరాల పరిపాలనా వివరాలు చెక్కబడి ఉన్నాయి. వీటిని బట్టి చూడగా ఖారవేలుడు బాల్యంలోనే అనేక విద్యలందు పాండిత్యం సంపాదించియుండెను. వాటికి తోడు యుద్ధ విద్యలందు కూడా ప్రావీణ్యుడై యుండేను. అతడు క్రీపు 40 వ సంవత్సరంలో కళింగ సింహాసనమున అధిరోహించెను.

### ఖారవేలుని పాలనా కాలంలో వివిధ కార్యక్రమాలు -

ఖారవేలుని పాలనలో మొదటి సంవత్సరం తుఫానుకు పాడైపోయిన అతని రాజధాని కళింగ నగర తోరణము, ప్రహరిగోడలు మొదలైన వాటిని పునర్నిర్మించుటతోపాటు నగరం అందంగా ఉండుటకై శీతల జలాలతో నిండి యుండే చెరువులను తవ్వించాడు. ఉద్యానవనాలను పునరుద్ధరించాడు.

### ఖారవేలుని మౌత్రయాత్రలు -

ఖారవేలుడు పరిపాలన ప్రారంభించిన రెండవ సంవత్సరమే యాత్రను ప్రారంభించాడు. అతడు పడమరదిశగా క్రిష్ణానది వరకు తన యాత్రను సాగించి రాసిలుక మరియు భౌజక రాజ్యాలను జయించాడు. ఉత్తర భారతదేశంలో

మగధ రాజును ఓడించాడు యమనులకు మధుర వరకు తరిమికొట్టాడు. దక్షిణంలో పితుండను వశపరచుకొనుటుతోపాటు శక్తివంతమైన తమిళ రాష్ట్ర సంఘాన్ని ధ్వంశం చేశాడు మగధ రాజైన బృహస్పతి మిత్రను ఓడించి, పూర్వనందరాజులు కళింగ దండయాత్రలో తీసుకపోయిన కళింగ జైన విగ్రహాన్ని తిరిగి తెచ్చెను.

**ఖారవేలుని పరిపాలన -**

మౌర్య పరిపాలనలో అమలు జరిగిన కొన్ని రాజోద్యోగపదవులు ఖారవేలుని సమయంలో కూడా వాడుకలో వుండెను. మౌర్యపాలనలో మహాయాత్రకు ఆ నాడు మహాపద అనేవారు నగర అఖండను కమ్మ పేరు గల ఉన్నత రాజోద్యోగులు కార్యక్రమాలు విభాగాలు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఈ నాడు మన రాష్ట్రంలో నియమితులగువున్న ముఖ్య ఉద్యోగుల పేర్లను సంపాదించి ఒక జాబితాను తయారుచేయండి.

ఖాలవేలుడు గొప్ప పరిపాలకుడు ప్రజాక్షేమం కొరకు ధనాగారం నుండి అధిక ధనాన్ని ఖర్చు చేసేడివారు. అతడు అధిక ధనం ఖర్చు చేసి కళింగ నగరంలో దుర్గాలు, భవనాలు, ఉద్యానవనాలు, చెరువులను ఉన్నతంగా తీర్చి దిద్దాడు. నంద రాజులు తవ్వించిన కాలువను అతడు మరామత్తులు చేసి కళింగ నగరం వరకు పొడిగించాడు. భువనేశ్వరంకి సమీపంలో గల శిశుపాల గడ్డ వద్ద అతని రాజధాని కళింగ యుద్ధం నగరం వుండేదని ఊహిస్తున్నారు. అధికారానికి వచ్చిన తొమ్మిదో సంవత్సరం అతడు మహా విజయ భవనాన్ని నిర్మించాడు.

కాలువల ద్వారా ప్రజలకు జరిగే ఉపకారాలేవో రాయండి.

ఖారవేలుడు జైనమతాన్ని స్వీకరించాడు అతడు జైనమతాన్ని అవలబించునప్పటికీ ఇతర మతములయడల ఆదర భావం కలిగియుండేవారు. వివిధ ప్రాంతాల మతాలకు చెందిన మత పీఠాలను మరామత్తులు చేయంచి సంస్కరించారు. భువనేశ్వరంలోని ఉదయగిరి పర్వతంపై జైన సన్యాసులు కలని ఉండుటకై కొన్ని గుహాలలోను తవ్వించారు.

**దక్షిణ భారతదేశంలో సంఘమయుగం -**

దక్షిణ భారతదేశంలో తమిళ కవులు, పండితులు సమావేశంలో ఏకమై అనేక శ్రేష్టమైన రచనలు చేసిన సమయానికి సంఘమ యుగం అందురు. ఈ కవులు పాండ్య, చోళ, చేర రాజుల పోషణలో ప్రసిద్ధకవులు ఉండేవారు. తమిళకవులు మరియు పండితుల యొక్క సభకు సంగమ అనేడివారు. తమిలళీనాడులో మధురై నగరంలో ఇటువంటి మూడు సంగమలు స్థాపించబడ్డాయి.

**సంఘమ సాహిత్యం -**

సంఘమ యుగంలో సంఘన సాహిత్యం వికాసం చెందింది. వందలాది మంది మహాకవులు ద్వారా సంఘములో అనేక రచనలు జరిగాయి. వారిలో కొంతమంది స్త్రీలు కూడా వుండేవారు ఈ యుగంలో తొలోకపియమ్ ఒక తమిళ వ్యాకరణ గ్రంథ రచన కూడ జరిగింది. సాహిత్యంలో ఈ విశిష్టమైన కావ్యాలు ఎనిమిది భాగాలుగా విభజించారు.

మీ ప్రాంతానికి చెందిన గొప్ప కవులు వారి రచనలను గూర్చి తెలుసుకొని ఒక జాబితాను తయారు చేయండి.

సంఘమ యుగానికి తమిళ సాహిత్యంలో స్వర్ణయుగ మందురు. సంఘమ సాహిత్యం వల్ల తమిళ రాజ్యంలోని ప్రజల సంస్కృతి, ఆచారాలు, సాంప్రదాయలు, వ్యవహారాలు మొదలైన వాటికి సంబధించిన అనేక విషయాలను తెలుసుకున్నాం వీటిలో సామాజిక, ఆర్థిక స్థితులు వర్తక వ్యాపార వ్యవస్థలు శ్రేష్ఠమైనవి.

**సామాజిక స్థితి -**

సామాజిక బ్రాహ్మణుల కంటె జ్ఞానమతులకు అధిక స్థాన మియబడెను. వ్యవసాయ దారులను వలవార్లు అనెడివారు. సమాజంలో వేటగాల్లు, గొర్రెల పోషకులు, చెప్పులు, కుట్టేవారు మొదలైన వారు వుండేవారు స్త్రీలను కుటుంబం దీపంగా భావించెవారు ధనవంతులు ఇటుకలలో నిర్మించిన ఇంట్లోను, పేదవారు గుడిసలలోనూ నివసించేవారు.

**ఆర్థిక స్థితి - వాణిజ్య వ్యవస్థ -**

తమిళనాడులో భూములు సారవంతమైన మట్టి కలిగి యుండెను. వ్యవసాయంపై ఆర్థిక స్థితి ఆధారపడివుండేది వ్యవసాయంతో పాటు ప్రజలు పశుపోషణ, బట్టల నేత, చేపలు పట్టుట, వ్యాపారం చేయుట మొదలైనవాటి ద్వారా ఆదాయాన్ని పొందగలుగుచుండిరి. వస్తు మార్పిడి విధానం వుండేది. అనగా ఒక వస్తువు ఇచ్చి మరొక వస్తువును తెచ్చుకొనుట . తమిళలు సముద్రం దాటి వెళ్ళ వ్యాపారం చేసేడివారు. తెరచాప పడవలో నీటి మార్గంలో విదేశాలతో వర్తక వ్యాపారాలు చేసేడివారు. తమిళరాజ్యం నుండి విదేశాలకు మసాలా, మిరియాలు, పట్టు మొదలైన వాటిని పంపించెడివారు. విదేశాల నుండి వెండి, బంగారంలను తమిళ రాజ్యనికి దిగుమతి చేసుకొనేడివారు.

## అభ్యాసం

**1. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

క) బాక్ట్రియాను పరిపాలిస్తున్న గ్రీక్‌లు భారతదేశంపై ఎందుకు దండయాత్ర చేయవలసి వచ్చింది?

ఖ) శకులు భారతదేశంలో రాజ్యస్థాపన ఎలా చేయగలిగారు?

గ) కుషాన్లలో కనిష్కుడు గొప్ప చక్రవర్తి అనుటకు కారణాలేవి?

ఘ) శాతవాహనులు పరిపాలనా విధానం రాయండి?

ఙ) ఖారవేలుని దిగ్విజయ చక్రవర్తిగా, ఉత్తమ పరిపాలకునిగా ఎందుకు పేర్కొన్నారు?

చ) సంఘమ యుగంలో దక్షిణ భారతదేశంలో సామాజిక స్థితి ఎట్లుండెను?

**2. కింది వానికి క్లుప్తంగా రాయండి.**

క) మెనెండర్ (మిలింద)

ఖ) రుద్రదామనుడు

గ) యూ-చి

ఘ) రెండవ కాడ్ఫిసస్

ఙ) మహావిభాషా

చ) రెండవ శాతకర్ణి

**3. కింది ప్రశ్నలకు ఒకటి లేక రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

క) భారతీయ గ్రీక్ రాజైన మెనెండర్ రాజధాని శకుల యొక్క ప్రస్తుత పేరేమిటి?

ఖ) శకులు మొదటి ఎచ్చట నివసించి వుండేవారు?

గ) కుషాన్ సామ్రాజ్యంలో ఏయే ప్రాంతాలును అంతర్భాగమై యుండెను.

ఘ) కనిష్కుడు ఏ ఏ ప్రాంతాలను జయించి తన సామ్రాజ్యంలో కలుపుకొనెను.

ఙ) కుషాన్లు ఏ సంచార జాతికి చెందినవారు?

చ) శాతవాహన వంశ స్థాపకుడు (మూల పురుషుడు) ఎవరు?

ఛ) ఖారవేలుని రాజధాని ఎచ్చట వుండేదని భావిస్తున్నారు?

**4. ప్రతిప్రశ్న దిగువునిచ్చిన జవాబులలో సరైనదాన్ని ప్రక్కన (✓) గుర్తును చేర్చండి.**

క) క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దంలో భారతదేశం పై మొటమొదట ఎవర దండెత్తి వచ్చారు?

శకులు — కుషాన్లు

శాతవాహనులు — గ్రీకులు

ఖ) ఎవరు మంగోలియా మహాశాఖకు చెందిన వారు?

శకులు — కుషాన్లు

సుంగలు — శాతవాహనులు

గ) భారతదేశంలో బంగారు నాణేలను తొలిసారిగా ఎవరు ప్రవేశపెట్టారు?

రుద్ర దామనులు — కనిష్కుడు

మొదటి కడిఫిసస్ — రెండవ కడిఫిసెస్

ఘ) ఖారవేలుడు రాజైన తరువాత ఎన్నో సంవత్సరంలో మహా విజయ భవనం నిర్మించాడు.

ఏడవ — ఐదవ

నాల్గవ — తొమ్మితవ

ఙ) ఏ యుగాన్ని తమిళ సాహిత్యంలో స్వర్ణయుగం అంటారు?

గుప్తయుగం — వైదికయుగం

సంఘమయుగం — మౌర్యయుగం

చ) తమిళులు విదేశాల నుండి ఏమిటి దిగుమతి చేసుకొనేడివారు?

| | |
|---|---|
| బాంగారం | రాగి |
| కంచు | ఇత్తడి |

**5. శాతవాహన రాజులు పరిపాలించిన కాలాన్ని అనుసరించి క్రిందివాటిని వరుసలోరాయండి.**

| | |
|---|---|
| యజ్ఞశ్రీ శాతకర్ణి | సిముకుడు |
| గౌతమిపుత్ర శాతకర్ణి | కృష్ణుడు |
| వశిష్టపుత్ర పులమావి | |

**6. కింది పదాలను జతచేసి రాయండి.**

| | |
|---|---|
| క స్తంభం | ఖ స్తంభం |
| అరివర | బౌద్ధపండితుడు |
| ఆముదరియ | సంబారుడు |
| యూచి | రుద్రాదామనుడు |
| శకులు | నది |
| నాగార్జునుడు | పర్వతం |
| నగర అఖదంస | రాజోద్యోగి |
| | జ్ఞానులు |

**7. కింది వానిలో సరైన వాక్యాల ప్రక్కన (✓) గుర్తును, తప్పున వాక్యాల ప్రక్కన (×) ను చేర్చండి.**

క) చైనాలో పెద్ద గోడ నిర్మాణం తరువాత గ్రీక్‌లు చైనా పై దండయాత్ర చేయలేక పోయారు.

ఖ) రుద్రాదామనుడు బంగారు నాణెలను ప్రవేశ పెట్టెను.

గ) రెండవ కడసిసెస్ బాంగారు నాణెలను ప్రవేశ పెట్టెను.

ఘ) సంఘమ యుగంలో తోలకపియమౌ అనే తమిళ వ్యాకరణం రాయబడెను.

ఙ) తమిళ కవి పండిత సభను సంఘము అందురు.

చ) ఖారవేలుడు రాజోద్యోగులకై భువనేశ్వర్‌లోని ఉదయగిరించి పర్వతంలో గుహలు తవ్వించాడు.



## మీ కోసం



భారతదేశం మేపు గీసి అందులో కనిష్కుని సామ్రాజ్యాన్ని గుర్తించిన అతడు ఏ ఏ రాజ్యాలు జయించాడో వాటిని ప్రస్తుత వేధను గుర్తించండి.

# క్రీ.శ 300 నుండి 800 మధ్య భారతదేశం

ఒక రోజు అవినాశ్ మహారాజాధిరాజు అనే బిరుదును పుస్తకంలో చదివాడు. ఆ బిరుదును అర్థం ఏమిటి తెలుసుకోవాలనుకున్నాడు. వాళ్ళ మామగారిని అడిగాడు రాజులో అందరి కంటే శక్తివంతుడైన చక్రవర్తికి ఇటువంటి బిరుదుడు వుంటుందా. ప్రాచీన భారతదేశంలో గుప్తవంశపు రాజైన మొదటి చంద్రగుప్తుడు మాహారాజాది అనే బిరుదు కలిగి యుండెను. అని చెప్పారు. ఇప్పుడు మనం ఆ వంశపు రాజులు, వారి పరిపాలన గూర్చి తెలుసుకుందాం రండి.



కుషాన్ల పరిపాలన తరువాత భారతదేశంలో రాజకీయ అస్థిరత ఏర్పడింది. అది కొన్ని కొన్ని చిన్న చిన్న రాజ్యాలుగా విడిపోయింది. కాని గుప్తులు ఒక విశాలమైన, శక్తివంతమైన (సామ్రాజ్యాన్ని స్థాపించగలిగారు. ఆ వంశంలో మొదటి ఇద్దరు రాజులైన శ్రీగుప్తుడు ఘటక్త గుప్తుడు ఉండిరి. వీరి సామంతులు వారు మహారాజు బిరుదులను కలిగియుండిరి భారతదేశంలో గుప్తుల పరిపాలన క్రీ.శ. మూడవ శతాబ్ధం మధ్య భాగంలో ప్రారంబ మయ్యేను. గుప్తవంశంలో మూడవరోజు మొదటి చంద్రగుప్తుడు. అతడు క్రీ.శ మూడవ శతాబ్ధంలో పారిపాలించాడు ఇతడు అంతకు ముందున ఇద్దరి రాజులు వలే సామంతరాజు కాడు అతడు ఒక స్వతంత్ర రాజుగా పరిపాలన సాగించాడు. అందుకే అతని బిరుదు మహారాజాధి రాజు అయింది.

## మొదటి చంద్రగుప్తుడు (క్రీ.శ 320 - 335) -

చంద్రగుప్తుడు క్రీ.శ 320 లో సింహాసనాన్ని అధిరోహించాడని తెలుస్తున్నది. ఈ సంవత్సరం నుండి భారతదేశంలో గుప్తయుగం ప్రారంభమయ్యింది. ఇతడు లాచ్చివి వంశానికి చెందిన రాజకన్య కుమార దేవిని వివాహమాడెను. దీని వల్ల ఉత్తర భారతదేశంలో అతని ప్రభావం పెరిగింది అతని రాజ్యం బీహార్, బెంగాల్, ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో ఏర్పడింది. ఇతడు కూడా నాణేలను వాడుకలోనికి తెచ్చెను.


## సముద్ర గుప్తుడు (క్రీ.శ 335 - 380) -

మొదటి చంద్రగుప్తుని తరువాత అతని కుమారుడు సముద్ర గుప్తుడు సింహాసనానికి వచ్చాడు అలహాబాద్ స్తంభంలోని రాతలను బట్టి అతని కీర్తి ప్రతిష్టలు తెలియుచున్నవి. అతని తండ్రీ మంత్రి హారిసేనుడు వీటిని రాసెను. హరిసేనుడు ఈ స్తంభంపై రాతలలో సముద్ర గుప్తుని కీర్తిని పొందుటవల్ల ఈ స్తంభానికి కీర్తి స్తంభం అన్నారు.

భారతదేశం మేపులో అలహాబాద్ ఎక్కడుందో గుర్తించండి.

అశోకునికి సంబంధించిన విషయాలు కూడా ఈ స్తంభం పై గల రాతలలో వున్నాయి. భారతదేశంలోని వివిధ రాజులు, రాజ్యాలతో సముద్రగుప్తునికి గల సంబంధాలు కూడా ఇందులో పేర్కొనబడి వున్నాయి. అతని దిగ్విజయాలు కూడా దీనిలో వర్ణించబడి వున్నాయి.

గుప్త సామ్రాజ్యం




దండయాత్రలు -

ఉత్తర భారతదేశంలో సముద్ర గుప్తుడు తొమ్మిదిమంది రాజులను ఓడించి వారి రాజ్యాలన్నింటిని తన సామ్రాజ్యంలో కలిపివేసెను.

దక్షిణ దేశంపై దండయాత్రను సాగించి పన్నెండు మంది రాజులను ఓడించెను. కాని వారి రాజ్యాలు వారికి తిరిగి ఇచ్చి వేసెను ఓడిపోయిన రాజులు, సముద్రగుప్తుని సార్వభౌమాధికారాన్ని స్వీకరించెను. దీని వల్ల ఆ రాజ్యాలు గుప్తుల రాజకీయాధికారాన్ని లోబడి వుండెను గుప్త సామ్రాజ్యాన్ని సరిహద్దును తాకియున్న సమతట, దావక, కామరూప, నేపాల్ మొదలైన రాజ్యాలు రాజులు తమంతటతాముగా సముద్ర గుప్తుని సార్వభౌమాధికారాన్ని అంగీకరించారు. అదే విధంగా సరిహద్దు లోపల వున్న తొమ్మిది జనపదాల అధిపతులు కూడా సముద్రగుప్తుని సార్వభౌమాధికారాన్ని అంగీకరించారు వారు పన్నులు చెల్లిస్తూ, బహుమతులు అందజేస్తూ సముద్రగుప్తుని ఆదేశాలను పాటిస్తుండేవారు.

శకులు, కుషాన్లు, మురుండులు యొక్క ముఖ్యులు మరియు శ్రీలంక రాజైన మేఘవర్ణుడు సముద్రగుప్తునితో స్నేహపూర్వక సంధి చేసుకున్నాడు. దీని ఫలితంగా సముద్రగుప్తుని రాజ్యాధికారం భారతదేశంలో అధిక ప్రాంతాలకు వ్యాపించుటతోపాటు సింహళం (నేటి శ్రీలంక) వరకు వ్యాపించి వున్నది. ఈ విధంగా సముద్ర గుప్తుడు భారతదేశంలో విశాల సామ్రాజ్యాన్ని స్థాపించగలిగాడు. అశ్వమేధయాగాన్ని చేసి సార్వభౌముడు లేక సామ్రాట్టుగా ప్రసిద్ధిగాంచాడు.

ఇప్పుడు దక్షిణ భారతదేశంలో గల ప్రదేశాల పేర్లను రాయండి.



సముద్రగుప్తుడు కేవలం రాజ్యాలను జయించు వీరుడుకాదు. అతడు గొప్ప కవి అందుకే అతనికి కవిరాజ అనే బిరుదు కలదు. అతడు గొప్ప సంగీత ప్రియుడు. అతడు ప్రవేశపెట్టిన ఒక నాణెముపై ఒక ప్రక్కన వీణా వంటి ఒక వాద్యంను అతడు వాయించిన బొమ్మ కలదు అతడు గొప్ప దాత, చక్కని పరిపాలకుడు.

## రెండవ చంద్రగుప్తుడు (క్రీ.శ 380 - 415) -



సముద్రగుప్తుని తరువాత అతని కుమారుడు రెండవ చంద్రగుప్తుడు అయ్యాడు ఇతనికి విక్రమాదిత్యుడు అని బిరుదు కలదు దక్షిణాత్య మందుగల శక్తివంతమైన వాకటక రాజవంశంతో అతనికి వివాహ సంబంధం యుండెను. అతనికి కుమార్తె ప్రభావతి గుప్త, వాకాటక రాజు, కుమారుడైన రుద్రసేన వివాహమాడేను ఇతడు పడమర దిశగా దండయాత్ర చేసి మాళవా, సౌరాష్ట్ర రాజ్యాలను వశపరచుకొనెను. దీని ఫలితమున దేశ పడమర భాగముందు గల ఓడరేవులు గుప్తవంశమయ్యాయి ఇది వారి నాకా బలానికి సహకరించింది.

ఒడిశా తీరములోని ఓడరేవుల పేర్లను రాయండి. అవి ఏ సముద్రాన్ని తాకి వున్నాయి మేపులో గుర్తించండి.

చంద్రగుప్తుని ఆస్థానంలో అనేక మంది కవి పండితులు ఉండేవారు. అతని ఆస్థానంలో తొమ్మిది మంది గొప్ప ప్రసిద్ధిగాంచిన విద్వాంసులు ఉండేవారని భావిస్తున్నారు. వారు వరాహమిహిరుడు, అమరసింహుడు, కాళిదాసు, ఘటకర్పర, ధన్వయంత్ర, క్షపణకుడు, శంకుడు, వరరుచి, యేతాళభట్టు వీరు సంస్కృత భాషలో అనేక గ్రంథాలు రాశారు. ఇతని పాలనా కాలంలో జరిగిన మరొక విశిష్ట సంఘటన చైనా పర్యాటకుడైన పాహియాన్ భారత దేశానికి వచ్చుట.

## పాహియాన్ (పా-సియాం) భారత యాత్ర -

భారతదేశంలో పుట్టిన బౌద్ధ మతం క్రమంగా విదేశాలలో ప్రచారం చెందింది. చైనా, జపాన్, నేపాల్, శ్రీలంక మొదలైన దేశాలలో ఈ మతం వ్యాప్తి చెందింది. బౌద్ధ మతానికి సంబంధించి అధిక సమాచారాన్ని సంపాదించుటకై విదేశ పర్యాటకులు భారతదేశానికి వచ్చేవారు వారిలో పాహియాన్ (పా-యాం) ఒకడు.

పాహియాన్ భారతదేశానికి వచ్చినప్పటికి రెండవ చంద్రగుప్తుడు పరిపాలన చేస్తుండేవారు. పాహియాన్ భారతదేశంలో వివిధ ప్రాంతాలలో పర్యటించి ప్రజలు సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకొనుట, మతానికి సంబంధించిన విలువైన వివరాలను తనరాతలలో తెలియజేశాడు. కాని గుప్త చక్రవర్తి చంద్రగుప్తుని ఏమాత్రం ఎక్కడా పేర్కొన లేదు.

పాహియాన్ రచనల వల్ల భారతదేశానికి సంబంధించిన అనేక విషయాలను తెలుస్తున్నాయి. ఆ కాలంలో భారతీయులు ఆనందంగా జీవించెడివారు వారు వివిధ ప్రాంతాలకు సురక్షితంగా రాకపోకలు చేసెడివారు. ప్రజలు ఆర్థిక పరిస్థితులు ఉన్నతంగా వుండేవి. రాజులు అందరు మంచి పాలన చేయుచుండిరి మరణ శిక్షణ లేకుండెను. క్రూరమైన నేరం చేసిన వారికి, నేరాలు చేసిన వారికి అవయవ ఛేదన ఉండేది. దోషంపై ఆర్థిక శిక్షలు వుండేవి భారతదేశంలో అనేక ధర్మశాలలు వుండేవి. అని కూడా అతడు తన రచనలో పేర్కొన్నాడు. బౌద్ధ మతస్థులు, బ్రాహ్మణులు స్నేహంగా జీవించెడివారు. పర్యటన పూర్తి చేసుకొని అతడు నీటి మార్గంలో స్వదేశానికి చేరుకొనెను.

జపాన్ నుండి బౌద్ధ సన్యాసులు ఒడిషా వచ్చినచో ఏఏ ప్రాంతాలు పర్యటించాలను కుంటారో ఆలోచించి రాయండి.

క్రీ.పూ. ఆరవ శతాబ్దం ప్రారంభమైనప్పటికీ బౌద్ధమతం తరువాత కాలంలో భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వ్యాప్తి చెందుటతోపాటు శ్రీలంక, చైనా, జపాన్, మియాన్మార్ మొదలైన దేశాలలో ప్రచారం చెందింది. బ్రహ్మణ మతం తిరిగి పుంజుకున్నది. దీని వల్ల బౌద్ధ మతం క్షీణించసాగింది.

గుప్త రాజులు రెండువ వందల సంవత్సరాలకు పూర్వం పరిపాలన చేశారు. వారు బ్రహ్మణమతంను పోషించారు. చివరికాలం నాటికి కొద్దిమంది రాజులు బౌద్ధ మతాన్ని స్వీకరించారు. దీని ఫలితంగా బ్రహ్మణమతంకి

సంబంధించిన గ్రంథాలన్నీ సంస్కృత భాషలో రాయబడ్డాయి. పాహియాన్ రాతలను బట్టి చూడగా ఐదవ శతాబ్దం నాటికి మహాయాన బౌద్ధమతం ఉత్తర భాగంలో ప్రజాభిమాన వికాసం వల్ల బౌద్ధమతం అని పాహియాన్ తెలియజేసెను దక్షిణ భారతదేశం పల్లవులు గూడా బ్రహ్మణమతాన్ని పోషించారు. మహయాన భాషలో రాయబడ్డాయి. దీని వల్ల బౌద్ధ మతం, వైదిక లేక బ్రాహ్మణ మతం మధ్య భేదాలు తగ్గిపోయాయి. బుద్ధుడు విష్ణువు యొక్క ఒక అవతారంగా పరిగణింపబడ్డాయి చివరకు శంకరాచార్యులు ప్రచారం చేసిన అద్వైత్వ మత భావం బౌద్ధమతం పై అధికంగా పడింది. అతడు హిందూ మత రక్షణకై కృషి చేశాడు. సామాన్య ప్రజలు బౌద్ధ మతాన్ని హిందూ మతం నుండి వేరు చేసి చూడలేదు. హిందూ మత ప్రభావంతో బౌద్ధ మతం నందు తాంత్రికత చేరుట వల్ల వజ్రయానం అవిర్భవించింది.

ఈ కారణాలబట్టి వల్ల భారతదేశంలో బౌద్ధమతం క్షీణించిపోయింది.

### బ్రాహ్మణ మత పునరుత్థానం -

కింది కారణాల వల్ల బ్రాహ్మణ మతం పునరుత్థానం చెందింది గుప్తయుగంలో వైష్ణవమతం అధిక వ్యాప్తి చెందింది. కొంతమంది గుప్తరాజులు విష్ణువును ఆరాధించేవారు. దీని ప్రభావం వల్ల వైష్ణవమతం సమాజంలో ప్రచారమయ్యింది అంతేకాదు శివున్ని కూడా ప్రజలు పూజించెడివారు. గుప్తుల కాలంలలో 18 పురాణాల సంకలనం జరిగింది. ఈ పురాణాలలో విష్ణువు, శివుని మహిమలు అనేక విధాలుగా వర్ణించబడ్డాయి. గుప్తుల కాలంలో దేవాలయంలో విగ్రహును పూజించుట ఒక సాంప్రదాయకంగా మారింది. విగ్రహారాధనకై వివిధ ప్రాంతాలలో దేవాలయ నిర్మితాలు జరిగాయి గుప్తయుగంలో భగవంతుని యొక్క అవతార వాదం మరొక విశేషం. దుష్టులను సంహరించుటకై విష్ణువు వేరు వేరు అవతారాలుగా భూమిపై అవతరించినట్లు వర్ణించబడ్డాయి. ఇవి ప్రజలను ఎంతగానే ఆకర్షించాయి వారిలో విశ్వాసాన్ని పంచాయి.

దశావతారల పేర్లను రాయండి.

### సాహిత్యం - కళలు - శిల్పం - విజ్ఞాన వికాసం -

**సాహిత్యం -** గుప్తుల కాలంలో సంస్కృత సాహిత్యం అత్యంత ఉన్నత స్థితిలో వుండెను. మతసంబంధమైన సాహిత్యం, లౌకిక సామ్రాజ్యం రెండూ ఉన్నతంగా వుండెను. గుప్తుల కాలంలో గొప్ప కవి, నాట్యకారుడు, కాళిదాసు, అతడు నాటకాలు, కావ్యాలు, రచించెను. అతడు రాసిన ప్రసిద్ధ నాటకం అబిజ్ఞాన శాకుంతలం దీనికి తోడు అతడు

మాళవికాగ్నిమిత్రం విక్రమోర్వశీయం అనే నాటకాలను కూడా రచించెను. రఘువంశం, కుమార సంభవం మేఘదూతం అనే కావ్యాలను కూడా కాళిదాసు రచించెను. ఇవన్నీ సంస్కృత భాషలో రాయబడినవి.

కాళిదాసు వంటి మరికొంతమంది ప్రాచీన కవులు, నాటక రచయితల పేర్లను రాయండి.

శూద్రకుడు రాసిన మృచ్ఛకటికం ఒక సాంఘిక నాటకం విష్ణుశర్మ పంచతంత్ర అనే గ్రంథాన్ని రచించెను. గుప్తయుగానికి చెందిన అవకసింహుడు అమరకోశం రచించెను. వీరి యుగంలో రామాయణ, మహాభారత, పురాణగ్రంథాలు సంకలనాలు పూర్తి అయ్యాయి. మహాభారతంలో భోగవల్గిత ఒక మహోన్నతమైనది దీన్ని బట్టి చూడగా గుప్తుల యుగంలో సాహిత్యాబివృద్ధి అధికంగా జరిగిందని తెలుస్తున్నది.

### కళలు - శిల్పాలు -

గుప్తయుగంలో కళ్ళాలు, శిల్పం సంపూర్ణ వికాసం చెందెను. కళలలో వివిధ విభాగాలకు చెందిన శిల్పం, విగ్రహం చెక్కడం, చిత్రకళ మిక్కిలి ఉన్నతంలో వుండెను.

### శిల్పకళ -

ఈ సమయంలో అనేక బౌద్ధ చైతన్య గృహాలు, వింకరాలు, నిర్మించబడ్డాయి. రాళ్ళపై చెక్కిన శిల్పాలు అజాంతా గుహాలో కనిపిస్తాయి.

ఒడిషాలో ఎక్కడ బౌద్ధ విహారాలు వున్నాయో తెలుసుకొని రాయండి.



బ్రహ్మణమతం పునరుత్థానం వల్ల గుప్తయుగంలో దేవతలు మందిరాల నిర్మాణం జరిగింది. ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సి జిల్లాలోని దేవగఢ వద్ద గల దశావతార మందిరం మధ్యప్రదేశ నందలి జబల్‌పూర్ జిల్లాలో తిగివ్వా వద్దగల విష్ణు మందిరం, భూమరా నందు గల శివమందిరం, భివరగాం నందు ఇటుకలతో నిర్మించిన మందిరం మొదలైనవి గుప్తయుగంనకు చెందిన శిల్పకళకు నిదర్శనాలు.

### విగ్రహాలు చెక్కుట -

గుప్త యుగంలో విగ్రహ నిర్మాణాలు, ఉన్నతంగా వుండెను. గుప్తుల యుగంలో చక్కటి పనితనం కోమలంగా సహజంగా, సౌందర్యంగా, అలంకార, పూరితంగా, అధ్యాత్మిక్రిగా ఉండేవి. గుప్తయుగానికి చెందిన శ్రేష్ఠమైన కళాఖండాలు గలవు. మధుర సాధనరాదు గలవు. సారనాథలోని బుద్ధ విగ్రహం యొక్క వలపై చిత్రణం భారతీయ నిర్మాణ కళలో శ్రేష్ఠమైనది. మధ్యప్రదేశ్‌లోని ఉదయపూర్ నందు గల వరహా విగ్రహం, దేవగడలోని శేషసాయి

విష్ణు విగ్రహం అహిఛత్రలోని మట్టి విగ్రహాలు, కోహలోని ముఖలింగం మొదలైనవి గుప్తుల యుగంలో నిర్మాణ నైపుణ్యానికి కొన్ని ధర్మాలు గలవు.

మీ ఇంటికి సమీపంలో గల దేవాలయం గూర్చి రాయండి.

## చిత్రలేఖనం -

గుప్తయుగంలో చిత్రలేఖనం కూడా అభివృద్ధి చెందింది. మహారాష్ట్రలోని అజంతాగుహలలోని చిత్రాలు చిత్రలేఖనం ఉన్నతికి సజీవ నిదర్శనాలు అజంతా గుహలలోని చిత్రకళ యవత్తు ప్రపంచానికి తెలిసిన గొప్పకళా కృతులు.



## విజ్ఞానభివృద్ధి -

గుప్తయుగంలో కేవలం సాహిత్యం కళలు ఉన్నతి చెందలేదు. విగ్యాన నశరమందు కూడా వాలె ఉన్నతిని సాధించింది. గణిత రంగంలో దశాంశ పద్ధతి, సున్న వినియోగం మొదలైనవి గుప్తయుగపు గొప్పతనాలు. భారతియు అంకెలు రాసే పద్ధతి అరబ్బులకు ఎంతగానో ఆకర్షించింది. ఈ పద్ధతి ఐరోపాలో కూడా వాడుకరోనికి వచ్చింది. ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త ఆర్యభట్, ఆర్యబట్టియం అనే గ్రంథాన్ని రచించారు. అతడు గణితం, జ్యోతిర్విజ్ఞానం సందు మహా పండితుడు. గణితాన్ని ఒక ప్రత్యేక విషయ వస్తువుగా ఇతడు తీర్చి దిద్దెను. అతని అభిప్రాయాన్ని అనుసరించి భూమి ఒక ఒక గ్రహం. అది తన కక్ష్యన తిరుగుతుంది.

ఒడిశాలో ఒక గొప్ప జ్యోతిషశాస్త్రవేత్త గలడు అతని పేరు తెలుసుకొని అతని గూర్చి రాయండి.

గుప్తుల కాలంలో లోహ పరిశ్రమ కూడా మిక్కిలి లాభదాయకంగా వున్నది. ఈ యుగానికి చెందిన మానవులు శిల్పలు ఇనుము, కంచుతో మొదలైన విగ్రహాలు తయారు చేసేడివారు. ఢిల్లిలోని మెహరవులినందు గల ఇనుపస్తంభం గుప్తయుగ కీర్తిని ప్రపంచానికి చాటింది. మిక్కిలి ఆశ్చర్యమైన విషయం ఏమిటంటే ఈ స్తంభం ఇంత వరకు త్రుప్పు పట్టలేదు నలందాలో ఒక గొప్ప రాగి నిర్మిత బుద్ధ విగ్రహం బయలు పడింది. దీని రంగు ఈ నాటికి చెక్కు చెదర లేదు పై విషయాలను బట్టి చూడగా గుప్త యుగం భారత చరిత్రలో స్వర్ణయుగం అని చెప్పుకోవచ్చు.

## పల్లవ, చాలుక్య, వర్ధన వంశాలు యుయాంగ్‌జంగ్ భారత పర్యటన.

### పల్లవ వంశం -

పల్లవ వంశం ఒక ప్రాచీన రాజవంశం. పల్లవులు తమిళనాడులోని కంచి ప్రాంతాన్ని పరిపాలించారు. చాలుక్యులు ముందు వీరు దక్షిణ భారతదేశంలో ఒక శక్తివంతమైన రాజ్యాన్ని పరిపాలించారు. శాతవాహన వంశం పతనమైన తరువాత క్రీ.శ ఆరవ శతాబ్దం చివరనాటికి పల్లవ రాజ్యం ఏర్పడింది. ఈ సమయంలో మొదటి రాజైన సింధు విష్ణుడ శత్రువులను ఓడించి కృష్ణానది నుండి కావేరినది వరకు రాజ్య స్థాపన చేశాడు.

### మొదటి మహేంద్రవర్మ (క్రీ.శ 600-630)

పల్లవ వంశంలో మొదటి పరాక్రమశాలి అయిన రాజు మొదటి మహేంద్రవర్మ. అతని పరిపాలనా కాలంలో పల్లవులకు, చాలుక్యులకు మధ్య వైరం ప్రారంభమయ్యింది ఈ విరోధం ఒక వంద సంవత్సరాలకు పై బడి కొనసాగింది. చాలుక్య రాజైన రెండవ పులకేసిని, మహేంద్ర వర్మకి మధ్య యుద్ధం జరిగింది మహేంద్రవర్మ గొప్ప వీరుడకాస్త్ర కవి, సంగీత విద్వాంసుడు కూడా.

### మొదటి నరసింహ వర్మ (క్రీ.శ 630-668)

పల్లవ వంశంలో సర్వశ్రేష్టమైన రాజుగా మొదటి నరసింహవర్మ కీర్తిగాంచాడు. ఇతని కాలంలో పల్లవులు రాజకీయశక్తి ఉన్నత స్థానంలో వుండేది. ఇతడు చాలుక్య రాజైన రెండవ పులకేశిని యుద్ధంలో ఓడించి, చాలుక్యుల రాజధాని వాతాపిని వశపరచుకొనెను. దీని వల్ల అతనికి వాతాపికొండ అని పేరు వచ్చింది. దీని అర్థం వాతాపి విజయం. పులకేశి యుద్ధంలో ఓడిపోయి చనిపోయెను. ఇతడు చర చోళరాజులను కూడా ఓడించెను నరసింహ వర్మ శ్రీలంకకు వ్యతిరేకంగా నౌసన్య పంపించెను. తొమ్మిదో శతాబ్దంలో చివరి భాగంలో పల్లవ రాజ్య పతనం ప్రారంభమయ్యింది.

### సాంస్కృతిక వికాసం -

దక్షిణ భారతదేశంలో సాంస్కృతిక చరిత్రలో పల్లవులకు గొప్పస్థానం గలదు. ఆ సమయంలో సాస్కృతానికి ఉన్నత స్థానం ఇవ్వడమయ్యింది. వీరికి సంబంధించిన అనేక శిలాశాసనాలు సంస్కృతంలో రాయబడి వున్నాయి. భారవి, వుండి వంటి మహా పండితులు పల్లవులు ఆస్థానంలో వుండేవారు. భారవి, కిరాతార్జునియం, దశకుమారచరితం అనే గ్రంధాలు సంస్కృత భాషలో రాయబడెను. సంస్కృతికి, విద్యకు కంచి గొప్ప కేంద్రంగా వుండేది. మతం విషయంలో వైష్ణవప్రవక్తలు శైవప్రవక్తలు, ద్వారా మొదటి ప్రసారకేంద్రాలుగా వుండేది. చైనా యాత్రికుడైన జుయంగ్-జంగ్ ( ) పల్లవ రాజులు కాలంలో పల్లవ రాజ్యమందు పర్యటించి తన రచనలందు కాంచిపురం గూర్చి వివరించారు.

పల్లవుల పాలనలో కళలు, నిర్మాణాలు అభివృద్ధి చెందాయి వారు విష్ణు మందిరాలను శివ మందిరాలను నిర్మించారు. వీటిని రథాలు అంటారు సముద్ర ప్రమందివలు పల్లవులు నిర్మించిన వాటిలో శ్రేష్టమైన వీటికి తోడు కాంచీపురంలోని కైలాస మందిరం కూడా వీని కీర్తి చిహ్నమే.

ఒడిషాలో మీరు చూస్తున్న మందిరాలను రాళ్లను చెక్కి నిర్మించారా లేక రాళ్లను పేర్చి నిర్మించారా తెలుసుకొని రాయండి.

## చాలుక్య వంశం -

వింధ్య పర్వతాల నుండి తుంగ్రభద్రానది వరకు గల ప్రాంతాన్ని దక్షిణాత్యం అంటారు. ఒక శక్తి వంతమైన రాజ్యాన్ని స్థాపించారు. తరువాత చాలుక్యులు దక్షిణాత్య యందు ఒక శక్తి వంతమైన రాజ్యాన్ని నిర్మించారు. ముఖ్యంగా కృష్ణ, తుంగభద్ర నదుల మధ్య గల రాయచురు సారవంతమైన ప్రాంతంలో చాలుక్యులు తమ ఆధిపత్యం కొనసాగించుటకై నర్మదా ఉప్పవించారు.

## రెండవ పులకేశి (క్రీ.శ 608-642)

చాలుక్య రాజులలో రెండవ పులకేశి గొప్పవాడు. అతడు హర్షవర్ధనడికి సమకాలికుడు. జైన రవికీర్తి రాసిని శిలాశాసనం నుండి పులకేశి పరిపాలనకు సంబంధించిన అనేక విషయాలు తెలుసుకున్నారు. హర్ష వర్ధనుడు దక్షిణ భారతదేశంపై దండెత్తి వచ్చి నర్మదా నది తీరంలో పులకేశీ చేతిలో ఓడిపోయెను. హర్షవర్ధనుని ఓడించి పులకేశి దశకుపులరచరితం దక్షిణ పథ స్వాట అనే బిరుదు పొందెను. ఇతని కాలంలో చాలుక్య రాజ్యం పడమరన, అలేచేయు సముద్రం నుండి దక్షిణమున నాటి కార్ణాటక వరకు వ్యాపించి యుండెను.

కాని అతని ఈ విజయాలు చాలా కాలం ఉండలేక పోయెను. పల్లవ మహేంద్ర వర్మ తరువాత మొదటి నరసింహ వర్మ పులకేశిని యుద్ధంలో ఓడించెను. కొన్ని సంవత్సరాల తరువాత మొదటి విక్రమాదిత్యుడు చాళుక్య రాజ్యం యొక్క పూర్వ గౌరవాన్ని తిరిగి తెచ్చుటకై ప్రయత్నించెను ఎనిమిదో శతాబ్దం మధ్య కాలంలో చాలుక్య రాజ్య వంశం జరిగింది. చాలుక్యుల రాజధాని వాతాపి లేక బాదామి నేటి కర్ణాటక రాష్టంలో వున్నది.

## సాంస్కృతిక వికాసం -

రాజాధాని వాతాపి నగరం అభివృద్ధిలో శిలనగరంగా వుండేది. వాణిజ్య సంబంధాలు వల్ల చాలుక్యులు ఆర్థిక స్థితి వున్నతంగా వుండెది. ఇరాన్, అరబ్ దేశలలోనికొ ఎర్రసముద్ర తీరంలోని వివిధ రేవు పట్టణాలతోను

చాలుక్యులకు వర్తక వ్యాపార సంబంధాలు వుండేవి. ఇతడు గొప్ప ప్రతాప వంతుడైన రాజని హుయన్‌త్సాంగ్ రాతల వలన తెలుస్తున్నది.

కొండలను తవ్వి మందిరాలను చాలుక్య రాజ్యంలో నిర్మించడం జరిగింది. వాతాపి లేక బాదామిలో గల వివిధ మందిరాలలో విష్ణు, బ్రహ్మ, శివుని విగ్రహాలు ఎంతో మనోహరంగా చెక్కబడి వున్నాయి. ఎల్లోరా, మెగడి, అహిహొూల, పటుదకళ లందు ఈ మందిరాలు చాలుక్యులు పరిపాలన కాలంలో నిర్మించబడ్డాయి.

## వర్ధన వంశం -

క్రీ.శ ఆరవ శతాబ్దంలో మధ్య కాలంలో గుప్త సామ్రాజ్యం పతనమైపోయింది. హుణులు విశాల గుప్త సామ్రాజ్యాన్ని ధ్వంశం చేశారు. ఉత్తర భారత దేశంలో అనేక చిన్న చిన్న రాజ్యాలు ఏర్పడ్డాయి. రాజకీయ ఐక్యత లోపించింది. శక్తివంతమైన పాలకుల కొరత ఏర్పడింది. చివరి భాగంలో దేశంలో రెండు ప్రముఖ రాజవంశాలు తలత్తెయి అవి థానేశ్వర్ నందు వర్దనవంశం, కనౌజ్ నందు మఖౌరీ వంశం.

ఏడో శతాబ్ధం ప్రారంభంలో ప్రభాకర వర్ధనుడు మహారాజాధి రాజ బిరుదును పొంది స్థానేశ్వర యందు ఒక స్వతంత్ర రాజ్య స్థాపన చేసెను. రాజ్య వర్ధనుడు హర్షవర్ధనుడు అనే అద్దరు కుమారులు మరియు ఒక కుమార్తే రాజ్యశ్రీ ఆ అమెకు మౌఖరీ రాజకుమారుడైన గ్రహవర్మతో వివాహమయ్యింది. తండ్రీ మరణం తరువాత రాజ్యవర్ధనుడు స్థానేశ్వరానికి రాజయ్యాడు.

ఈ సమయంలో మాళవ రాజైన దేవగుప్తుడు గ్రహవర్మను హత్య చేసెను దేవగుప్తుడు గౌడ లేక బెంగాల్ రాజైన శశాంకునితో మైత్రిని స్థాపించుకొనెను. సోదరి భర్తను హత్య చేసిన వాన్ని యుద్ధంలో ఓడించి తిరిగి వస్తున్న రాజ్యవర్ధనుడు శశాంకుని రాజకీయ పన్నాంగంలో హత్యమయ్యేను, రాజ్యశ్రీ వింధ్య పర్వతాలలో ఆశ్రయ మతీసుకున్నది అప్పటికి పదహారు సంవత్సరాలు వయసులో వున్న హర్ష వర్ధనుడు ఈ విషాద సమయంలో రాజయ్యెను.

## హర్షవర్ధనుడు (క్రీ.శ 606-647)

సోదరుడైన రాజ్యవర్ధముని మరణం తరువాత క్రీ.శ 606 లో హర్షవర్ధనడు రాజయ్యను ఈ సంవత్సరం నుండి హర్షకం ప్రారంభమయ్యింది. హర్షుని ఆ స్థానకవి భాణభట్టు రాసిన హర్ష చరిత్ర నుండి హర్షవర్ధనుని సంబంధించిన అనేక విషయాలను మనం తెలుసుకోగలుగుతాం. కాని ఇది హర్షవర్ధనుని సంపూర్ణ జీవిత విధానం కాదు.

ఒక వ్యక్తి యొక్క ఆత్మ కథ నుండి మనం ఏం తెలుసుకుంటామో రాయండి.

గ్రహవర్మ చనిపోయిన తరువాత కనోజర& రాజు లేకపోయెను. రాజశ్రీ పరిపాలనాభారం స్వీకరించుటకు ఇష్టపడనందున హర్షవర్ధనుని ఆహ్వానించమయ్యింది. హర్షవర్ధనుడు మౌఖరీ రాజ్యానికి రాజగుట వల్ల ధీనశ్వరలోని కనిజో రాజ్యంలో కలిపి వేయడమయ్యింది. శశాంకుని పైకి యుద్ధానికి వెళ్ళి ముందు తన శక్తిని మరింతగా పెంచుటకై కామరలాప రాజైన భాస్కర వర్మతో సంధి చేసుకొనెను. తరువాత హర్షుడు శశాయనె ఓడించింద్

లేనిది సరిగా తెలియదు. కాని శశాంకుని తన అల్లుడైన ధృవసేన బల్లబి రాజసింహాసనంపై కూర్చుండబెట్టెను. దీన్ని వల్ల బల్లబిలో అతని ఆధిపత్యం పెరిగింది. దక్షిణ దండయాత్ర సమయంలో హర్షుడు చాలుక్య రాజైన రెండవ పులకేశి చేతిలో ఓడించెనేను హర్షవర్ధనుడు ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాలను వశపరచుకొనెను.

అందుకే అతన్ని సకలోత్తర పథనాధ అందురు. నలభై సంవత్సరాలు పరిపాలించిన తరువాత క్రీశ 647 లో హర్ష వర్ధనుడు పరిమపదించెను.

**పరిపాలన - నాగరికత -**



హర్షవర్ధనుడు గుప్తుల పాలనా వ్యవస్థను కొన్ని చిన్న చిన్న మార్పులతో తన సామ్రాజ్యంలో అమలు చేసెను. మంచి పరిపాలనను నెలకొల్పుటకై అతనికి ఆలోచనలుండేవి. పరిపాలనా నిర్వహణకై అనేకమంది రాజోద్యోగులను నియమించెను. అశోకుని వలె హర్షుడు కూడా రాజ్యంలో వివిధ ప్రాంతాలలో సంచరించి ప్రత్యక్షంగా పరిపాలనా వ్యవస్థను పర్య వేక్షించెడివాడు. పంటలో ఆరోవంతు దానంగా వసూలు చేసేడివారు. శాంతి శాసనాలను ప్రయోగించెను. ఘోరమైన నేరం చేసిన వారికి అవయవ ఖండన శిక్ష వుండేది.

**మతం -**

హర్షవర్ధనుడు హిందూ, బౌద్ధ మతములయందు విశ్వాస వుండేది. అతడు సూర్యుడు, శివుడు, బుద్ధుడు, ఆరాధించెడివాడు. చైనా యాత్రికుడైన హ్యూయంగ్ - జంగ్‌ను గౌరవించెను. అతడు రాజధాని కనోజ్‌లో ఒక గొప్ప మత సమ్మేళనాన్ని ఒక నిర్వహించెను. హర్షుడు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక ప్రయాగ నందు ఒక మత ఉత్సవాన్ని జరిపించేవాడు. ఆ ఉత్సవంలో రాజధనాగారంలోని ధన్నాన్ని ప్రజలకు పంచిపెట్టేవాడు. హర్షుని సమయంలో మహాయాన్ బౌద్ధమతం అధిక వ్యాప్తి చెందింది.

హర్షుడు గొప్ప సాహిత్యాభిలాష గలవాడు గొప్ప నాటక రచయిత ఇతడు సంస్కృతంలో రత్నావళి, ప్రియదర్శిక , నాగానందం అనే నాటకాలను రాసెను. బాణభట్టు ఇతని ఆస్థానకవి. ఇతడు హర్షచరిత్ర తోపాటు కాదంబరిని రచించెను.

## జూయంగ్ - జంగ్ (హ్యుయంత్సాంగ్) భారత పర్యటన -



భారతదేశంలో బౌద్ధ గ్రంధాలను సంగ్రహించకొనుటకు బౌద్ధ మతం గూర్చి మరింతగా విధంగా తెలుసుకొనుటకు చైనా పర్యాటకుడైన జుయంగ్-జంగ్ (హుయన్‌త్సాంగ్) క్రీ.శ 629 స్థల మార్గం ద్వారా భారతదేశానికి వచ్చెను. భారత దేశంలో వివిధ ప్రాంతాలను తిరిగి సి-యు-కి అనే గ్రంధాన్ని రాసెను. అతడు ఒడిషా వచ్చి పుష్పగిరి బౌద్ధ విహారాని చెలితోల రేవు పట్టణాన్ని చూసెను. ఇతడు కనోజిలో హర్షుని యొక్క వ్యక్తిగత స్నేహితునిగా కొన్ని దినములు వుండెను. జుయంగ్-జంగ్ యాత్ర వృత్తాంతం అత్యంత విశ్వాసమైనదని చరిత్రకారులు భావిస్తున్నారు. హర్షుని కాలంలోని సామాజిక, ఆర్థికస్థితులు, మతం, పరిపాలన వ్యవస్థలు మొదలైన వాటికి సంబంధించిన అనేక విషయాలను అతడు వివరణలు రూపంలో తెలియజేసారు. అతని రచనలను బట్టి చూడగా కనోజ్ ఒక శక్తివంతమైన సమృద్ధి శాలి అయిన నగరంగా ఉండెను. కాని పాటలీపుత్రం వైశలి నగరాల గౌరవం తగ్గిపోయెను.

జుయంగ్ జంగ్ వివరణలను బట్టి ప్రజల జీవన విధానం సరళంగా వుండేది. అధిక మశాఖ ఆహారం ఇష్టపడేవారు జాతి భేదం అధిక మంది కఠినంగా వుండేది. శూద్రుల జాతి భేదం వ్యవసాయ దారులుగా భావించెడివారు. అతడు బౌద్ధమతం గూర్చి విపులంగా వివరించెను. వాటిలో మహాయాన్, హినయాన శాఖలు ప్రధానమైనది. అతని మంత్రి సమయానికి అనేక బౌద్ధ కేంద్రాలు ధ్వంశమై పోయాందని అతని రచన వల్ల తెలుస్తుంది. దేశవిదేశాల నుండి 10000 మంది విద్యార్థులు ఇచ్చటకు మించి అధ్యయం చేసెడివారు. ఇచ్చట మహాయాన్ బౌద్ధ వేదాంతానికి సంబంధించిన విద్యను బోధించెడివారు. హర్షుడు నిర్వహించిన కనౌజీసభ, ప్రయోగమత సమ్మేశీనం గూర్చి అతడు విశోద తెలియజేసియున్నాడు. జూయంగ్-జంగ్ క్రీ.శ 644 లో స్వదేశానికి తిరిగి వెళ్ళిపోయుడు.

## జూయంగ్-జంగ్ బొమ్మ

ప్రపంచంలోవ్యాప్తిలోనికి వచ్చిన మతాలలో ఇస్లాం మతం ఒకటి గుడ్డి నమ్మకాను తొలంగించుటకై ఏర్పడిన మార్గదర్శి కాలంలో స్థానం అన్నింటికంటె సరళమైనది. ఇక్కడ, ఉదారత, సోదర భావం, సత్యం పలుకుట అన్నది పరమ ఆదర్శాలు ఈ మతం యొక్క మూలసూత్రాలు.

ఉత్తర భారతంలో హర్షవర్ధనుడు, దక్షిణ భాగంలో పల్లవ రాజు నరసింహవర్మ చాలుక్య రాజు రెండవ పులకేశి పరిపాలిస్తున్న సమయంలో సుమారు ఎడారి చివర భాగంలో ఒక కొత్త మతం ప్రచారంలోనికి వచ్చింది. మహమ్మద్ ఈ మత ప్రవక్తుడు.

ఇస్లాం మతం కాకుండా ఇంకా ఏ మతాలు భారతదేశానికి వెలుపల ప్రచారమయ్యాయో తెలుసుకొని రాయండి.

ఈ మతం ప్రచారంలోనికి వచ్చేముందు సమీపంలోని అనేక కుసంస్కారాలు వుండేవి. అరబ్బు ప్రజలు వివిధ రకాల విగ్రహాలను పూజించెడివారు. మక్కాలోని కాబా అనే రాయిని వీరు పూజించెడివారు. ధనిక వర్గానికి చెందిన ప్రజలు అధిక వడ్డీకి అప్పులిచ్చి పేదవారిని పీడిస్తుండేవారు. మాదక ద్రవ్యాల వాడుక అధికంగా వుండేటి. మహమ్మద్ క్రీశ 570 లో మక్కాలో జన్మించెను కుసంస్కారాలు తనకు ఎంతో బాధ కలిగించాయి. హీరా అనే పర్వతం పై ధ్యానం చేయునప్పుడు భగవాన్ అల్లా యొక్క దూతగా బ్రెయర్ యటక్క మాటలు అతడు వినెను. భగవంతుడు ఒక్కడె. భగవంతుడు ఒక్కడే అతడు అద్వితీయుడు. అల్లాలో భగవంతుడు అతని ప్రతినిధి. మహమ్మదు ఇది ఈ మతం యొక్క సారాంశం. ఈ మతాన్ని స్వీకరించిన వారిని ముసలమాన్లు అందురు.

కోరాన్ ఇస్లాం మతం యొక్క పవిత్ర గ్రంథం ఇది అల్లా ముఖా నుండి వెలువడిన యొక్క ఏకశ్వర వాదానికి మహమ్మదు అధిక ప్రాధాన్యత నిచ్చెను.

## అరబ్బు వర్తకులతో భారతదేశ సంబంధాలు -

క్రీ.శ. 200 నుండి మధ్య కాలంలో ఆసియా పడమర భాగంలోనూ, కేంద్ర ప్రాంతంలోనూ వివిధ దేశాలలో భాంతదేశం వాణిజ్య సంబంధాలు కలిగి వుండేటి. రోమ్ సామ్రాజ్యంలోని వివిధ స్థానాలంలో వర్తక వ్యాపారాలు చేస్తుండేవారు. వీరిలో చాలా మంది కేరళ తీర ప్రాంతంలో వ్యాపార సంబంధాలు ప్రారంభించారు. అచ్చట భారతీయ మసాలా, మరికొన్ని విలువలైన సామాన్లనుకొని వివిధ దేశాల్లో వాటిని అమ్మెడి, వారు ఈ విధంగా ఇస్లాం మతం అవిర్భావానిని పూర్వంలో అరబ్బు వర్తకులు తమ సామ్రాజ్యంలో వివిధ స్థానాలలో వాణిజ్య మేళాలను ఏర్పాటు చేసేడివారు. భారతదేశానికి వెలుపల వున్న దేశాల నుండి రకరకాల సామాగ్రిని తెచ్చి అచ్చట అమ్మెడివారు.

## అరబ్బులు సింధూ ప్రాంతం ఆక్రమించుట -

మహమ్మదు పరమ పదించిన తరువాత అతని వారసులు లేక ఖాళిఫాలు రాజ్యవ్యాప్తికై ప్రయత్నాలు చేయసాగారు. తక్కువ కాలంలో అరబ్బు సైనికులు సిరియా, మేసపటమియా, పాలస్తీనా, ఈజిప్టు, ఆఫ్రికా, తూర్పు ప్రాంతం, ఐరోపాలో స్పెయిన్ మొదలైన ప్రాంతంలో మత ప్రచారంతోపాటు వలన రాజ్యాల స్థాపన చేయసాగారు. అచ్చట రాజకీయ పరిస్థితులు కూడా భారతదేశ ఆక్రమణను వారిని ప్రేరేపించాయి. భారతదేశంపై రెండు సార్లు దండెత్తి వచ్చారు వారికి ఫలితందక్కలేదు.

చివరకు క్రీ.శ 712 లో ఖాళిఫా ఆదేశానుసారం మహమ్మద్-బిన్-కాశిమ్ అనే ఒక సైనాకాధికారి అధిక సైనిక బలంతో సింధూ ప్రదేశంలో ప్రవేశించాడు స్థానిక రాజుల యడల ప్రజలు అసంతసవిని రాజుల మధ్య అతబూకమలు కలిసి రాయగా మహమ్మద్ బిన్ కాశిమ అతి సులనంగాసింధు, పంజబ్ లందు కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకొనెను కాని ఖాలిఫా అదేశానుసారం అతనికి మరణ శిక్ష విధించడమయ్యింది. కాని సాంస్కృతిక పరంగా అరబ్బులు భారతీయుల నుండి విజ్ఞానం గణితవిద్య, ఆయుర్వేదం విజ్ఞానం, జ్యోతిర్విద్య జ్యోతిష్యం మొదలైన వాటియందు తగిన జ్ఞానం సంపాదించగలిగారు.

## అభ్యాసం

### 1. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

క) రెండవ చంద్రగుప్తునకు గల బిరుదు ఏమిటి? అతడు తన సామ్రాజ్యాన్ని ఎలా విస్తరింపచేయ గలిగాడు?

ఖ) పా-సియాంగ్ (పాహియాన్) భారతదేశయాత్ర రచనను బట్టి, ఆకాలం నాటి ప్రజలు ఆర్థిక సామాజిక స్థితి ఎలా వుండేది?

గ) గుప్త యుగంలో బౌద్ధమత పతనం, బ్రహ్మణమత పునరుద్ధానం ఎలా జరిగింది?

ఘ) గుప్తుల పరిపాలన యుగంలో సాహిత్యం, కళలు, నిర్మాణం ఏ విధంగా అభివృద్ధి వుండేది?

ఙ) భారతీయ సంస్కృతికి చాలుక్యులు చెసే సవఎట్టది?

చ) దక్షిణ భారతదేశంలో సాంస్కృతిక రంగయందు పల్లవ రాజులు కృషి ఏ విధంగా వుండెది?

ఛ) జాయంగ్-జంగ్ (హ్యుయన్‌త్సాంగ్) ఎవరు? అతడు తన యాత్రా విశషాలతో ఏమి రాసను?

జ) హర్షుని పరిపాలన విధానాన్ని గూర్చి రాయండి?

ఝ) సముద్రగుప్తుడు తన రాజ్యాన్ని ఏ విధంగా సంగరసపరిచెను?

ఙ) గుప్తయుగానికి భారతదేశంలో స్వర్ణయుగం అనుటకు కారణాలేమి?

## 2. క్రింది ప్రశ్నలకు మూడేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

క) మొదటి చంద్రగుప్తుడు ఏ వంశపు రాజకుమారుని వివాహం చేసుకొనెను దాని వల్ల అతని ప్రభావం ఎలా పెరిగింది?

ఖ) అలహాబాద్ స్తంభంపై గల రచన ఎవరు చేసెను? అది ఎందుకు ప్రసిద్ధిగాంచింది?

గ) సముద్రగుప్తుడు సంగీత ప్రేమికుడని ఎలా చెప్పగలరు?

ఘ) ఫా-సియాంగ్ భారతదేశ పర్యటనలో చేసిన రచనలను ఆధారంగా చేసుకొని గుప్తయుగంలో నేరస్తులకు ఎటువంటి శిక్షలు వుండేవని తెలుస్తున్నది?

ఙ) కాళిదాసు ఏఏ రచనలు చేసెను?

చ) గుప్తుల కాలంలో విజ్ఞానం ఎలా అభివృద్ధి చెందింది?

ఛ) మహమ్మద్ ఎచ్చట జన్మించెను? ఇస్లాం మతం గురించి అతడేం చెప్పెను?

జ) ఖాళిఫాలు భారతదేశంపై ఎందుకు దండయాత్ర చేసారు?

ఝ) ఇస్లాం మతానికి ముందు అరబ్బు వర్తకులు భారతదేశంలో ఎటువంటి వర్తక సంబంధాలు కలిగియుండెడివారు ?

## 3. కింది ప్రశ్నలకు ఒకొక్క వాక్యంలో సమాధానలు రాయండి?

క) మొదటి చంద్రగుప్తుడు ముందున్న ఇద్దరు గుప్త రాజులు పేర్లు రాయండి.

ఖ) గుప్తవంశంలో మూడవ వాడైన మొదటి చంద్రగుప్తునకు గల బిరుదు ఏది?

గ) ఏ సంవత్సరం నుండి భారతదేశంలో గుప్తశకం ప్రారంభమయ్యింది?

ఘ) సముద్రగుప్తుడు ఏ యజ్ఞం చేసి సార్వ భౌమునిగా ప్రకటించుకున్నాడు?

ఙ) గుప్తచంక్రవర్తి చంద్రగుప్తుడు రైతులు నుండి ఏ విధంగా పన్ను వసూలు చేసేవారు?

చ) శంకరాచార్యులు ప్రచారం చేసిన అద్వైతవాద ప్రభావం ఏ మతం పై పడింది?

ఛ) కాళిదాసు ఎవరి ఆస్థానకవి?

జ) పంచతంత్ర గ్రంధాన్ని ఎవరు రాశారు?

ఝ) వాతాపికొండ బిరుదు సాధించిన పల్లవ రాజెవరు?

ఞ) హర్షవర్ధనుని తండ్రి పేరేమిటి?

ట) హర్షుడు రాసిన నాటకలేమి?

ఠ) మహమ్మద్ ఎప్పుడు జన్మించెను?

డ) ఇస్లాం తన మత పవిత్ర గ్రంథం ఏది?

**4. కింది పదాలను జతచేసి రాయండి.**

| క స్తంభం | ఖ స్తంభం |
|---|---|
| మహమ్మద్ | కాదంబరి |
| మొదటి చంద్రగుప్తుడు | కంచి |
| బాణభట్ | భారతీయ మసాలా |
| పల్లవ | అద్వైత వాద |
| రెండవ పులకేశి | అహిహోల శిలాశాసన |
| జాయుంగ్-జంగ్ | సి-యు-కి |
| అరబ్బు వర్తకులు | సిందుల ఆక్రమణ |
| శంకరాచార్యులు | ఏకేశ్వరవాదం |
| | గుప్తశకం |
| | మోపలా |

**5. బ్రాకెట్లని పదాలలో సరైన పదం వాడి ఖాళీలను పూర్తి చేయండి.**

క) రెండవ చంద్రగుప్తుడు పశ్చిమ భారతదేశంలో..........................ను ఓడించెను.

(శకులు, హూణులు, గ్రీకులు, కుషాన్లు)

ఖ) శశాంకుడు.............................దేశపురాజు

( గౌడ, పాంచాల, కళింగ, కామరూప)

గ) రామయణ, మహాభారతం, పురాణాలు...............యుగంలో సంకలనం చేయబడినవి.

(మౌర్య, నంద, గుప్త, వైదిక)

ఘ) ప్రభాకర వర్ధనుడు......................బిరుదును కలిగియుండెను.

(వాతపికొండ, మహారాజాధిరాజు, కవిరాజు, గజరాజు)

ఙ) జుయాంగ్-జంగ్.........................సంవత్సరం స్వదేశానికి ప్రయాణమయ్యెను.

( క్రీ.శ 629, క్రీ.శ 644, క్రీ.శ 570, క్రీ.శ 710 )

చ) రెండవ పులకేశి...............................వంశంలో సర్వశ్రేష్ఠుడు.

(గుప్త, పల్లవ, చాలుక్య, వర్ధన)

ఛ) హర్షుడు ప్రతీ ఐదు సంవత్సరాల ..........................వద్ద మత సమ్మేళనాన్ని జరిపించెను?

(కనౌజి, ప్రయాగ, థానేశ్వర్, ఎల్లోరా)

జ) సకలోత్తరపథనాథ అని..........................అందురు.

(సముద్రగుప్తుని, రెండవ చంద్రగుప్తుని, హర్ష వర్ధనుని, శశాంకుని)



## మీకోసం



కాళిదాసు వలే ప్రాచీన భారతదేశంలో మరి కొంత మంది కవులు నాటక రచయితలు గలరు. వారి పేర్లను సంపాదించి ఒక జాబితాను తయారు చేయండి.


రాజకీయ శాస్త్రం








1వ అధ్యాయం

# మనం - మన సమాజం

నాన్నగారు వార్తాపత్రిక చదువుతూ అమ్మతో, నిన్నవా నిన్నను వచ్చిన వరదలకు ఎంత మంది చనిపోయారు. ఎంత ఆస్థి నష్టం జరిగిపోయింది. ప్రజల ఇళ్ళు వాకిళ్ళే పడిపోయాయి తిండికి ఏమీ మిగలదు. ప్రభుత్వం ప్రైయివేటు సంస్థలు సంకట కార్యక్రమాలు చేపట్టాయి. ముఖ్యమంత్రే రిలీఫ్ ఫండుకి ఆర్థిక సహాయం అందజేయవలసినదిగా ప్రజలను కోరడమయ్యింది. నేను కూడా కొంత ఎహోట్ చేద్దామనుకొంటున్నాను. అన్నారు తప్పకుండా పంపించండి. ఇది మన కర్తవ్యం మనం సమాజంలో వున్నాం గదా. కష్ట సుఖాలలో పరస్పరం సహకరించుకోలేకపోతే రాఎలా సమాజంలో అందరు సుఖంగా ఉంటే గదా సమాజం అభివృద్ధి. చెందుతుంది. అన్నారు అమ్మ నాన్నల మాటలు విని కుటుంబం, సమాజం ఇవన్నీ ఏమిటి? వీటి మధ్య ఎటువంటి సంబంధం వుంది అని ఆలోచించ సాగింది.



**వీటిని గూర్చి ఆలోచిద్దారండి.**


**కుటుంబం -**

మనమంతా కుటుంబంలో వుంటున్నాం. ఇది అన్నింటికంటే చిన్న సామాజిక సంస్థ కుటుంబంలోని సభ్యులంతా ఒక ఇంటిలో నివసిస్తుంటారు కొంత ఏర్పడి మంది వేరు వేరు చోట్ల వున్న కుంటుంబంతో సంపర్కం కలిగి వుంటారు. అమ్మ, నాన్న, వారి సంపదలతో ఏర్పడే కుటుంబాన్ని వ్యక్తిగత కుటుంబం అంటారు. మరికొన్ని కుటుంబాలలో అమ్మ, నాన్న, పెద్దనాన్న, చిన్నాన్న, పెద్దమ్మ, పిన్ని, మేనత్త, తాతగారు, నాన్నమ్మ మొదలైన వారంతా కలిగే వుంటారు. ఇటు వంటి కుటుంబాన్ని ఉమ్మడి కుటుంబం అందురు.

మీకు తెలుసా ?




ఉమ్మడి కుటుంబము -




- భారతీయ కుటుంబంలో తండ్రీ పెద్ద.
- మరికొన్ని కుటుంబంలో తల్లి కూడా పెద్ద.

మీ ఊరు లేక వార్డులోగల వ్యక్తి గత కుటుంబాలు ఉమ్మడి కుటుంబాల మధ్య జాబితాను తయారు చేసి ఆ కుటుంబం పెద్ద రాయండి.

వంశసంరక్షణ కుటుంబం యొక్క మౌళిక కర్తవ్యం. ఇది కాకుండా పిల్లలను పెంచుతూ వారికి మంచి బుద్ధులు నేర్పుట, విద్య నేర్పించుట, పిల్లలు పెరిగిన తరువాత వారికి సరైన జీవనవిధానం కల్పించుట మొదలైన పనులన్ని కుటుంబం చేస్తుంది. కుటుంబ సభ్యుల నుండి మంచి గుణాలను నేర్చుకొని పిల్లలు ఉత్తమ వ్యక్తులు అగుట.

కుటుంబంలో పిల్లలు ఏ ఏ మంచిగుణాలు నేర్చుకుంటారు. స్నేహితులతో చర్చించి రాయండి.

**వంశం -**

పురాణాల నుండి యదువంశం, కురువంశం, మొదలైన విషయాలను వినుయుంటున్నా అదే విధంగా చరిత్రలో మౌర్యవంశం, పల్లవ దేశం, చాలుక్య వంశం మొదలైన పేర్లను మనం చదువుకున్నాం సాధారణంగా కొన్ని శాఖలు గత రక్తసంబంధంతో వంశం ఏర్పడుతుంది. మీ నాన్నగారు, పెద్దనాన్న, చిన్నాన్న కుటుంబాలు మీ తాతగారి కుటుంబం నుండి ఏర్పడ్డాయి. మీ తాతగారు వారి అన్నదమ్ముల నుండి కుటుంబాలు మీ నాన్నగారి కుటుంబం ఏర్పడింది. కాబట్టి మీలో కూడా రక్త సంబంధం కలదు. వీరిలో ఒకే వంశం వారు అవుతారు.

ఒక వంశంలోని వ్యక్తులు పరస్పరం సహకారాలు చేసుకుంటారు, వంశపార్యాన్ని అనుసరించి కొన్ని మత కార్యక్రములు కర్మకండాలు, ఉత్సవాలు జరుపుకుంటారు. వంశంలోని సభ్యుల మధ్య వివాదాలు వచ్చినచో వంశరక్షకుడు స్థానిక ప్రజలు వాటిని పరిష్కరిస్తారు. వంశం అనేక శాఖలుగా విడిపోయినను దాని సభ్యుల సంఖ్య పెరిగినచో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుటకు అసౌకర్యంగా వుంటుంది. అప్పుడప్పుడు ఆస్థి సంబంధిత తగాదాలు వస్తుంటాయి. ఇటువంటి పరిస్థితులలో కొన్ని సమీప సంబంధీకుల కుటుంబాలు మూలవంశం నుండి ఏర్పడి కొత్తగా వంశం మారుతుంటుంది. దీన్ని వంశ విభజన అందురు. వంశ విభజన జరిగినప్పటికి మొత్తం వంశానికి ఒక మూలం రుషి. వేరువేరు రుషుల పేర్లతో వేరువేరు వంశాలు వుంటాయి. అందుకే కాశ్యపగోత్రం, భరద్వాజగోత్రం, నగస్య గోత్రం అనే పదాలు మనం వింటుంటాం.

### మీకు తెలుసా ?

- హిందువుల వంశం సాధారణంగా పితృవంశమగును.
- ఆడపిల్లలకు వివాహమైన తరువాత, అత్తవారి వంశము నందు అంతర్భాగమౌతుంది.
- దత్తతో వచ్చిన వారు దత్తత చేసుకున్న వారి వంశం నందు అంతర్భాగం అవుతారు.
- ప్రతి వంశానికి గోత్రం వుంటుంది.
- కొన్ని గోత్రాలు కాశ్యప, భరద్వాజ, నాగస్య మొదలైన పల్లవ వున్నాయి.
- స్నేహితులతో ఆలోచించి మరి కొన్ని గోత్రాల పేర్లు రాయండి.

**మి వంశంలో ఎన్ని కుటుంబాలు వున్నాయొ తెలుసుకొని రాయండి.**

## జనజాతులు -

భారతీయ సమాజంలో జనజాతులు ఒక ప్రముఖమైన భాగం. ఇంగ్లీషులో దీన్ని ట్రైబ్ అందురు. తెగలకు చెందిన ప్రజలను ఆదిమవాసులు లేక గొంజనులు అందురు. వీరు ఒక నిర్దిష్టమైన ప్రాంతంలో నివసిస్తుంటారు. ఒక జన జాతికి చెందిన ప్రజలు తామొక సాధారణ వంశానికి చెందిన వారుగా భావిస్తారు. వీరొక సాధారణ భాషలో మాటలాడుతుంటారు. కలిసిమెలసి వివిధ పండుగలు, ఉత్సవాలు జరుపుకొంటారు. సమానమైన పనులు చేస్తూ జీవిస్తుంటారు. ప్రతీ జన జాతికి ఒక రాష్ట్రంలో బొంత, సంతాల, గోడు మొదలైన జనజాతులు (గిరిజనులు) కలరు.

ఒడిషాలో ఏ జనజాతికి చెందిన ప్రజలు ఏ ప్రాంతంలో వుంటున్నారో ఒక జాబితాను తయారు చేయండి ఉదా - పోరజా - కోరాపుట్

కొన్ని కారణాల వల్ల ఈ జాతులందు విద్య, సాంకేతిక పరిజ్ఞానానికి దూరమైపోయారు. ఈ రంగాలలో వీరు చాలా వెనుకబడి వున్నారు. కాని వీరి సంస్కృతి చాలా ఉన్నతమైనది. వారి నృత్యాలు, పాటలు, పండగలు, మొదలైన వాటి పద్ధతులను బట్టి వారిలో ఉన్నతమైన సంస్కృతి అని తెలుస్తుంది. ఈ నాడు విద్య, ఆరోగ్య, పరిరక్షణ, ఉపాధి మొదలైన రంగాలలో వీరిని ఉన్నతులుగా చేయుటకై ప్రయత్నాలు కొనసాగాయి.

### మీకు తెలుసా ?

మన రాష్ట్రంలో సుమారు 62 రకాలకు చెందిన గిరిజన తెగల వారు వున్నారు. సంతానాలు మాట్లాడే సంతతి, దీనికి స్వతంత్రమైనప్పటికీ లిపి కలదు. ఈ విధంగా గిరిజనుల తెగల పేర్లు వారు మాట్లాడే భాష ఏమిటి.

| గిరిజన తేగవారు | భాష |
|---|---|
| • | • |
| • | • |
| • | • |
| • | • |
| • | • |
| • | • |

గిరిజనుల అభివృద్ధికై ఏమేమి చర్యలు తీసుకుంటున్నారో తెలుసుకొని రాయండి. ఉదా - ఆదివాసులు గ్రామాలలో పాఠశాలలు స్థాపించుట.

## సంఘం - (సమాజం)

కొన్ని లక్ష్యాలను సంపాధించుకొనుటకై ప్రజలు ఏకమై పని చేస్తుంటారు ఈ విధంగా ఒకటై పని చేయుట వల్ల సంఘం లేక సమాజం ఏర్పడుతుంది. ప్రతి సంఘానికి కొన్ని లక్ష్యాలు వుంటాయి. కొన్ని విధి విధానాలు ఉంటాయి.

వాటిని సంఘంలోని సభ్యులు పాటించవలసి వుంటుంది. సంఘ నిర్వహణకై ఒక ముఖ్య వ్యక్తి ఉంటాడు. సభ్యులు విరాళాలు ఇచ్చి సంఘం యొక్క కోశాగారాన్ని ఏర్పాటు చేస్తారు. కుటుంబం సంఘాలు శాశ్వతంగా వుంటాయి. కాని ఇతర సంఘాలు శాశ్వతాలు కానప్పటికి అధిక కాలం నిర్వంగా ఉండుంటుయి.

### మీకు తెలుసా?

- పనులను బట్టి అనేక సంఘులు వుంటాయి ఈ సంఘులకు సంబంధించికొన్ని ఉదాహరశ్రీ లివ్వడమయ్యింది. మరి కొన్ని ఉ దాహరణలను మీరు ఆలోచించి రాయండి.
- రక్త సంబంధమైన సంఘం - కుటుంబం
- మత సంబంధమైన సంఘం - హిధూ మహాసభ
- వినోద సంఘులు - సంగీతం, నృత్యం, నాటిక సంఘాలు
- వృత్తిగత సంఘం - వర్తక సంఘం
-
-
-

మీకు తెలిసిన కొన్ని సంఘాల లక్ష్యాలను రాయండి.
ఉదా - రిక్షావాలా సంఘం తగిన కిరాయి పొందుట.

## సముదాయం (సమిష్టి)

ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఒక మనోభావంతో నివసించే ప్రజలతో ఒక సముదాయం ఏర్పడుతుంది. ఇది సహజంగా ఏర్పడుతుంది. ఒక సముదాయంలో జీవించే వ్యక్తులు, ఒక సర్వ సాధారణమైన జీవన విధానాన్ని కలిగి వుంటారు. గ్రామ సముదాయం, వార సముదాయం దీనికి ఉదాహరణంగా చెప్పవచ్చును.

సభ్యుల అన్ని రకాల అవసరాలు తీర్చుట, సముదాయం యొక్క ప్రధాన లక్ష్యం. ఇది ఆ సముదాయంలో జీవిస్తున్న ప్రజలు ఆచారవ్యవహారాలు, సంప్రదాయాలు, భాష మొదలైన వాటిలో సమానత్వం కనిపిస్తుంటుంది. సముదాయంగా నివసించే ప్రాంతం ఎంత చిన్నదైతే వారి మధ్య ఇష్టత అంత ఎక్కువ అవుతుంది. పెద్ద సముదాయాలు

### మీకు తెలుసా

- ఏదైన ఒక సంఘం తన అభివృద్ధి కాకుండా ఇతర అభివృద్ధి పనులు చేసినచో దాని సముదాయ గుణం అభివృద్ధి అగును.
- ప్రస్తుతం మన గ్రామంలో సాముహిక చెక్కత తగ్గిపోతుంది. ఇది మంచి లక్షణం కాదు సముదాయలో సంపర్కం ఐకమత్యం కోసం ఏం చేయాలో ఆలోచించి రాయండి.

కూడా వ్యక్తులను అనేక విధాల సహకరిస్తుంది. చిన్న సముదాయంలో ఆత్మ నిర్భరత, దృఢ సంబంధం, స్నేహం, అభిమానం కనిపిస్తుండగా పెద్ద సముదాయములందు వ్యక్తులను మేలు చేసే విధానాలు అందజేయుట, సామాజిక భద్రత, ఆర్థిక సామర్థ్యం మొదలైనవి లభిస్తుంటాయి.

ఇంకా ఏ రంగాలలో సముదాయాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయో రాయండి.

**సమాజం -**

ఆదిమానవుడు స్వతంత్రంగా జీవించేవాడు. తరువాత కాలంలో జనాభా పెరిగింది. దీని వల్ల వారిలో కలహాలు, శత్రుత్వం ఏర్పడ్డాయి. అందుచేత మానవుడు కొన్ని నియమాలను ఏర్పడించుకున్న సుఖంగా జీవించేయటకు ప్రయత్నంచారు. వీటిని నిర్వహించుటకు సమాజంలో ఏర్పరిచిరి.

> • 1938 సంవత్సరంలో అమెరికాలో అన్నా నామ్మీ అనే ఒక ఐదు సంవత్సరముల పాపను కనుగొన్నారు. ఆరునెలల వయసునుండి తనను ఒక గదిలో దాచియుంచెను. తనకు ఐదు సంవత్సరములైనా గానీ నీరువలేదు. మాట్లాడలేదు. అవసరమైన శిక్షణ ఇచ్చిన తరువాత ఆమె కొంచకొంచము నడచుట, మాట్లాడుట నేర్చుకుంది.

సమాజం లేనిదే మానవుడు జీవించడం అసంభవం. తన అవసరాలను తీర్చుకొనుటకై మానవుడు సమాజలపై అధారపడి యున్నాడు. సమాజం బాల్యావస్థలో శిశువు సహమతనందజేస్తుంది. శిశువు సమాజం నుండి సహమత, సమానశీలత, పరిశుద్ధత వంటి గుణాలను నేర్చుకుంటాడు. సమాజం వ్యక్తికి బ్రతుకు తెరువు చూపిస్తుంది. వ్యక్తి తన సంపదలను సురక్షితంగా వుంచుకొనుటకై సమాజం పై ఆధారపడి వున్నాడు. వ్యక్తి సమాజం నుండి కొత్త విషయాలను తెలుసుకొంటాడు. జ్ఞానాన్ని పెంచుకుంటాడు. తనకు తానుగా అభివృద్ధి చెందుతాడు. సమాజంలో ఆచరణలో ఉన్న విధివిధానాలు, ఆహార వ్యవహారాలు వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసానికి సహాయపడతాయి. వ్యక్తి సమాజం పై ఆధారపడి వున్నట్లు సమాజం కూడా వ్యక్తిపై ఆధారపడి వున్నది వ్యక్తి యొక్క ఉన్నతి సమాజం యొక్క ఉన్నతి. వ్యక్తి సమాజాన్ని మారుస్తూ దాన్ని మరింతగా శక్తివంతం చేయగలుగుతాడు.

పూర్వ కాలలో నేరం చేసిన వారికి బహిష్కరణ శిక్ష ఎందుకు విధించేవారు? ఆలోచించి రాయండి.

**మనం ఏం తెలుసుకున్నాం -**

- కుటుంబం అన్నది అతి చిన్న సామాజిక అంగం, శిశువు కుటుంబం యొక్క అనేక గుణాలు నేర్చుకుంటాడు.
- రక్త సంబంధం గల పేరుతో వంశం ఏర్పడుతుంది. కులప్రవక్త ఋషులను బట్టి గోత్రం ఏర్పడుతుంది.
- ఒక సాధారణ, పేరు గల దేశము ప్రజల యడల చిన్న సమూహానికి జనజాతి అంటారు వారి భాషా, మత విశ్వాసం ఆచార వ్యవహారాలు, జీవన విధానం మొదలైనవి ఒక విధంగా వుంటాయి.
- నిర్దిష్టమైన లక్ష్యసాధనకై కొంతమంది వ్యక్తులు కలయిక వల్ల సంఘం ఏర్పడుతుంది.

- ఒక నిర్దిష్టమైన ప్రాంతంలో ఐకమత్యంగా నివసించే ప్రజలతో సముదాయం ఏర్పడుతుంది. సామాన్య ప్రజలను అనేక విధాలుగా ఉన్నతిలోకి తెచ్చుట దీని లక్ష్యం.
- సమాజం లేనిదే మానవుడు జీవించుట అసంభవం వ్యక్తి సమాజం, పరస్పరం ఆధారపడివున్నాయి.

## అభ్యాసం

**1. కింది ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు రాయండి.**

క) వ్యక్తి సమాజం పై ఏ విధంగా ఆధారపడి వున్నాడు?

ఖ) కుటుంబం చేయు పనులేవి?

గ) సముదాయం సంఘం మధ్య భేదాలేవి?

ఘ) ఒక జాతి ప్రజల మధ్య ఏ ఏ విషయంలో సమానత వుంటుంది?

ఙ) వంశ విభజనకు కారణాలేవి?

చ) సమాజాభివృద్ధి ఎలా జరుగుతుంది?

**2. పనులను బట్టి కింది సంస్థలు ఎట్టివి ?**

క) కుటుంబం

ఖ) రామకృష్ణా మిషన్

గ) ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం

ఘ) రెడ్‌క్రాస్

**3. ఖాళీలను పూర్తి చేయండి.**

క) ..............................ఒక అతి చిన్న సాంఘిక సంస్థ.

ఖ) సాధరణ లక్ష్య సాధనకై కొంతమంది వ్యక్తులు స్వతంత్రంగా కలిసి......................ను ఏర్పాటుచేయుదురు.

గ) ప్రజల మధ్య దృఢమైన సంబంధాలు......................సముదాయంలో అధికంగా వుంటాయి.

ఘ) సంతాల జనజాతి ప్రజలు..........................భాష మాట్లాడతారు.

ఙ) రక్త సంబంధం గల కుటుంబాలలో..........................ఏర్పడుతుంది.

**4. కింది వానికి సరైన వాక్యాల ప్రక్కన (✓) గుర్తును, తప్పున వాటి ప్రక్కన (×) చేర్చండి.**

క) వ్యక్తిగత కుటుంబంలో తల్లి, తండ్రి, చిన్నాన్న, పెద్దనాన్న, పెద్దమ్మ, పిన్ని, వాళ్ల పిల్లలు వుంటారు.......... ☐

ఖ) సముదాయు మన్నది సహజంగా ఏర్పడుతుంది.................. ☐

గ) సమాజంలో వ్యక్తికి ఎటువంటి సంబంధం వుండదు.................... ☐

ఘ) కుటుంబం నుండి శిశువు అనేక గుణగణాలు నేర్చుకుంటాడు................. ☐

**5. ఎడమ ప్రక్కన గల పదాల మధ్య సంబంధాన్ని దృష్టిలో పెట్టుకొని కుడిప్రక్కన గత**

ఖాళీలను పూర్తి చేయండి.

క) తనయుడు . తండ్రి గోత్రం .. వివాహమైన కన్య .. ......................

ఖ) పోరజు .. కోరాపుట్ .. బోండా .. ..............................

గ) ఆత్మ నిర్భరత .. చిన్న సముదాయం ... సామాజిక రక్షణ ..........................

ఘ) కుటుంబం .. శాశ్వతమైనది .. రాజకీయ పార్టీ ......................

## మీ కోసం





- మీ ఊరు లేక ప్రాంతంలో గల క్లబ్ లేక సహాయ సంస్థ ముఖ్యుడిని కలిసి వారు చేస్తున్న పనుల జాబితాను తయారు చేయండి.
- మీ వంశంలోని పూర్వ పురుషుల పేర్లను రాయండి. అవసరమైనచో ఇంటిలోని పెద్ద వారిని అడగండి.
- టార్జన్ కథల పుస్తకాన్ని చదవండి. సమాజానికి దూరంగా వుంటే ఏమౌతుందో రాయండి.
-

2వ అధ్యాయం

# రాష్ట్రం



తరగతిలో పాఠం బోధించే విద్యార్థి ముందు ఉపాధ్యాయుడు పిల్లలకు ఒక ప్రశ్న అడిగాడు. గరిబ్‌రథ అని దేనిని అంటారు. మహేస్ సుమన్ లేచి తక్కువ డబ్బులుగల టికెట్‌తో ఎయిర్‌కండిషనర్ రైలులో ప్రయాణం చేయుటకు ఉపయోగించే రైలు బండిని గరీబ్‌రథ అంటారు అని చెప్పాడు. ఇది సాధరణంగా ఒక రాష్ట్ర రాజధాని నుండి మరొక రాష్ట్ర రాజధానికి నడిపిస్తుంటారు. జవాబు విని ఉపాధ్యాయుడు సంతోషించాడు ఇటువంటి రైలు సౌకర్యం మనం కోసం రాష్ట్రం చేస్తుంది అని ఉపాధ్యాయాడు చెప్పాడు.

దీని మీద విద్యార్థులు మన రాష్ట్రం అంటే ఏమిటి? అది మన కోసం ఏం చేస్తుంది అని ఆలోచించారు.

## రాష్ట్రం అంటే ఏమిటి ?

రాజనీతి శాస్త్రంలో రాష్ట్రం అన్నది ముఖ్యమైన విషయ వస్తువు. ఇది కేంద్ర బిందువు. మన సామాజిక జీవితంలో రాష్ట్రం పాత్ర చాలా ఎక్కువ. ఎందుకంటే ఇది అప్పటి కంటె మిక్కిలి శక్తివంతమైనది. సామాజిక, రాజకీయ సంస్థ ఇది ఒక రాజకీయ సంఘం. మనిషి పుట్టిన వెంటనే రాష్ట్రం యొక్క సభ్యుల జాబితాలో చేరిపోతాడు. రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది. అన్న విషయంలో సరైన జవాబు ఏమిటి అనేది చెప్పలేం కాని మానవ సృష్టితో పాటు రాష్ట్రం ఆవశ్యకత వుందని చెప్పవచ్చును. ఇది అన్ని కంటే శక్తివంతమైన సంస్థ అగుట వల్ల వ్యక్తులు సమూహాల మధ్య వివిధ కార్యక్రమాలను సమన్వయపరచు చుండును.

### మీకు తెలుసా ?

- అరిస్టాటిల్ అభిప్రాయం ప్రకారం కుటుంబం, గ్రాముల సమష్టి రాష్ట్రం ఏర్పడుతుంది.
- గెరనర్ అభిప్రాయం ప్రకారం స్థాయిభావంత ఒక నిర్దిష్టమైన భుభాగంలో అధిక మంది ప్రజల ఐక్యతలో ప్రభుత్వాన్ని ఏర్పరచుకునో సంప్రదాయాన్ని రాష్ట్రం అందురు.

రాష్ట్రం ద్వారానే ప్రతి వ్యక్తి తగిన విధంగా అభివృద్ధి చెందుసు. ఎందుకంటే సామాన్య వ్యక్తుల సర్వతోముఖాంభివృద్ధి కొరకు రాష్ట్రం అనేక సంక్షేమ ప్రణాళికలను తయారుచేసి, వాటిని అమలు చేస్తుంది. ఆరోగ్యవంతమైన జీవితం గడపాలనే ప్రతి వ్యక్తి కోరుకుంటున్నాడు. దీని మూలంగానే రాష్ట్రం ఏర్పడుటలో కారణం ఇమిడి వున్నది. రాష్ట్రం ఒక శాశ్వతమైన సంస్థ అగుటవల్ల, దీని అవసరం వల్లప్పుడు వుంటుంది. రాష్ట్రం యొక్క నీతి నియమాలు సామాజిక జీవితాన్ని గడిపేరు బలైపంగాను. ఉంచగలుగుతాయి. మానవుని కోరికలు అతన్ని రాష్ట్రంలో ఉండేదుకు నిర్వహించేస్తుంటాయి. అందుచేతనే ఇది అత్యంత అవసరమైన సంస్థ.

## రాష్ట్రం యొక్క కారకాలు -

### క) జనాభా -

రాష్ట్రం ఏర్పడుటకు జనాభా వుండాలి. ఎందుకంటే మనుష్యులు లేని ఎడారి, సముద్రం, జంతువులు నివేశించే అరణ్యాలతో రాష్ట్రం లేదు. ప్రజలు లేనిదే రాష్ట్రాన్ని ఊహించుకోలేరు. జనాభా విషయంలో ఎటువంటి నిర్ధిష్టమైన పరిమితి లేదు చైనా, ఇండియా, వంటి అత్యధిక జనాభా గల దేశాలు, మొనాకో, సన్‌మారిన్ వంటి అతి తక్కువ జనాభా గల దేశాలు కూడా రాష్ట్రంగా పరిగణింపబడినవి. అందుచేత ఒక రాష్ట్రం యొక్క జనాభాతో పాటు రాష్ట్రం, విస్తీర్ణం, వనరులు అనుసరించి రాష్ట్రం ఏర్పడుట మంచిది.

**మీకు తెలుసా ?**

- ప్లాటో అభిప్రాయాన్ని అనుసరించి రాష్ట్రం యొక్క జనాభా 5040 ఉండుట అవసరం.
- రూసో అభిప్రాయాన్ని అనుసరించి రాష్ట్రం జనాభా 10,000 ఉండవలసి ఉంటుంది.

### ఖ) విస్తీర్ణం -

జనాభా వలె ప్రతీ రాష్ట్రానికి ఒక నిర్ధిష్టమైన భూభాగం వుండవలసియున్నది. అది లేనిచో రాష్ట్రం ఏర్పడుట సాధ్యం కాదు అదే విధంగా దీనికి ఒక నిర్ధిష్టమైన సరిహద్దు వుండవలసియున్నది. నీరు, నేల, ఆకాశం, నదులు, సరస్సులు, ఖనిజపదార్థాలు మొదలైన వాటితో రాష్ట్రం పరిపాలన నిర్ణయించడం అవుతుంది. రాష్ట్రం కోసం భూమి అవసరం వున్నప్పటికి, దాని పరిమితి ఎంత అన్నదానిపై నిర్ధిష్టమైన పరిధి లేదు. ఇది రష్యా అమెరికా సంయుక్త రాష్ట్రాలు, చైనా చుట్టుకొలత వలే మిక్కిలి పెద్దదిగా వుండవచ్చును. లేక సన్‌మారిక్ వంటి అతి చిన్న చుట్టుకొలత గలదైనా కావచ్చును.

విస్తీర్ణం ఎక్కువైనచో ఏ ఏ సౌకర్యాలు వుంటాయో స్నేహితులతో చర్చించి రాయండి.

### గ) ప్రభుత్వం -

ప్రభుత్వం రాష్ట్రం యొక్క ఒక ముఖ్య అంగం. ఒక నిర్ధిష్టమైన భూభాగంలో ప్రజలు వున్నప్పటికీ ప్రభుత్వం లేనిచో దాన్ని రాష్ట్రం యొక్క ప్రభుత్వం అని చెప్పలేం. ప్రభుత్వమన్నది ఒక రాజకీయ సంస్థ అగుట వల్ల దాని ద్వారా రాష్ట్రం తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంది. వివిధ రంగాలను అమలు చేయగలుగుతుంది. ప్రభుత్వం ద్వారా రాష్ట్రం నిజమైన రుపాన్ని ప్రదర్శించగలుగుతుంది. ప్రభుత్వం లేనిచో రాష్ట్రంలో పరిపాలన జరగదు. ఎందుకంటే రాష్ట్రం యొక్క అన్ని అధికారాలు ప్రభుత్వం వద్ద వుంటాయి ప్రజల సామాజిక జీవనాన్ని నియంత్రిస్తుంటుంది. ఇంకా ప్రభుత్వం చట్టం ద్వారా నియంత్రణ, క్రమశిక్షణతో కూడిన పరిపాలన ప్రవేశపెట్టిన గులుగుతుంది. ప్రభుత్వం లేనిచో అరాచకత్వం పెరిగిపోతుంది. వ్యక్తుల స్థితిగతులు ఆపదలో పడతాయి.

### ఘ) సార్వభౌమత్వం -

సార్వభౌమత్వం రాష్ట్రంలో అన్నింటి కంటే అతి ముఖ్యమైన కారకం. ఇది రాష్ట్రం యొక్క జీవన శక్తి. ఈ బలంతో రాష్ట్రం ఇతర అన్ని సంఘాల కంటె వేరని తెలిసిపోతుంది. సార్వభౌమత్వం రాష్ట్రం యొక్క అన్నింటికంటె పెద్ద దానిపై మరి ఎటువంటి శక్తులు వుండవు. సార్వభౌమత్వ క్షమతను వినియోగించుకొని రాష్ట్రం తన దేశ పౌరులను, సంఘాలు సంస్థలు మొదలైన వాటిని నియంత్రించగలుగుతుంది. దీనితో పాటు స్వతంత్రంగా విదేశీ విధానాన్ని నిర్ణయించుకోగలుగుతుంది.

**మీకు తెలుసా ?**

- సార్వభౌమత్వం (   ) లాటిన్ పదమైన సూరులనస్ నుండి వచ్చింది. ఇది రాష్ట్రం సర్వోన్నతాధికారం. సార్వభౌమత్వాన్ని రెండు రకాలుగా విభజించడమైనది. అవి అంతరంగిక సార్వభౌమత్వం బాహ్యసార్వభౌమత్వం.
- అంతరంగిక సార్వభౌమత్వం బలంతో రాష్ట్రం వ్యక్తులు, పౌరులు, సంఘాలు పై నియంత్రణ కలిగి వుంటుంది.
- బాహ్య సార్వభౌమత్వం బలంతో రాష్ట్రం తన విదేశీ విధానాన్ని నిర్ణయించుకొంటుంది.

### రాష్ట్రం, ఉత్పత్తి, వికాసం -

రాష్ట్రం ఎప్పుడూ, ఎలా ఉత్పత్తి అయ్యింది అన దానికి నిర్దిష్టమైన చారిత్రక ప్రామాణాలు లేవు దీని ఉత్పత్తిని గూర్చి చేసుకుంటున్నవన్ని కేవలం ఉ పోజనితాని దీని గుర్చి దిగువున వివరించడమైనది. రాష్ట్ర ఉత్పత్తిని గూర్చి ఒక ప్రాచీన అభిప్రాయం గలదు. దీన్ని అనుసరించి రాష్ట్రం దేవుని ద్వారా ఏర్పడింది. దీన్ని పరిపాలించుటకై దేవుడు రాజులను పంపించాడు. రాజులు దేవుని యొక్క ప్రతినిధులు. ఈ అభిప్రాయాన్ని అనుసరించి ప్రాచీన కాలం నుండి అనేక మంది రాజులు నిరంకుశులై ప్రజలను అనేక విధాలుగా పీడించెడివారు.

- క్రైస్తవ మతలోని పాత టెష్టమెంటు, హిందూమతంలోని మనుస్మృతి, మహాభారతంలందు రాష్ట్రం భగవంతుని సృష్టిగా చెప్పబడినది.
- భగవంతులు ద్వారా రాష్ట్రం ఏర్పడింది. ఈ అభిప్రాయాన్ని ఈశ్వరీయ సృష్టి తత్వం అందురు.

రాజు నిశంకుశుడైనచో ప్రజలను కలిగే నష్టాలు. ఏమిటో అలోచించి రాయండి.

మరొక అభిప్రాయాన్ని అనుసరించి శక్తి లేక యుద్ధం ద్వారా రాష్ట్రం ఏర్పడుతుంది. ప్రాచీన కాలంలో కొన్ని తెగల వారు బలప్రయోగం చేసి ఇతరులును వసపరుచుకి నేడివారు. మరికొన్ని శక్తివంతమైన రాష్ట్రాలు బలహీనమైన రాష్ట్రాలును ఓడించి వారి రాజ్యలను తమ రాజ్యంలో కలుపుకొనెను. దీని వల్ల వారి సామ్రాజ్య సరిహద్దును పెరిగేవి. నోరున్న వాడిదే ఉరు అనేది సమాజంలో వాడుకలో వుండేది. అందుచేత యుద్ధ వల్ల లేక శక్తి ప్రయోగం వల్ల రాష్ట్రం ఏర్పడుతుందని భావించవచ్చు.

**మీకు తెలుసా ?**

- యుద్ధం లేక శక్తి ప్రయోగం ద్వారా రాష్ట్రం ఏర్పడుటను శక్తిత్వం అందురు.
- ఇంటువంటి విధానం ప్రాచీన కాలంలో వుండేది.

తండ్రీ లేక తల్లి యొక్క అధికారం నుండి రాష్ట్రం ఏర్పడుతుంది అని మరొకవాదం అగును ఈ వాదాన్ని అనుసరించి ప్రాచీన కాలంలో వివిధ సాధనాలలో పితృకేంద్ర, మాతృకేంద్ర కుటుంబాలు ఏర్పడినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. తండ్రీ లేక తల్లి కుటుంబంలో ముఖ్య వ్యక్తిగా వుండెను. కుటుంబంలో ముఖ్యునిగా మిగిలినవారు వీరి అదేశాలను మన్నించెడివారు. కుటుంబం నుండి వంశం, వంశం నుండి సంఘం, ఏర్పడ్డాయి. ఈ సంఘం నుండి రాష్ట్రం ఏర్పడింది. తండ్రీ లేక తల్లి యొక్క అధికారం రుపాంతరం చెంది రాష్ట్రం ఏర్పడిందని చెప్పవచ్చును.

- తండ్రి లేక తల్లి యొక్క అధికారం మార్పు కోసం రాష్ట్రం ఏర్పడ్డది. ఇటువంటి అభిప్రాయాన్ని మాతృస్వామ్యం లేక పితృ స్వామ్యం అని అందురు.

మీ కుటుంబంలో నాన్న, అమ్మ, ఏమేమి చేస్తుంటారో రాయండి.

తండ్రీ లేక తల్లి యొక్క అధికారం లేక నాయకత్వం రూపాంతరం చెందిరాష్ట్రం ఏర్పడుతుంది. ఈ వాదాన్ని పితృశాసిత, మాతృశాసిత సిద్ధాంతం అంటారు. రాష్ట్రం సృష్టికి సంబంధించిన మరికొంతమంది అభిప్రాయాలు కూడా గలవు. వారి అభిప్రాయంననుసరించి సామాజిక అంగీకారం నుండి రాష్ట్రం ఉత్పత్తి అవుతుంది. వారి సాదనను బట్టి సృష్టి యొక్క ప్రాచీన దశలో ఎటువంటి సమాజం లేక రాష్ట్రం లేదు. అప్పుడు నివసించే ఆదిమానవులు సరళమైన జీవనవిధానం కలిగియుండిరి. ఈ స్థితిని మానవులు ప్రాచీన స్థితి అందురు. తర్వాత వారి మధ్య కలహాలు వచ్చాయి, వారు నోరున్న వారిదే ఉపి లేక బలమున్న వారిదే భూమి నీతి అవలంబించి దాని ఫలితంగా వారు అతి కష్టంగా బ్రతికేవారు. క్రమంగా ఈ స్థితిని భరించలేని స్థాయికి చేరుకున్నది. అప్పుడు తమ సంపదను జీవితాలను కాపాడుకొనుటకు శాంతి భద్రతను కాపాడుకొనుటకు సామాజిక అంగీకారంతో రాష్ట్రాన్ని ఏర్పరచుకున్నారు.

**మీకు తెలుసా ?**

- మానవుడు అంగీకారం ద్వారా రాష్ట్రం ఏర్పడుతుంది. దీన్ని సామాజిక అంగీకారవాదం అంటారు.
- ఆంగ్ల వేదాంతి హాబ్స్, లక్, ఫ్రెంచి వేదాంతి రూసోలు సామాజిక అంగీకారవాదాన్ని సమర్థించారు.

మరికొంతమంది రాష్ట్రం ఉత్పత్తిని గూర్చి భిన్నంగా ఆలోచిస్తున్నారు రాష్ట్రం అన్నది క్రమ వికాసం ద్వారా ఏర్పడిందని వారి భావన వాటిని గూర్చి తెలుసుకుందాం.

### రక్త సంబంధం -

రాష్ట్రం యొక్క క్రమ వికాసంలో కుటుంబ పాత్ర అత్యంత ప్రాముఖ్యత గలది. రక్త సంబంధంతో కుటుంబం అభివృద్ధి చెంది క్రమంగా వంశం, సంఘం ఉత్పత్తి అవుతున్నాయి ఈ సంఘమే చివరకు రాష్ట్రంగా పరిణమిస్తుంది.



**మతం -**

అతి ప్రాచీన కాలంలో మత సహాయంతో ఐకమత్య భావాన్ని ఏర్పరచుకొని ప్రజలు ఒక నిర్దిష్ట ప్రాంతంలో నివసించెడివారు. కావున ధార్మిక ఐక్యత వల్ల రాష్ట్రం ఏర్పడింది.

**శక్తి -**

ప్రాచీన కాలంలో శక్తిని ఉపయోగించుకొని కొన్ని రాష్ట్రాలు నిర్మాణం జరిగింది. రాజులు యుద్ధాలు చేసి సరిహద్దులను గించుకొనేవారు. శక్తి రాష్ట్రం యొక్క స్థితిని నిర్ణయిస్తుంది.

**వ్యక్తిగత సంపద -**

సంచార జీవనం విడిచిపెట్టి మానవుడు ఒక సమయంలో వ్యక్తిగత యజమాని అయ్యాడు. దానికి తోడు జనాభా పెరిగింది. ఈ వ్యక్తిగత సంపద రక్షణకై రాష్ట్రం అవసరం ఏర్పడింది. కావున రాష్ట్ర క్రమవికాసం కొరకు వ్యక్షిగత సంపద ఒక ముఖ్యపాత్రను పోషించింది.

**రాజకీయ విధానం -**

రాష్ట్రం ఏర్పడుటకు రాజకీయ భావన లేక కోరిక ముఖ్య కారకంగా అంగీకరించవలసి వుంటుంది. ఈ భావన లేక కోరిక ద్వారా రాష్ట్రం సృష్టి జరుగుతుంది. కాలం ముందుకు పోతుండడం తోపాటు మానవుని రాజకీయ భావన కూడా ముందుకు సాగింది. ఈ భావన ద్వారా అతడు తన మౌళిక అధికారాలు, సామాజిక సంగఠిత జీవనం కూడా తెలుసుకున్నాడు. రాష్ట్రం ద్వారా మానవుని సర్వతోముఖా అభివృద్ధి జరిగింది.

కావున వివిధ పర్యాయాలుగా రాష్ట్రం యొక్క క్రమవికాసం జరిగి నేటి ప్రజాస్వామ్య మార్గం ద్వారా అనేక రాష్ట్రాల నియంత్రణ జరుగుతుంది.

**రాష్ట్ర యొక్క కార్యక్రమాలు -**

ఈనాడు ప్రపంచంలో అధిక భాగం రాష్ట్రాలు తాను ప్రజాసంక్షేమ రాష్ట్రాలుమనే చెప్పుకుంటున్నాయి. దాని కోసం అతి సామాన్య ప్రజలకొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఈ ప్రజాసంక్షేమ రాష్ట్రం యొక్క కార్యక్రమాలను రెండు భాగాలుగా విభజించవచ్చును. అవి (1) బాధ్యతాయుతమైన కార్యక్రమాలు, **(2) ఇచ్ఛాధీన కార్యక్రమాలు.**

- బాధ్యతాయుతమైన కార్యక్రమాలు -
  దేశంలో శాంతి భద్రతలను నెలకొల్పి ప్రజల ధన ప్రాణాలను కాపాడుట.
- దేశాన్ని బాహ్య శత్రువుల నుండి కాపాడుట.
- ఉత్తమ విదేశీ విధానాన్ని అనుసరించి ఇతర దేశాలతో సంబంధాలు నెలకొల్పుట.
  ప్రజలకు తగిన న్యాయంను అందజేయుటకై న్యాయ వ్యవస్థలను నెలకొల్పుట.

**మీకు తెలుసా ?**

రాష్ట్రం స్థితి, వ్యక్తులు రక్షణ, దేశ స్వాతంత్ర్య రక్షణ కొరకు రాష్ట్రం చేయు కార్యక్రమాలను బాధ్యతయుతమైన కార్యక్రమాలు అందురు.

- ఇచ్ఛాధీన కార్యక్రమాలు -
- పరిశ్రమలను నియంత్రించుట
- వ్యవసాయంను ఆధునీకరించుట, సహకార, సంస్థలను అభివృద్ధి చేయుట.
- అత్యవసర వస్తువులను తగిన ధరలకు అందించుట.
- విద్య ఆరోగ్యం ఉన్నతికై వివిధ కార్యక్రమాలు చేపట్టుట, అందుకు తగిన చర్యలు తీసుకొనుట.
- రవాణా సమాచార విభాగాలను తగిన విధంగా నిర్వహించుట.
- ఆర్థిక ప్రణాళికల ద్వారా మానవ వనరులను తగిన విధంగా వినియోగించుకొనుట.
- బలహీన తరగతులకు చెందిన ప్రజల కొరకు ఆర్థిక, సామాజిక వ్యవస్థలను నెలకొల్పుట.
- వృద్ధులు, తల్లి దండ్రులు లేని అనాధుల కొరకు సామాజిక రక్షణ కలిగించుట.
- వ్యక్తుల హక్కులను కాపాడుట మొదలైనవి.



ప్రజా సంక్షేమ పై చూసే కార్యక్రమాలను ఇచ్ఛాదిన కార్యక్రమాలు అందురు.




ప్రభుత్వం మీ ప్రాంతాలలో ఏ ఏ సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నదో తెలుసుకొని రాయండి.

ప్రజల ఉన్నతికై రాష్ట్రం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతుంది. ఈ కార్యక్రమాలు వివిధ సమయాలలో ప్రజల అవసరాలను బట్టి వేరు వేరుగా వున్నాయి. ఈ నాడు జాతీయ విద్య ఆరోగ్యం, ఆర్థిక విధానం, సామాజిక రక్షణ వంటి అనేక ప్రణాళికలపై భాధ్యతలు గలవు. ఈ కార్యక్రమాలన్నింటిని సక్రమింగా నిర్వహించగలిగనచో ప్రజలు అనేక విధాలుగా అభివృద్ధి చెందగలుగుతారు.

## మనం ఏం తెలుసుకున్నాం ?

- రాష్ట్రం అన్నది రాజకీయ విధానంలో వస్తువు. ఇది కేంద్ర బిందువు.
- రాష్ట్రం ద్వారా ప్రతి వ్యక్తి తగినంత అభివృద్ధి చెందుతున్నాడు.
- జనాభా, విస్తీర్ణం, ప్రభుత్వం, సార్వభౌమత్వ, ఈ నాలుగు కారకాలతో రాష్ట్రం ఏర్పడుతుంది.
- రాష్ట్రం భగవంతుని వల్ల, శక్తి, సామాజిక అంగీకారం, తల్లిదండ్రులు కర్తవ్యం, క్రమ శిక్షణ ద్వారా ఏర్పడిందని చెప్పవచ్చును.
- సాధారణంగా రాష్ట్రం కార్యక్రమాలు 2 రకాలు అవి (1) భాధ్యతాయుతమైనవి, (2) ఇచ్ఛాదనమైనవి.

## అభ్యాసం

1. కింది ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

క) రాష్ట్రాన్ని రాజకీయ విజ్ఞానంలో ముఖ్య విషయాలు వస్తువని ఎందుకు అందురు?

ఖ) రాష్ట్రం ఒక అత్యంత అవసరమైన సంస్థ అనుటకు కారణం ఏమిటి ?

గ) రాష్ట్రం ఏ ఏ కారకాతో ఏర్పడుతుంది?

ఘ) సార్వభౌమత్వం అనగానేమి? దీన్ని రాష్ట్రం ఏ ఏ రంగాంలో ప్రయోగిస్తుంది.

ఙ) శక్తి ద్వారా రాష్ట్రం ఏ విధంగా ఏర్పడుతుంది?

చ) సామాజిక అంగీకారం అనగా నేమి? దాని అవసరమేమిటి?

ఛ) వ్యక్తిగత సంపదలు రాష్ట్రం నిర్మాణంలో ఎలా ముఖ్య పాత్ర నిర్వహించాయి?

జ) రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలను ఎన్ని భాగాలుగా విభజింపవచ్చు, అవి ఏవి?

2. గీతలున్న పదాలను మార్చకుండా తప్పులున్నచో సరిదిద్ది రాయండి.

క) రాష్ట్రం అనేది ఒక వృత్తి ఆధారిత సంఘం.

ఖ) మొనాక్ ఒక అధిక జనాభా గల దేశం.

గ) ప్రభుత్వం ఒక ధార్మిక సంస్థ.

ఘ) సంఘం నుండి కుటుంబం పుట్టింది.

ఙ) పరిశ్రమల నియంత్రణ రాష్ట్రం యొక్క భాధ్యతాయుతమైన కార్యక్రమం.

3. గీతలున్న పదాలను మార్చకుండా తప్పులున్నచో సరిదిద్ది రాయండి.

క) రాష్ట్రం ఒక తాత్కాలిక సంస్థ.

ఖ) ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా పర్యవేక్షిస్తుంటుంది.

గ) ఆది మానవులు సరళ జీవితం గడుపు కాలానికి మానవ కృత్రిమ స్థితి అందురు.

ఘ) రాష్ట్రం ఉత్పత్తిని గూర్చి చెప్పినవన్ని శాస్త్రీయ సంబంధమైన ఆధారాలే.

ఙ) మతం ద్వారా వికాస భావం ఏర్పడుతుంది.

చ) దేశంలో శాంతి భద్రతను కాపాడుకోవడం ఇచ్ఛాధీన కార్యక్రమం అగును.



## మీ కోసం




- మీ ప్రాంతంలో పేదవారి అభివృద్ధికై ప్రభుత్వం ఏ ఏ పనులు చేస్తున్నదో తెలుసుకొని రాయండి.

  వివిధ రాష్ట్రముల సంస్థల బొమ్మలను సంపాదించి ఆల్బమ్ తయారు చేయండి.
-

3వ అధ్యాయం

# ప్రభుత్వం

విశ్వజిత్తు, మొనికా ఇద్దరు అక్కతమ్ముల్లు, మొనికా పెద్దది. విశ్వజిత్తు చిన్నవాడు. ఒక రోజు ఉదయాన్నే వాళ్ళ అమ్మ ఈ రోజు నాన్నగారు ఇంట్లో లేరు. మీరిద్ధరు బజారుకు వెళ్ళి చేపలు తెండి అని చెప్పెను. ఇద్దరూ బజారుకి వెళ్ళారు. దారిలో అందమైన రోడ్డును చూసి అక్కా మన ఊరులో ఇంతమంచి రోడ్డు లేదు ఇంత మంచి రోడ్డు ఎవరు నిర్మించారు అని అడిగాడు. ప్రభుత్వం అని చెప్పింది అక్క ప్రభుత్వం అంటే ఏమిటి? ప్రశ్న విశ్వజిత్తుకు కలిగింది. ప్రభుత్వం అంటే ఏమిటి అది ఎక్కడ వుందో తెలుసుకుందా రండి.



## ప్రభుత్వం అంటే ఏమిటి ?

ప్రభుత్వం రాష్ట్రం యొక్క అతి ముఖ్యమైన అంగం. దీని సహాయంతో రాష్ట్రం పరిపాలన జరుగుతుంది. ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికై వివిధ ప్రణాళికల ద్వారా పని చేస్తున్నది. అవి రాకపోకలకై రోడ్ల నిర్మించుట, వాటిని మరమ్మత్తు చేయుట, పట్టణాలు, పల్లెలకు విద్యుత్ అందజేయుట, ప్రజలకు వ్యవసాయానికి, వ్యాపారాలకు అవసరమయ్యే అప్పులు చేయుట, ఇచ్చుట, విద్యాభివృద్ధికై పాఠశాల భవనాలు నిర్మాణం మొదలైనవి. ఈ ప్రణాళికలను అమలు జరుపుచుండుట వల్ల ప్రజలు అనేక విధాలుగా అభివృద్ధి చెందుతారు. ప్రభుత్వం దేశ సరిహద్దులను భద్రత నెలకొలిపి బైట నుండి శత్రువులు దేశంలోనికి ప్రవేశించకుండా రక్షిస్తుంది. ఇతర దేశాలతో మంచి సంబంధాలను నెలకొలిపి స్నేహంగా వుంటాయి. దీని వల్ల దేశాభివృద్ధి జరుగుతుంది. ఇవి కాకుండా ప్రభుత్వం ప్రజల కొరకు తగిన పరిమాణంలో ఆహారాన్ని అందజేసి వ్యవస్థను నిర్వహిస్తున్నది. ఆరోగ్య రక్షణకై ఆసుపత్రులు నిర్మిస్తున్నాది. వివిధ రకాల ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలు సహాయంతో ఆపదలో వున్న వారిని అన్ని విధాలా

### మీకు తెలుసా ?

ప్రభుత్వం చేయు కొన్ని కార్యక్రమాలు -

- దారిద్ర్యయు సీమా రేఖకు దిగువున వున్న నిరుపేదలకు ఇల్లు కట్టి ఇస్తున్నది.
- అందరికి ఉపాధిని కల్పిస్తున్నది.
- జాతి, మత, భాషా భేదం, లేకుండా అందరికి రక్షణ కల్పిస్తున్నది.
- పేదలకి నిర్మాణాలకు కృషి చేస్తున్నది.
  ధరల నియంత్రణ చేస్తున్నది.
  మీ ప్రాంతంలో ప్రభుత్వం ఏ ఏ పనులు చేస్తున్నదో రాయండి.
- 
- 

ఆదుకుంటుంది. వీటికి తోడు కోర్టులు, కచేరీల ద్వారా ప్రజల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిస్తుంది. ప్రజలు సుఖశాంతులతో జీవించుటకు అవసరమయ్యే అన్ని చర్యలు తీసుకుంటుంది.

- వరదలు, దుర్భిక్షం సమయాలలో ఒడిషా ప్రాంతాల ప్రజలకు అధిక నష్టం జరుగుతున్నది. ఈ సమయంలో ప్రభుత్వం ప్రజలకు అనేక విధాలుగా సహాయాన్ని అందజేస్తుంది. ప్రభుత్వ సహాయం వల్ల ప్రజలు జీవించగలుగుతున్నారు ప్రభుత్వం లేనిచో ప్రజలు అనేక ఆపదలకు గురౌతారు.

మీ ప్రాంతంలో ప్రభుత్వం ఏఏ ప్రజోపకార కార్యక్రమాలు చేస్తుందో రాయండి.

ప్రజా సంక్షేమానికై ప్రభుత్వం శాసనాలు తయారు చేస్తున్నది. పబ్లిక్ ప్రదేశాలలో పొత్రగ కుండుట వాహనాలు నడుపుతున్నప్పుడు ప్రక్క వారితో మాట్లడకుండుట, హెల్మెట్ ధరించుట మొదలైనవి ఇట్టివి. వీటిని సామాన్య ప్రజలు పాటించినచో శిక్షింపబడుదురు. అందుకు తగిన చట్టాలు చేయబడినవి. దేశంలో ప్రభుత్వం లేనిచో శాంతి భద్రతలు నశించిపోతాయి. అరాచకత్వమేర్పడును దీని ఫలితంగా దేశ ప్రగతి సరిగా జరగదు.

మీ ప్రాంతంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న మరికొన్ని కార్యక్రమాలను ఒక జాబితాగా రాయండి.

ప్రభుత్వం వివిధ కార్యక్రమాల పర్యవేక్షణకై కొన్ని సంస్థలను ఏర్పరచియున్నది. వాటిలో పోష్టాఫీసు, స్కూలు, బ్లాక్‌డేవలప్‌మెంట్ ఆఫీసు, హైకోర్టు మొదలైనవి కొన్ని, వీటి ద్వారా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలు ఉన్నతికై కృషి చేస్తున్నది.



హైకోర్టు



సచివాలయం

ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేస్తూ ప్రజలను అన్ని విధాలా ఉన్నత మార్గంలో నడిపించుటకై కృషి చేస్తున్నది. దీన్ని బట్టి చూడగా రాష్ట్రానికి ప్రభుత్వం ఎంత అవసరమో తెలుస్తున్నది. ప్రభుత్వం రాష్ట్రంలో బాధ్యతాయుతమైన భాగం. ప్రపంచంలో వివిధ దేశాలలో రాజకీయాలు, ఆర్థిక స్థితుల ఆధారంగా ప్రభుత్వాలు ఏర్పడుతుంటాయి ఈ ప్రభుత్వాలు వేరు వేరు స్వరూపాలు కలిగి వుంటాయి. వాటిని గూర్చి వివరంగా తెలుసుకుందాం.

## పార్లమెంటరీ ప్రభుత్వం -

కొన్ని దేశాలలో రాష్ట్ర పాలనకై పార్లమెంటరీ ప్రభుత్వం వుంది. ఈ ప్రభుత్వంలో వ్యవస్థాపక, కార్యనిర్వాహక వ్యక్తుల ద్వారా ప్రభుత్వం పని చేస్తుంది. ఇందులో కార్యనిర్వాహక, వ్యవస్థ ఒక ముఖ్యమైన అంశం కార్యనిర్వహక వ్యవస్థ వ్యవస్థాపక వ్యవస్థకు జవాబుదారిగా వుండెను. వ్యవస్థాపిక వ్యవస్థలోని సభ్యులు లేక విధాన సభ సభ్యులు సాయాన్ని ప్రజల ద్వారా ప్రత్యక్షంగా పొందుతారు. వీరు వివిధ రకాల కార్యక్రమాలను గూర్చి ప్రజలకు జవాబుదారులుగా వుంటారు. వ్యవస్థాపిక వ్యవస్థలో సభ్యులు లేక విధాన సభ సభ్యులు సాయాన్ని ప్రజల ద్వారా ప్రత్యక్షంగా పొందుతారు. వీరు వివిధ రకాల కార్యక్రమాలను గూర్చి ప్రజలకు జవాబుదారులుగా వుంటారు భారతదేశం, జపాన్, లందు ఇటువంటి ప్రభుత్వాలు వున్నాయి.

మీ ప్రాంతంలో ఏ ఏ ప్రభుత్వకార్యాలయములు ఉన్నవో వాటి పేర్లు మరియు అచ్చట జరుచున్నటు వంటి పనులు గురించి వ్రాయుము.

మీకు తెలుసా ?

- పార్లమెంటరీ ప్రభుత్వంలో రాష్ట్రపతి పదవి అలంకార ప్రాయంగా వుంటుంది.
- ప్రధానమంత్రి నాయకత్వంలో మంత్రిమండలి ద్వారా పరిపాలన జరుగుతుంది.
- మంత్రులు తమ తమ శాఖలను నిర్వహిస్తుంటారు మంత్రిమండలి పార్లమెంటుసకు సాముహిక భాధ్యత వహిస్తుంది.

మీ ప్రాంతంలోని పార్లమెంటు సభ్యులు ప్రజల కోసం ఏ ఏ పనులు చేస్తున్నారో తెలుసుకొని రాయండి.

## అధ్యక్షతరహా ప్రభుత్వం -

ఈ విధమైన పరిపాలన వ్యవస్థలో రాష్ట్రపతి రాష్ట్రంలోనూ, ప్రభుత్వంలోనూ ముఖ్యవ్యక్తి అతని పేరుతో పరిపాలన జరుగుతుంది. రాష్ట్రపతి లేక అధ్యక్షుడు కార్య నిర్వహక వ్యవస్థలో ముఖ్యుడు. అతడు ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడతాడు. అతడు వివిధ రకాల మంత్రులను నియమిస్తాడు వారికి వేరు వేరు శాఖలను కేటాయిస్తాడు. వారి ద్వారా పరిపాలన కొనసాగిస్తుంటాడు.

మీకు తెలుసా ?

- అధ్యక్షరహిత ప్రభుత్వంలో రాష్ట్రపతి వ్యవస్థాపక సభ సభ్యుడు కాదు.
- రాష్ట్రపతి నియమించిన మంత్రులు తనకు భాధ్యులవుతారు?
- ఈ ప్రభుత్వంలో వ్యవస్థాపక సభ, రాష్ట్రపతిగాని, అతని మంత్రులను గాని తీరిగంచలదు

రాష్ట్రపరిపాలనలో అత్యున్న అధికారం రాష్ట్రపతికి వుంటుంది. ఈ పాలనలో వ్యవస్థలకు, కార్య నిర్వాహక వేరువేరుగా వాటి వాటి పనులు చేస్తుంటాయి. రాష్ట్రపతి, అతడు నియమించిన మంత్రుల వ్యవస్థాపక సభకు భాధ్యత వహించాల్సిందిగా వుంటుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఫ్రాన్సు, శ్రీలంక, బ్రెజిల్ మొదలైన దేశాలలో ఇటువంటి ప్రభుత్వాలు గలవు.

రాష్ట్రపతి అన్ని రకాల అధికారాలు అనుభవించుట ద్వారా కలిగే లాభాలు నష్టాలు గూర్చి తెలుసుకొని రాయండి.

### ఏకైక (యూనిటరి) ప్రభుత్వం -

ఏదైనా ఒక దేశంలో అధికారాలన్ని ఒకే ప్రభుత్వం లేక కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉండునో అట్టి ప్రభుత్వాన్ని ఏకైక ప్రభుత్వం అందురు. ఇంటువంటి రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థను అధిక వలవంతను చేయుటకై దేశాన్ని కొన్ని ప్రాంతాలుగా విభజించారు. ఈ ప్రాంతాలలో ప్రాంతీయ ప్రభుత్వాలు వుంటాయి. ఇవి కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రాంతీయ ప్రభుత్వాలు తను ప్రాంతాల అభివృద్ధికై కొన్ని అధికారాలు గలవు. ప్రాంతీయ ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పాలన చేస్తుంటాయి ఇంగ్లాండు, ఫ్రాన్సు మొదలైన దేశాలలో ప్రభుత్వం గలవు.

**మీకు తెలుసా ?**

ఇటలీ, జర్మనీ, బెల్జియం, జపాన్, ఇరాన్ వంటి దేశాలలో ఏకైక ప్రభుత్వం గలవు. ఇటువంటి ప్రభుత్వాలు గల మరికొన్ని దేశాల పేర్లు తెలుసుకొని రాయుండి.

- 
- 
- 

### ఫెడరల్ ప్రభుత్వం -

ఫెడరల్ ప్రభుత్వంలో రెండు రకాల ప్రభుత్వాలు వుంటాయి. దేశ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం వుంటాయి. ప్రతీ సంవత్సరం దేశంలోని రాజ్యాంగాన్ని అనుసరించి స్వతంత్ర స్థాయిలో పరిపాలన జరుగుతుంది. రెండు ప్రభుత్వాలకు కూడా వ్యవస్థాయిక కార్య నిర్వాహక, న్యాయాధికారాలు వుంటాయి. భారతదేశం, రష్యాలందు ఇటువంటి ప్రభుత్వాలు గలవు.

**మీకు తెలుసా ?**

- రాజ్యాంగాన్ని అనుసరించి ఫెడరల్ ప్రభుత్వం ఏర్పడింది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన వుంటుంది.
- అన్ని ఫెడరల్ ప్రభుత్వాలలో అధికారాల విభజన ఒక విధంగా వుండక పోవచ్చు.



### రాజశాసన ప్రభుత్వాలు -

అన్నింటికంటే అతి ప్రాచీనమైన వ్యవస్థ రాజశాసన ప్రభుత్వ వ్యవస్థ. ఈ పరిపాలనలో వంశపారంపర్యంగా పరిపాలకులు వస్తుంటారు. వారసత్వంగా రాజు తరువాత అతని పెద్ద కొడుకు రాజౌతాడు. అన్ని విధాలుగా అధికారాలు రాజాధీనంలో వుండును. దేశంలోని అన్ని చట్టాలు రాజునకు లోబడి వుంటాయి. దేశంలోని అన్ని ప్రాంతాలు రాజునకు లోబడివుంటాయి. ఈ పరిపాలనా వ్యవస్థలో రాజు నిర్ణయాన్ని అందరు అంగీకరించవలసిదిగా వుంటుంది.

రాజు చట్టాలను తయారు చేసి, వాటిని అమలు చేయడమయ్యేది. చట్టాన్ని మన్నించి వారిని విచారించి

శిక్ష విధిస్తుంటాడు. ప్రజాస్వామ్యం వల్ల రాష్ట్ర ప్రజలకు జవాబు దారి ప్రాచీన కాలం నుండి ఫ్రాన్స్, టర్కి మొదలైన దేశాలలో ఇట్టి పరిపాలన గలదు.

ఒక వేళ మీరు రాజు అయితే ఏం చేస్తారో రాయండి.

## ప్రజాస్వామ్య ప్రభుత్వం -

ఆధునిక యుగంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అనేక దేశాలలో గలవు. ఈ పరిపాలనా విధానం బట్టి యొక్క వున్నవారిని స్వేచ్ఛగా ఓటు వని రాజకీయ పార్టీ ప్రతినిధులతో తమకు ఇష్టం వచ్చిన వారిని ఎన్నుకొంటారు మెజారిటీ వచ్చిన పార్టీ సభ్యులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తారు. ఈ ఎన్నికైనప్రతినిధులు వివిధ కార్యకలాపాలతో తమకు ఎన్నుకున్న ప్రజలకు జవాబు దారిగా వుంటారు. ఈ నాడు భారతదేశం, పాకిస్థాన్ మొదలైన దేశాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు గలవు.

**మీకు తెలుసా ?**

- ప్రజాస్వామ్యం అనగా డెమోక్రసి. ఇది రెండు పదాలైన గ్రీక్ పదాలైన డెమస్, క్రటస్‌ల నుండి పుట్టింది.
- ప్రజాస్వామ్యమన్నది ప్రజపరిపాలన.
- ప్రభుత్వం సరిగా పని చేయనచో ప్రజలు ప్రభుత్వాన్ని మార్చి వేయగలరు.
- ప్రజస్వామ్యంలో సర్వాధికారం ప్రజలు చేతిలో వుంటుంది.
- ప్రజస్వామ్యంలో జాతి, మత, భాషా, భేదం లేకుండా ప్రజలంతా ఒకటే అందరూ సమానమైన సదుపాయాలు, అధికారాలు అనుభవిస్తారు.
- మన దేశంలో 18 సంవత్సరాలు వయసు దాటిన పౌరంతో ఓటు వేసిన అధికారాన్ని కలిగియున్నారు.

నీవు ప్రజాప్రతినిధిగా ఎన్నికైనచో ప్రజల కోసం ఏం పనులు చేస్తావో రాయుము.

వేరువేరు దేశాలలో వేరు వేరు విధాలైన ప్రభుత్వాలు పరిపాలిస్తున్నాయి. అయినప్పటికీ ప్రతి ప్రభుత్వంలో కొన్ని మంచి ఫలితాలతో పాటు తప్పులు కూడా వుంటున్నాయి. సాంప్రదాయం, ప్రజల ఆవశ్యకతను ఆధారంగా చేసుకొని వేరు వేరు దేశాలలో వేరు వేరు విధాలుగా పరిపాలన చేస్తున్నాయి.

### మనం ఏం నేర్చుకున్నాం -

- ప్రభుత్వంలో రాష్ట్రం విడదియరాని ఒక భాగం.
- రాష్ట్ర పరిపాలన కోసం ప్రభుత్వం ఏర్పడుతుంది.
- ప్రభుత్వం చేసే వివిధ కార్యక్రమాలు.
    - వివిధ ప్రణాళికల ద్వారా కార్యక్రమాలు జరుగుతాయి.
    - ప్రజోపకార్యాల ద్వారా ప్రజలకు మేలు కలిగిస్తుంది.
    - ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆదుకుంటుంది.

- వివిధ రకాల విధి విధానాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తుంది.
- వివిధ దేశాలతో సత్సంబంధాలు కలిగియుండి దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించుట.
- ఆసుపత్రులు, పాఠశాలలు, కలెక్టర్, కార్యాలయాలు, సచివాలయం, హైకోర్టు మొదలైన వాటిని ప్రభుత్వం స్థాపించి వాటి సహాయంతో అనేక ప్రజోపకరమైన కార్యక్రమాలు నిర్వహించుట.

**ప్రపంచంలో వేరు వేరు దేశాలలో వేరు వేరు రకాల ప్రభుత్వాలువున్నాయి -**

- పార్లమెంటరీ ప్రభుత్వం - భారతదేశం , జపాన్.
- రాష్ట్రపతి లేక అధ్యక్ష తరహ ప్రభుత్వం - అమెరికా, సంయుక్త రాష్ట్రాలు, ఫ్రాన్సు.
- ఏకైక ప్రభుత్వం - ఇండియా, ఫ్రాన్సు
- ఫెడరల్ ప్రభుత్వం - ఇండియా, రష్యా
- రాజరికపు ప్రభుత్వం - బ్రునేయి.
- ప్రజస్వామిక ప్రభుత్వం - భారతదేశం, పాకిస్థాన్

## అభ్యాసం

**1. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

క) ప్రభుత్వం ఎందుకు ఏర్పడింది?

ఖ) ప్రభుత్వం నిర్వహిస్తున్న కొన్ని ప్రజోపకార కార్యక్రమాలను ఉదాహరణివ్వండి?

గ) పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాలు ఏవి?

ఘ) అధ్యక్షతరహా ప్రభుత్వానికీ ఏకైక ప్రభుత్వానికి మధ్యగల భేదాలను రాయుండి?

ఙ) ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రజల యొక్క ప్రభుత్వం అనుటకు కారణం ఏమిటి ?

చ) ఫెడరల్ ప్రభుత్వం మరియు రాజరికపు ప్రభుత్వం మధ్య ఏది మంచిది ? ఎందుచేత ?

**2. కింది ప్రశ్నలకు ఒకటి లేక రెండు వాక్యాలలో జవాబును రాయండి.**

క) దేశాభివృద్ధికై అవసరమయ్యే వివిధ రకాల విధి విధానాలను ఎవరు ప్రవేశపెడతారు?

ఖ) ఏకైక ప్రభుత్వ పరిపాలనలో అధికారం ఎవరికి వుంటుంది?

గ) అధ్యక్షతరహా ప్రభుత్వంలో కార్యనిర్వహణ వ్యవస్థలో ముఖ్యుడెవరు?

ఘ) ఫెడరల్ ప్రభుత్వంలో గల రెండు రకాల ప్రభుత్వాలు పేర్లు రాయండి.

ఙ) ప్రజాస్వామ్య ప్రభుత్వంలో పరిపాలన ఎవరి ద్వారా జరుగుతుంది?

3. కింది వాక్యాలలో గీతలున్న పదాలను మార్చి తప్పులున్న వాటిని సరిదిద్ది రాయండి?

క) కుటుంబం ఒక ప్రభుత్వ సంస్థ.

ఖ) పార్లమెంటరీ ప్రభుత్వంలో కార్యనిర్వహణ న్యాయవిభాగంలో ఒక అంశం.

గ) అధ్యక్షతరహా పరిపాలనలో మంత్రులను వ్యవస్థాపక విభాగం నియమిస్తుంది?

ఘ) ఇంగ్లాండులో అధ్యక్షతరహా ప్రభుత్వం వుంది.

ఙ) ఏకైక ప్రభుత్వంలో అధికారం ప్రాంతీయ ప్రభుత్వంపై ఆధారపడి వుంటుంది.

చ) అధ్యక్షతరహా పరిపాలనలో మూడు రకాల ప్రభుత్వాలు వున్నాయి.

ఛ) భారతదేశంలో ఓటు వేయుటకు ప్రజలకు కనీసంగా 20 సంవత్సరాలు వయసు వుండాలి.

4. ప్రతి ప్రశ్న దిగువనున్న ఇచ్చిన జవాబులో సరైన దాని ఎంచి రాయండి.

క) రాష్ట్ర పరిపాలనకై ఏమిటి ఏర్పడును.

కుటుంబం సమాజం

సంఘం ప్రభుత్వం

ఖ) ఆధునిక యుగంలో అన్నింటి కంటె ప్రజామోదం పొందిన ప్రభుత్వం ఏది?

ప్రజస్వామ్యం ఏకైక

రాజరికం అధ్యక్షతరహా

గ) అధ్యక్ష తరహా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యుడెవరు?

వ్యవస్థాపిక రాష్ట్రపతి

కార్యనిర్వాహిక మంత్రి

ఘ) అన్నింటికంటె అతి ప్రాచీనమైన ప్రభుత్వం ఏది?

ప్రజస్వామ్యం రాజరికం

ఫెడరల్ ప్రభుత్వం అధ్యక్షతరహా

**5. కింది వాక్యంలో సరైన వాటి ప్రక్కన (✓) తప్పున్న వాటి ప్రక్కన (×) ను చేర్చండి.**

క) ప్రభుత్వం లేనిచో శాంతిభద్రతలు నశించిపోతాయి.

ఖ) పార్లమెంటరీ ప్రభుత్వంలో కార్యనిర్వహణ రాష్ట్రపతి ఆధీనంలో వుంటుంది.

గ) శ్రీలంకలో ఏకైక ప్రభుత్వ విధానం గలదు.

ఘ) అధ్యక్ష తరహా ప్రభుత్వంలో రాష్ట్రపతి పరోక్షంగా ఎన్నుకోబడును.

ఙ) ప్రజాస్వామ్యం అన్నది ప్రజా పరిపాలన.



## మీ గ్రామ పంచాయితీ



- మీ గ్రామ పంచాయితీ - మునిసిపాలిటీలో ప్రభుత్వం ఏ ఏ పనులు చేస్తుందో తెలుసుకొని రాయండి.
- మీ ప్రాంతంలో వున్న ఏదైన రెండు ప్రభుత్వ సంస్థలకు వెళ్లి వారు ప్రతీ దినం ఏం చేస్తుంటారో తెలుసుకొని రాయండి.

4వ అధ్యాయం

# స్థానిక స్వపరిపాలన

కొన్ని కాగితాలు పట్టుకొని అరవింద సంగీత ఇంటికి వెళ్లాడు. ప్రకాశ్ చేతిలో అన్ని కాగితాలు చూసి సంగీత ఆశ్చర్యపోయింది. ఇన్ని కాగితాలు ఎందుకు పట్టుకున్నావె? అని అడిగింది ఇది మన గ్రామంలోని ఓటరలిస్టు వచ్చే సోమవారం ఎన్నికలు. ఇందులో సర్పంచ్, వార్డు మెంబరు, పంచాయితీ సమితి మెంబరు, జిల్లా పరిషత్తు మెంబరు. ఎన్నిక జరుగుతుంది ఈ లిస్టులో వున్న మీరు నాన్నగారు, అమ్మగారు, తాతగారు ఓటు వేస్తారు. వారిని పట్టుకొని బూతు వద్దకు వస్తావు. అని చెప్పాడు అరవిందు. ఇంత మందికి ఒక్కరే ఎలా ఓటు వేసేది చెప్పు అని అడిగింది సంగీత అ విషయాలన్ని తెలుసుకుందా రండి



## స్వపరిపాలన అంటే ఏమిటి ?

మన దేశంలో అత్యున్నత పరిపాలనా విభాగాన్ని కేంద్ర ప్రభుత్వం అంటారు. ఈ ప్రభుత్వ ముఖ్య కార్యాలయం, ఢిల్లీలో వుంటుంది. మనది ఒడిశా రాష్ట్రం, దీన్ని ప్రభుత్వం అంటారు. ఈ ప్రభుత్వ ముఖ్య కార్యలయం భువనేశ్వరలో వుంటుంది. మన దేశంలో సుమారు ఆరులక్షల గ్రామాలు, అనేక పట్టణాలు వున్నాయి. ఇవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చాలా దూరంలో వుండి ప్రత్యక్షముగా పరిపాలనకు అందుబాటులో లేవు. అందుచేత మన దేశంలో పల్లెలు, పట్టణాలలో నివసించే ప్రజలు తమ అభివృద్ధి కొరకు తామే కృషి చేస్తూ ఆ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతాయి. పల్లెలు, పట్టణాలలోని



ప్రజలు వ్యక్తిగత బాధ్యత తీసుకొని చేయలేరు. అందుచేత వారు వారి ప్రతినిధులను ఎన్నుకొని ప్రజా సంహోయం ఏర్పరచుకొన్నారు ఈ ప్రజా సంఘాలు తమంతట తాముగా పరిపాలన చేయుటకు స్వపరిపాలన అంటారు. ఈ పరిపాలన వల్ల ప్రజలు అనేక దేశాల్లో స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తారు ప్రజస్వామ్యలోని విశేష గుణాన్ని తెలుసుకుంటారు.

ప్రజలు తమకు తాముగా పరిపాలించుకొనుట వల్ల ఏఏ స్థాయిలో సదుపాయాలు వున్నాయో స్నేహితులతో చర్చించి రాయండి.

మన దేశంలో ప్రతి వ్యక్తి అభివృద్ధికి గ్రామ స్థాయిలో ప్రణాళికలు, స్వపరిపాలన వ్యవస్థలో వేరు వేరు స్థాయిలో అమలు జరుగుచున్నాయి. వాటి ద్వారా ప్రజలు ప్రభుత్వానికి అనేక సలహాలను ఇస్తున్నారు ప్రభుత్వం వాటిని ఆధారంగా చేసుకొని వివిధ ప్రాంతాల వారు ప్రణాళికలను తయారు చేసి స్వపరిపాలన సంస్థల ద్వారా పని చేస్తూ ప్రజలకు అనేక ఉపకారాలు చేస్తున్నది.

ప్రభుత్వ ప్రణాళికలు

- 6 నుండి 14 సంవత్సరాలు లోపు వయసుగల పిల్లలకు పాఠశాల భవనాలు నిర్మించుట.
- అందరికి త్రాగు నీటిని అందచేయుట.
- రహదారులు నిర్మాణం, మరామత్తులు చేయుట.
- స్వయం పోషక సంస్థలకు ఆర్థిక సహాయం అందజేయుట.

మీ ప్రాంతంలో ఏఏ ప్రభుత్వాలు అమలు జరగుతున్నాయో తెలుసుకొని రాయండి.

### పంచాయితి రాజ్ -



1958 లో బలవంతరాయు మెహతా కమిటి మూడు స్థాయిల్లో ఉండే పరిపాలన వ్యవస్థను అమలు చేయుటకై ప్రణాళికలను తయారు చేసింది. ఈ ప్రణాళికను అనుసరించి గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్తులను ఏర్పాటు చేసి, ప్రతి ఒక్క దానికి స్వతంత్ర అధికారాలు ఇవ్వడమయ్యింది. మన దేశంలో ఈ వ్యవస్థను పంచాయితి రాజ్ అందురు.

మన దేశంలో స్వపరిపాలన వ్యవస్థను రెండు భాగాలుగా విభజించారు. అవి గ్రామీణ ప్రాంత స్వపరిపాలన. పట్టణ ప్రాంత స్వపరిపాలన గ్రామీణ ప్రాంతంలో భాగాలుగా స్వపరిపాలనలో గ్రామ పంచాయితి, పంచాయితీ సమితి జిల్లా పరిషత్తు అంతర్భాగమై వున్నాయి. పట్టణ ప్రాంత స్వపరిపాలన వ్యవస్థలో కార్పొరేషన్లు, మునిసి పాలిటీలు, ఏన్.ఏసి. వున్నాయి.



### గ్రామ పంచాయితి -

ప్రాచీన కాలం నుండి దేశంలో గ్రామాలలో పంచాయితీ వ్యవస్థ గలదు. గ్రామాలోని ముఖ్యవ్యక్తి ఐదుగురు వ్యక్తులతో ఒక సభను ఏర్పాటు చేసెడివాడు. ఈ సభ గ్రామంలోని తగాదాలను పరిష్కరించేది. తరువాత పంచాయితి గ్రామాల్లో నిర్మాణాత్మక కార్యక్రమాలు తెలుసుకొని వాటిని నిర్వహించేది.

ఆంగ్లేయులు మన దేశానికి వచ్చిన తరువాత ఈ పంచాయితీ వ్యవస్థ పని చేయకుండా పోయింది. కాని మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పంచాయితీ పరిపాలనా వ్యవస్థ వాడుకలోనికి వచ్చింది. వివిధ రకాల పనులు చేయుటకై వాటికి అధికారాలు ఇవ్వడమయ్యింది. మన రాష్ట్రంలో 6, 234 గ్రామ పంచాయితీలు గలవు.

**మీకు తెలుసా?**

- గ్రామ ప్రాంతాల అభివృద్ధికై గ్రామ సభ, వలె సభలు ఏర్పడి వున్నాయి.
- పంచాయితీ చట్టాన్ని అనుసరించి గ్రామ పంచాయితీ, పంచాయితీ సమితి జిల్లా,
- పరిషత్తులు ఏర్పడ్డాయి.

మీ గ్రామ పంచాయితీలో ఎన్ని గ్రామాలు వున్నాయో పేర్లను రాయండి.

## నిర్మాణం -

సాధరణంగా రెండు వేలు నుండి పదివేలు వరకు జనాభా గల ఒక గ్రామం లేక కొన్ని గ్రాములకు గ్రామ పంచాయితీ ఏర్పడుతుంది. ప్రతి వార్డు లోన సభ్యుడు ఆ వార్డులోని ఓటరులచే ఎన్నుకోబడును. ఇలా ఎన్నికైన సభ్యులను వార్డు మెంబర్లు అందురు. మన రాష్ట్రంలో పంచాయితీ చట్టంను అనుసరించి అత్యధికంగా 25 మంది, అత్యల్పంగా 11 మంది వార్డు మెంబర్లు ఒక్కొక్క గ్రామ పంచాయితీలో వుంటారు. ఇవి కాకుండా గ్రామ పంచాయితీలోని హరిజనులు, గిరిజనులు, స్త్రీల కొరకు కొన్ని వార్డులు కేటాయించబడును. ఈ వార్డుల నుండి ఆ వర్గాలకు చెందిన వారే పోటి చేసి ఎన్నిక అగుదురు. ఎన్నికైన వార్డు మెంబర్లు గ్రామ పంచాయితీ సభ్యులుగా, వార్డు ప్రతినిధిగా పని చేయును.

**మీకు తెలుసా ?**

మీ గ్రామపంచాయితీలో ఏవే వార్డులు వున్నాయో పెద్ద వారిని అడిగి తెలుసుకొని రాయండి.

- 
- 
- 

ప్రతి పంచాయితీలో కార్యక్రమాల నిర్వహణకై ఒక సర్పంచి వుండును. అతడు ఆ పంచాయితీలోని ఓటుద్వారా ఎన్నోకోబడును. అన్ని వార్డుల నుండి ఎన్నికైన వార్డుమెంబర్లతో పంచాయితీ ఏర్పడుతుంది. ఎన్నికైన వార్డుమెంబర్లతో ఒకని నాయబ్ సరపంచ్ లేక ఉప సరపంచ్‌గా ఎన్నుకొందురు. పంచాయితీ కార్యక్రమాలను సర్పంచి పర్యవేక్షించుచున్నందున అతడు లేని సమయంలో ఆ పనులను నాయబ్ సర్పంచి పర్యవేక్షించుచుండును. ఒక పంచాయితీ పదవీకాలం 5 సంవత్సరాలు. 5 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత ఆ సమయానికి పంచాయితీకి మరొక సారి ఎన్నికలు జరుగును.

మీ పంచాయితీలో ఎన్నికైన సర్పంచి, వార్డు మెంబర్లు పేరును అడిగి తెలుసుకొని రాయండి.

ఇవి కాకుండా గ్రామ పంచాయితీలో దైనందిన జీవితంలో కార్యనిర్వహణకై ఒక కార్యదర్శి వుండును. అతడు పంచాయితీలోను వివిధ రాతకోతలు చేయుటతోపాటు ఆదాయ వ్యయాల పన్నులను వసూలు చేయువారిని నియమించుకొనును.

## గ్రామ పంచాయితి చేయు పనులు -

గ్రామ పంచాయితి చేయు పనులు రెండు రకాలుగా విభజించడమైనది. అవి -

1) భాధ్యతాయుతమైన పనులు  2) ఇచ్ఛాధీన పనులు లేక ఐఛ్ఛిక పనులు.

## భాధ్యతాయుతమైన పనులు -

- ప్రాథమిక విద్యా విధానాన్ని అమలు చేయుట.
- గొట్టపు బావులను, నూతులను తవ్వించుట
- రోడ్లు నిర్మించుట, వాటిని సంరక్షించుట
- 
- ప్రజలకు వైద్య సదుపాయాలు అందజేయుట.
- జనన మరణ లెక్కలను నిర్వహించుట
- త్రాగునీటి ఏర్పాటు చేయుట.

## ఇచ్ఛాధీన పనులు -

- సహకార సంస్థలను స్థాపించుట
- మతా-శిశు సంక్షేమ కేంద్రాలు స్థాపించుట
- చేపల పెంపకం, కోళ్ళ పెంపకంలను ప్రోత్సహించుట
- పరనాగారాలు నెలకొర్పుట ధర్మసత్రాలను నిర్వహించుట
- వయోజన విద్యా కేంద్రాలను నిర్వహించుట.





మీ గ్రామ పంచాయితి ఏఏ పనులు చేస్తుందో తెలుసుకొని రాయండి.

## గ్రామ సభ -

గ్రామ పంచాయితిలోని అందరు ఓటర్లు, గ్రామపంచాయితిలోని అందరు వార్డు మెంబర్లు సర్పంచితో కలిసి గ్రామసభ ఏర్పడుతుంది. ఈ సభకు సర్పంచి అధ్యక్షత వహించును. ఈ సభలో పంచాయితికి చెందిన వివిధ కార్యక్రమాలు, అనగా పంచాయితిలోని ఖాళీ స్థలాలను సంరక్షించుట, రహదారుల నిర్మాణం, దారిద్ర్య రేఖకు దిగువున్న వారిని గుర్తించుట, వివిధ రకాల అలవెన్సులు పొందుటకు అర్హులైన వారి జాబితాను తయారుచేయుట మొదలైన వాటిని గూర్చి విషయాలు, నిర్ణయాలు, తీసుకొనుట జరుగుతుంది. ఇటు వంటివే మరికొన్ని కార్యక్రమాలను గూర్చి ఆలోచించి రాయండి. గ్రామ సభలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. ఈ నిర్ణయాలను అమలు చేయుటకై పై సంస్థకు సలహా ఇస్తుంది. ఈ సభ సంవత్సరానికి రెండు సార్లు సమావేశమౌతుంది.

మీ గ్రామ పంచాయితిలోని గ్రామసభ ఏఏ పనులకై ప్రణాళికలను తయారు చేసిందో తెలుసుకొని రాయండి.

## గ్రామ పంచాయితి ఆదాయం -

గ్రామ పంచాయితిలో వివిధ కార్యక్రమాలు, ద్వారా చేయుటకై డబ్బు అవసరమగును ఈ డబ్బును గ్రామ పంచాయితి రెండు భాగాలుగా సంపాందిస్తుంది. ఒక స్వాహితం అనగా గ్రామపంచాయితిలోని సంతలు, చెరువులు, వేలం చేయుట, బళ్ళు, రిక్షాలు సైకిల్లు మొదలైన వాటికి లైసెన్సులు ఇచ్చుట ద్వారా ఆదాయాన్ని సంపాదించి మరొక ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని పోందుట ఈ విధంగా వచ్చిన డబ్బులతో పంచాయతిలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహణ జరుగుతుంది.

**గ్రామసభ -**

ప్రతి వారంలో వార్డు నిర్మాణాత్మక కార్యక్రమాలు నిర్వహించుటకై పల్లీ సభ (లేక) వార్డు సభ ఏర్పాటు చేయడమైనది. ఈ సభలో వార్డులకు అవసరమయ్యే వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా జాబితా తయారు చేయడమగును. దానికి అవసరమయ్యే బడ్జెట్, ఏవరి కార్యక్రమాలు చేస్తారు అన్న దానికి సంబంధించిన పుర్తి వివరాలను పంచాయితికి అందజేస్తుంది.

**మీకు తెలుసా ?**

సర్పంచ్, సరిగా పని చేయనిచో ప్రభుత్వం అతన్ని తొలిగించుటగాని లేక పంచాయితి సమితి సభ్యులు అవిస్వాస నీర్మాణం ప్రవేశపెట్టి సర్పంచుని తొలగించవచ్చును.

మీ గ్రామంలో ఇందిరా ఆవాస్ ద్వారా ఎంత మందికి ఇళ్ళు వచ్చాయి తెలుసుకొని రాయండి.

## పంచాయితి సమితి -

పంచాయితి రాజ్ వ్యవస్థలో పంచాయితి సమితి రెండవ స్థాయికి చెందినది. ప్రతీ బ్లాక్‌లో ఒక్కొక్క పంచాయితీ సమితి వుంటుంది. కొన్ని గ్రామ పంచాయితి సమితి ఏర్పడుతుంది. పయోజన ఓటింగ్ విధానంలో ప్రతి పంచాయితి నుండి ఒక వ్యక్తిని పంచాయితీ సమితి సభ్యునిగా ఓటర్లు ఎసుకొంటారు. వీరిని సభ్యులు అంటారు. ఈ సభ్యులలో హరిజనులు, గిరిజనులు,

పంచాయతి సమితి సభ్యుని ఎన్నుకొనుటకు ఎటువంటి అర్హతలు కావలేనో తోటి వారితో

- ఆలోచించి వ్రాయుము.
-
-

మహిళలను వారికై కేటాయించిన పంచాయితీల నుండి ఎన్నుకోబడతారు. ఎన్నికైన సభ్యులు వారిలో ఒకరిని పంచాయితి సమితి అధ్యక్షునిగా మరొకరిని ఉపాధ్యాక్షునిగా ఎన్నుకొందురు అధ్యక్షుడు పంచాయితీ సమితి రక్షణ చేయుచుండును. అతను లేని సమయంలో ఉపాధ్యక్షుడు ఆ కార్యక్రమాలను నిర్వహించుచుండును. ఒడిషాలో 314 పంచాయితీ సమితులు గలవు.

పంచాయితి సమితిలోని గ్రామపంచాయితీ సర్పంచులు, మునిసిపాలిటి చైయిర్‌మెన్లు, చైర్‌మన్‌లు విధానసభ, లోకసభ మరియు రాజ్యసభ సభ్యులు సమితిలో సమీతిలో సభ్యులుగా వుంటారు. బి.డి.ఓ ప్రభుత్వంచే నియమించిన సభ్యునిగా వుంటారు. ప్రతి రెండు నెలలకొకసారి పంచాయితీ సమితి సమావేశం జరుగుతుంటుంది. పంచాయితీ సమితి కాల పరిమితి ఐదు సంవత్సరాలు.

## పంచాయితి సమితి చేయు పనులు -

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలని పంచాయితి సమితిలోట ప్రజలు సహకారంతో అమలు చేయడమయ్యింది.

పంచాయితి సమితి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం.

గ్రామపంచాయితీల వార్షిక బడ్జెట్ (సంవత్సర ఆదాయ వ్యయాల వివరాలు) లందు ఆమోదించుట.

బ్లాక్ స్థాయిలో అన్ని ప్రణాళికలు అమలు చేయుట, అభివృద్ధి కార్యక్రమాల మండల దృష్టి పెట్టుట.

పంచాయితిల కార్యక్రమాలను నియత్రించుచుండుట.

ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను సర్యవేక్షించుట, నిర్వహించుటకై ప్రతీ బ్లాక్‌నకు ఒక బ్లాక్‌హెడ్ ఆఫిసర్ ( ) ను నియయించుచున్నది. అతని ఆధీనంలో సహకార సంస్థలు, చేపల పెంపకం, విద్య, ఆరోగ్య నిర్మాణ, సామాజిక సంఘటన మొదలైన విషయాల కొరకు ఒక్కొక్క అధికారి పని చేయుచుండును. వారితో పాటు మరికొంతమంది ఉద్యోగులు కూడా సమితి కార్యాలయంలో పని చేయుచుందురు. వీరు వారి వారి అంశాలకు సంబంధించి ప్రజలకు సూచనలుసలహాలు ఇస్తుంటారు. వీరు కాకుండా వివిధ అభివృద్ధి కార్యక్రమాల మెడల ప్రజలను ప్రజల చైతన్య వంతులుగా చేయుటకై గ్రామ పంచాయితిలో ఒక్కొక్క గ్రామ సేవిక యుండును. వీరు వ్యవసాయం, పశు పోషణ మొదలైన విషయాలను గూర్చి ప్రజలకు తగిన సలహాలు ఇస్తూ సహకరిస్తుంటారు. వీరు సమితికి ప్రజలకు మధ్య సంధానకర్తలుగా వుంటారు.

పంచాయితి స్థానంలో గ్రామ సేవికులు ఏఏ పనులు చేస్తున్నారో తెలుసుకొని రాయండి.

## పంచాయితి సమితి యొక్క అభివృద్ధి కార్యక్రమాలు -

గ్రామ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధికై వివిధ సమయాలలో వేరు వేరు పనులు బ్లాక్ ద్వారా జరుగుతాయి అవి -

- గాను ప్రాంతంలోని నిరుపేదలకు ఆర్థిక వెసులు బాటు కార్యక్రమాలు సంవత్సరానికి రెండు వేరు కంటె తక్కువ ఆదాయం పొందుతున్న వారు ఏదైనా వృత్తిని స్వీకరించుటకై అప్పులిచ్చుట ఈ అఫర నుటికి 70 వంతులు ఉచితంగా అందజేయుట.
- సమన్విత గ్రామీణాభివృద్ధి - సంవత్సర ఆదాయం నాలుగువేల ఎనిమిది వందల కంటె తక్కువ వున్నవారు ఏదైన ఉపాధిని అవలంబించుటకై అప్పుఇచ్చుట అందులో నూటికి మోప్పై శాతం భాగాలు ఉచితంగా అందజేయుట.

- పంచాయితి సమితి ద్వారా ఇచ్చినటు వంటి ఋణాలు కొన్ని బ్యాంకులు ద్వారా పొందవచ్చు
- ఆర్థిక రుణం తీసుకున్నవారికి ఎంతశాతం సబ్సిడీ ఇచ్చునో అది ప్రభుత్వము భరిస్తుంది.

- జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం - గామీణశ్రామిక నియామకం ఈ కార్యక్రమం ఆద్వర్యంలో శ్రామికులకు దినసరికూలీ కల్పించుట. ఈ కార్యక్రమం యొక్కట ద్దేశ్యము.
- ప్రధానమంత్రి ఆర్థిక ప్రణాళికాగా కార్యక్రమాలు - సంవత్సరానికి రూ 4800 నుండి 6,000 రూ మధ్య ఆదాయం వున్న ప్రజలకు ఈ సంవత్సర ప్రణాళిక ద్వారా వ్యవసాయ రూపాలను అందజేయుచున్నారు.

మీ ప్రాంతంలో ఏ ఏ ప్రభుత్వంలో క్రార్యక్రమాలు ప్రజాభివృద్ధి కొరకు చేయడమగుచున్నాయో తెలుసుకొని రాయండి.

### పంచాయితి సమితి ఆదాయం

పంచాయితి సమితి ఆదాయం సంపాదించుకొనే అవకాశం లేదు వివిధ అభివృద్ధి కార్యక్రమలుకు ఖర్చులకు ధనాన్ని ప్రభుత్వం గ్రాంటు రూపంలో ఉన్నది.

### జిల్లా పరిషత్తు -

పంచాయితి రాజ వ్యవస్థ మూడవ శ్థాయి లేక పైస్థాయి జిల్లా పరిషత్తు రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఒక జిల్లా పరిషత్తు గలదు. జిల్లా పరిషత్తు ద్వారా బర్గాలోని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహణ జరుగుతుంది.

### జిల్లా పరివత్తు నిర్మాణం -

ప్రతి జిల్లాలను కొన్ని జిల్లా పరిషత్తు బోనగా వాడుతారు. ప్రతి జోన్ నుండి వయోజన ఓటింగ్ పద్ధతిలో ఒక్కొక్క భూమిని ఎన్నుకొంటారు. అలా ఎన్నికైన సభ్యులను జిల్లా పరిషత్తు సభ్యులు అందురు పరిషత్తు సభ్యులు తమతో ఒకరిని జిల్లా పరిషత్తు అధ్యక్షునిగాను మరొకరిని ఉ పాధ్యక్షునిగాను ఎన్నుకొంటారు. పంచాయితి సమితి వేరు జిల్లా పరిషిత్తులో కూడా హరిజనులు, గిరిజనులుకు మహిళలకు కొన్ని స్థానాలు కల్పించబడి వుంటాయి. ఈ సభ్యులందరితో జిల్లా పరిషత్తు ఏర్పడుతుంది. జిల్లా పరిషత్తు కాలపరిధి 5 సంవత్సరాలు.

జిల్లా పరిషత్తులోని ఇతర సభ్యులు -

- జిల్లాలోని పంచాయితి సమితి అధ్యక్షులు
- జిల్లాకు సంబంధించిన విధాన, సభ లోకసభ, రాజ్యసభ సభ్యులు.
- జిల్లాని స్వపరిపాలనా సంస్థల అధ్యక్షులు. జిల్లాని సహాకార సంస్థల అధ్యక్షులు.
- జిల్లాలో వివిధ ఉన్నత శాఖాలకు చెఖాదిన
- ఉన్నతధికార్లు.

### జిల్లా పరిషత్తు కార్యక్రమాలు -

- జిల్లా స్థాయి ప్రకాళికలు తయారు చేయుట.
- పంచాయితి సమితి, గ్రామపంచాయితిల ఆర్థిక సహకారం.
- జిల్లాలోని పాఠశాలలను, గ్రంధాలయాలు, ప్రజ సంక్షమ సంఘటనలకు అర్థిక సలహాలాన్ని మంజురు చేయుట.
- వ్యవసాయం, పరిశ్రమలు, సామాజిక పనికరణ, పశుపోషణ, సహాకార సంస్థలు, గ్రామీణ, విద్యుత్తు చిన్న తరహా వంటి నీటి పారుదల ప్రణాళికలు ప్రాథమిక మాధ్యమిక వయోజన విద్యాభివృద్ధి.



పంచాయితిలో జిల్లా పరిషత్తు ద్వారా ఏ ఏ పనులు జరుగుతున్నాయో తెలుసుకొని రాయండి.

### జిల్లా పరిషత్తు యొక్క ఆదాయం -

జిల్లా పరిషత్తులు ప్రభుత్వం అందజేయు ఆర్థిక సహాయం పై ఆధారపడి పని చేయసాగాయి. కొన్ని జిల్లా పరిషత్తులు రకరకాల పన్నులను కూడా వసూలు చేస్తున్నాయి. మరికొన్ని పరిషత్తులు నివాసగృహాలు, దుకాణాలు, నిర్మించి అద్దెలకిస్తు ఆదాయాన్ని సంపాదన చేసుకొంటున్నాయి.

### పట్టణ ప్రాంతాలలో స్వపరిపాలనా విధానం -

భారత దేశ ఆర్థిక గ్రాహాలతో కూడిన ఒక దేశం అయినప్పటికి వివిధ ప్రాంతాలలో ఈనాడు చిన్న, పెద్ద పట్టణాలు, నగరాలు గలవు ఒడిషాలో భువనేశ్వర్, బరంపురం, సంబల్‌పూర్, రౌర్‌కేలా, కటక్ మొదలైన పట్టణాలు గలవు. ఈ పట్టణాలలో అనేక మంది నివసిస్తున్నారు. కావున స్వయం పరిపాలన వ్యవస్థ కేవలం గ్రామాలకే పరిమితం కాకుండా పట్టణ ప్రాంతాలలోను కూడా వాడుకలో వుంది. పట్టణ ప్రాంతాలలో మొట్ట స్వపరిపాలను సంస్థలను కార్పొరేషన్లు మునిసిపాలిటీలు, ఎన్.ఎ.సి. లు గలవు.

### కార్పొరేషన్ -

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాన్ని అనుసరించి కార్పొరేషన్లు ఏర్పడతాయి ఢిల్లీ, కొలకత్తా, ఒడిషాలో కటక్, భువనేశ్వర్ లందు కొర్పొరేషన్లు గలవు.

### నిర్మాణం -

- కార్పొరేషను - పది లక్షలకంటె ఎక్కువ మంది నివసిస్తున్న పట్టణాలలో కార్పొరేశన్ ఏర్పడుతుంది.
- మునిసిపాలిటి - 1 లక్ష నుండి 10 లక్షలలోపు జనాభా గల పట్టాణాలో మునిసిపాలిటి ఏర్పడుతుంది.
- ఏన్.ఎ.సి. - పదివేల నుండి లక్షలోపు జనాభా గల చిన్న పట్టణాలలో నోటిఫైడ్ ఏరియా కౌన్సిల్ (ఎన్.ఏ.సి.) ఏర్పడుతుంది.

నగరాన్ని కొన్ని వేరు వేరు వార్డులుగా విభజిస్తారు. ప్రతి వార్డు నుండి ఒక్కొక్క సభ్యుని అ వార్డులోని ఓటర్లు ప్రత్యక్ష ఎన్నికలు ద్వారా ఎన్నుకుంటారు. ఇలా ఎన్నికైన సభ్యులను కార్పొరేషన్లు అంటారు. ఈ కార్పొరేటర్లలో కొంతమంది హరిజనులు, గిరిజనులు, మహిళలు వారికి కేటాయించిన వార్డులు నుండి ఎన్నికవుతారు. కార్పొరేషనుకు ఎన్నిక సభ్యులు తమలో ఒకరిని మేయర్‌గను, మరొకరిని డిప్యూటీ మేయర్‌గాను ఎన్నుకుంటారు. కార్పొరేషన్‌లో మేయర్ ముఖ్యుడు. కార్పొరేషన్ సమావేశాలకు అతడు అధ్యక్షత వహించును. అతడు కార్పొరేషన్ కమిషనర్ ప్రభుత్వంనకు మధ్య వారధిలా పని చేస్తుంటాడు. అతను లేని సమయంలో డిప్యూటి మేయర్ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు.

కార్పొరేషన్ కార్యక్రమాలను పర్య వేక్షించుటకై ఒక కమిషనర్ వుండును. ఇతన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. ఇతడు కార్పొరేషన్ అన్ని సమావేశాలలో పాల్గొంటాడు. ఇతడు వివిధ రకాల బడ్జెట్‌లను తయారు చేసి కార్పొరేషన్ సమావేశాలలో ప్రవేశపెడతాడు.

కార్పొరేషన్‌లోని కార్పొరేటర్ ప్రజల కొరకు ఏఏ పనులు చేస్తున్నాడో రాయండి.

## కార్పొరేషన్ చేయు పనులు -

కార్పొరేషన్ రెండు రకాల పనులు చేస్తున్నవి - అవి 1) బాధ్యతాయుతమైనవి, (2) ఇచ్ఛాధీనమైనవి.

### బాధ్యతాయుతమైన పనులు -



- నీటి ట్యాంకర్లను నిర్మించుట వాటిని సంరక్షించుట.
- విద్యుత్తు దీపాలు వెలిగించుట.
- ప్రజారోగ్య అభివృద్ధి, చెత్తను తొలగించుట, మురికి నీటి కాలువాల నిర్మాణం, రక్షణ, అంటువ్యాధులు నివారణ.
- రోడ్లు వంతెనలు నిర్మాణం మరామత్తులు, సంరక్షణ. వావానాల నిర్వహణ, నియంత్రణ.
- ఆసుపత్రులు, మాతాశిశు కేంద్రాలు, స్థాపించుట. వాటి
- నిర్వహణ, టీకాలు వేయుట.

కార్పొరేషన్ ఇంకా ఏఏ పనులు చేస్తుందో అడిగి తెలుసుకొని రాయండి.

### ఇచ్ఛాధిన కార్యక్రమాలు -



- గ్రంథాలయాలు, వినోద కేంద్రాలు, పార్కులు, నిర్మించుట,
- నిర్వహించుట.
- విశ్రాంతి భవనాలు, అనాధశరణాలయాలు నిర్మాణం, నిర్వహణ.
- రోడ్ల ప్రక్కలందు మొక్కలు నాటుట, సామాజిక నవికరణ. పట్టణాలలోని ఇల్లు, భవనాలు సర్వే నిర్వహణ.

### కార్పొరేషన్ ఆదాయం -

కార్పొరేషన్‌కి కింది విధంగా ఆదాయం వస్తుంది.

- పన్నులు ద్వారా ఆదాయం - వాహనాలు, పశువులు పై పన్నులు. ఆస్తిపన్ను వినోదపు పన్ను విద్యాపన్ను వృత్తి పన్ను
- పన్నేతల ఆదాయం - భవనాలపై పన్నులు, లైసెన్సులు, సహాచార పన్నులు వ్యవస్థలు నుండి పన్నులు. లాభాసాటి వ్యాపారాలు - పశుపోషణ, కోళ్ళ పెంపకం, సినిమాలు, థియటర్లు నుండి వాణిజ్య పన్నులు.
- ప్రభుత్వం సహాయం - వివిధ సమయంలో ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం.

**కార్పొరేషన్ ఇంకా ఏఏ పద్ధతులలో ఆదాయాన్ని పెంచుకుంటున్నాదో తెలుసుకొని రాయండి.**

### కార్పొరేషన్ పై ప్రభుత్వ నియంత్రణ -

కార్పొరేషన్ పై సక్రమంగా పని చేస్తున్న ప్రభుత్వనికి దానిపై నియంత్రణాధికారం గలదు. ఏదైనా కార్పొరేషన్ ఆశించినంతంగా పని చేయదో లేక కార్యక్రమాల పట్ల అశ్రద్ధ వహించినచో అర్హతకుమించి అధికారం దుర్వినియోగించినచో ప్రభుత్వం ఆ కార్పొరేషన్‌లను రద్దు చేసి పరిపాలనాధికారం తనాధికారంలోనికి తెచ్చుకుంటుంది.

### మునిసిపాలిటి - పౌరపాలక సంస్థ -

25 వేల కంటె అధిక జనాభా నివసిస్తున్న పట్టణాలలో ఒక్కొక్క మునిషిపాలిటి లేక పురపాలక సంస్థ గలదు. ఒక మునిసిపాలిటిని కొన్ని వార్డులుగా విభజింతురు. మునిసిపాలిటిలో ఎన్ని వార్డులు వుండాలన్నది ఆ మునిసిపాలిటిలో నివసిస్తున్న జనసంఖ్యపైన, ప్రభుత్వం పైన ఆధారిపడి వున్నది. సాధరణంగా వార్డులు, పదకొండు నుండి ముప్పై మధ్యలో ఉండును.

### నిర్మాణము -

ప్రతి వార్డు నుండి ఒక్కొక్క వార్డు సభ్యుని లేక కౌన్సిలర్‌ను వార్డులోని ఓటర్లు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకుంటారు. వీరిని కౌన్సిలర్లు అంటారు. మునిషిపాలిటిలోని మొత్తం వార్డుల సంఖ్య మూడో వంతు మహిళలకు కేటాయించబడి వుంటాయి. ఇవి కాకుండా మొత్తం హరిజనులు, గిరిజనులు వారి జనాభాను ఆధారంగా చేసుకొని కొన్ని వార్డులను కేటాయిస్తారు. ఇలా ఎన్నికైన సభ్యులతో మునిసిపాలిటిగా ఏర్పడుతుంది. ఎన్నికైన కౌన్సిలర్లు తమలో ఒకర్ని చైర్‌మెన్‌గాను, మరొకరిని వైస్ చైర్‌మెనగాను ఎన్నుకొంటారు. మునిసిపాలిటి సమావేశాలను చైర్‌మెన్ ఆధినంలో ఏర్పాటు చేస్తాడు. ఆ సమావేశానికి అతడే అధ్యక్షత వహిస్తాడు. చైర్‌మన్ లేని సమయంలో వైస్ చైర్‌మన్‌గా అతని కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. మునిసిపాలిటి సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలను పట్టణంలో అమలు చేస్తారు. మునిసిపాలిటి నవిన జీవితంలో కార్యక్రమాలు నిర్వహణ, పర్యవేక్షణకై ప్రభుత్వం ఒక అధికారిని నియమిస్తుంది. అతన్ని కార్య నిర్వహణాధికారి (   ) అంటారు ఇతడు ప్రభుత్వానికి మునిసిపాలిటికి మధ్య సంధానకర్తగా పని చేస్తుంటాడు.

మునిసిపాలిటిలో ఒక ఆరోగ్యాధికారి, విద్యాధికారి, ఒక ఇంజినియరు, ఇంకా అనేక మంది ఉద్యోగులు పని చేస్తుంటారు. వీటికి రోడు, విద్య, ఆరోగ్యం, నిర్మాణం మొదలైన వాటికి సంబంధాలతో కమిటీలు వుంటాయి. ఇందులో కౌన్సిలర్, మరికొంతమంది సభ్యులుగా వుంటారు. మునిసిపాలిటికి కౌన్సిలర్ల, కమిటీలు, ఉద్యోగులతో మునిషిపాలిటి ఏర్పడుతుంది.

మునిసిపాలిటిలో ఇంకా ఎవరు పని చేస్తుంటారో తెలుసుకొని రాయండి.

## మునిసిపాలిటి చేయు పనులు -

మునిసిపాలిటీలు రెండు రకాలు అవి - 1) భాధ్యతాయుతమైన పనులు, 2) స్వచ్ఛంద పనులు.

భాధ్యతాయుతమైన పనులు -

- రహదారులు నిర్మాణాలు సంరక్షణ
- త్రాగునీటిని అందజేయుట, వీధి దీపాలు వెలిగించుట,
- మురికి కాలువాల నిర్మాణం నిర్వహణ.
- అంటువ్యాధులు నివారణ
- చెత్తను తొలగించుట, కంపోస్టు గత్తం
- ప్రాధమిక విద్య వ్యాప్తి, పాఠశాలల నిర్మాణం.
- జననమరణ లెక్కలు నిర్వహణ.



### స్వచ్ఛంద పనులు -

- ఇళ్లు నిర్మాణం, టౌన్ బస్సులు నడిపించుట
- వినోద కేంద్రాలు, పార్కులు.
- క్రీడల నిర్వహణ, థియేటర్లు, సినిమా హాళ్ళు నిర్మాణం.
- జనాభా లెక్కలు, సంతలు, బజారులు, గ్రంధాలయాలు ఏర్పాటు.



మునిసిపాలిటి ఇంకా ఏ ఏ పనులు చేస్తున్నాయో మిత్రులతో చర్చించి రాయండి.

### మునిషిపాలిటి ఆదాయం -

మునిషిపాలిటీ ఖర్చులకు అవసరమయ్యే ఆదాయాన్ని సమకూర్చు కొంటుంది ఈ ఆదాయం రెండు రకాలుగా వస్తుంటుంది. సొంత ఆదాయ వసరులు ప్రభుత్వం గ్రాంట్లు

### సొంత ఆదాయ వనరులు -

- మునిసిపాలిటి వున్న పొలాలు, ఇల్లు, భవనాలపై పన్నులు వసూలు చేయుట.
- నీటి పన్ను, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, వ్యాపార కేంద్రాలు, వినోద సంస్థల పైన.
- సైకిల్, రిక్షా బండి, ట్రాలి మొదలైనవి వాసిపై పన్ను.

### ప్రభుత్వ గ్రాంట్లు -

మునిసిపాలిటీ అభివృద్ధికై ప్రభుత్వం వివిధ సమయాలలో తగిన ఆర్థిక సహాయాన్ని అందజేయుటతో పాటు రుణాలను కూడా మంజూరు చేసుకుంటుంది.

మునిసిపాలిటీలకు ఇంకా ఏ రకంగా ఆదాయం వస్తుందో తెలుసుకొని రాయండి.

### ఎన్.ఎ.సి (నోటిఫైడ్ ఏరియా కౌన్సిల్)

పదివేల నుండి లక్షలోపు జనాభా గల చిన్న చిన్న పట్టణాలలో ఎన్.ఎ.సి గలదు. దీని నిర్మాణం, కార్యక్రమాలు, ఆదాయం వ్యయాలు మునిసిపాలిటి నిర్మాణం కార్యక్రమాలు, ఆదాయ వ్యయాలు మునిసిపాలిటి నిర్మాణం, కార్యక్రమాలు, ఆదాయ వ్యయాలు వలే వుంటాయి రెండు సంస్థలలో ఎటువంటి భేదాలు లేవు. ఒడిషాలో 66 ఎన్.ఎ.సి లు గలవు. పట్టణ ప్రాంతాలలో స్వపరిపాలన వ్యవస్థ వుండుట స్థానిక ప్రజలు తమ సమస్యలను తామే పరిష్కరించుకోగలుతుతున్నారు. ఇవి కాకుండా వివిధ ప్రభుత్వ పదాలకు స్థానిక ప్రజల సహకారంలో సక్రమంగా పని చేస్తూ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దీని వల్ల పట్టణాలతో పాటు దేశం అభివృద్ధి చెందుతుంది.

### మనం ఏం నేర్చుకున్నాం -

- ప్రజా సంఘటనలు తమనుతాము పాలించకొనుటను స్వపరిపాలన అందురు.
- స్వపరిపాలన ద్వారా వివిధ పథకాలు అమలు జరుగుతున్నాయి.
- స్వపరిపాలన సంస్థల ద్వారా ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయగలుగుచున్నవి.
- పంచాయితి రాజ్ పరిపాలన వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో మూడు స్థాయిలో స్వపరిపాలన గలదు.
- స్థానిక స్వపరిపాలనా వ్యవస్థను రెండు భాగాలుగా విభజించడమైనది. అవి గ్రామీణ ప్రాంత స్వపరిపాలన పట్టణ ప్రాంతాలలో స్వపరిపాలన.
- గ్రామ పంచాయితి, పంచాయితి సమితి, జిల్లా పరిషత్తు గ్రామీణ స్వపరిపాలన విభాగంలో అంతర్భాగాలు.
- కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, ఎన్.ఎ.సి లు పట్టణ స్వపరిపాలనా విభాగంలో అంతర్భాగాలు.
- గ్రామ పంచాయితిలో ముఖ్య వ్యక్తిని సర్పంచి అందురు. ఇతను గ్రామ పంచాయితిలోని ఓటర్ల ద్వారా ప్రత్యక్షంగా ఎన్నుకొబడతాడు గ్రామ పంచాయితిలో బాధ్యాతయుతమైన ఇచ్ఛాదీన, అనే రెండు రకాల పనులు గలవు.
- పంచాయితి సమితి ముఖ్యుని చైర్‌మెన్ అంటారు ఇతడు పరోక్ష పద్ధతిలో ఎన్నుకొబడతారు.
- జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్తు ఏర్పడింది జిల్లా పరిషత్తు అధ్యక్షుని చైర్‌మెన్ అంటారు. ఇతని ఎన్నిక పరోక్ష పద్ధతులలో వుంటుంది.
- నగరాలలో కార్పొరేషన్ గలదు. కార్పొరేషన్ అధ్యక్షుని మేయర్ అంటారు. మునిసిపాలిటి, ఎన్.ఎ.సి అధ్యక్షులు చైర్‌మన్ అంటారు వీరంతా ప్రజలచే పరోక్షంగా ఎన్నుకోబడతారు.
- కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, ఎన్.ఎ.సి. లు ప్రజోపకార కార్యక్రమాలు చేస్తుంటారు. ప్రజాభివృద్ధికి సహకరిస్తుంటారు.

## అభ్యాసం

**1. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

క) స్వపరిపాలన అనగా నేమి? అది ఎందుకు ఏర్పడింది?

ఖ) మెహతాకమిటీ ప్రభుత్వానికి ఏ రిపోర్టు ఇచ్చింది?

గ) పంచాయితి రాజ్ వ్యవస్థ అనగా నేమి?

ఘ) గ్రామ పంచాయితి ఏ విధంగా ఏర్పడుతుంది?

ఙ) గ్రామ సభ ఎవరితో ఏర్పడుతుంది?

చ) పంచాయితి సమితి చైర్‌మెన్‌ను ఎలా ఎన్నుకోబడతారు?

ఛ) జిల్లా పరిషత్తు ఏ విధంగా ఏర్పడుతుంది?

జ) జిల్లా పరిషత్తు ఏ ఏ పనులు చేస్తుంది?

ఝ) పట్టణ ప్రాంత స్వపరిపాలన వ్యవస్థలో ఏఏ సంస్థలు గలవు?

ఞ) కార్పొరేషన్ ఎలా ఏర్పడుతుంది?

ట) కార్పొరేషన్ యొక్క భాధ్యతాయుతమైన పనులనుగూర్చి రాయండి?

ఠ) మునిసిపాలిటకి ఆదాయం ఎలా వస్తుంది?

**2. బ్రాకెట్లలోని పదాలను ఎంచి ఖాళీలను పూర్తి చేయండి.**

క) మన దేశ పరిపాలన ముఖ్య కార్యలయం .................. నందు గలదు.

(ముంబాయి, చైన్నై, ఢిల్లీ, కొలకత్తా)

ఖ) బలవంత రాయ్ మెహతకమిటీ...................సంవత్సరంలో మూడు స్థాయిల స్వపరిపాల విధానం గూర్చి రికమెండ్ చేసింది.

(1957, 1958, 1959, 1960)

గ) గ్రామ పంచాయితి పదవీ కాలం...........................సంవత్సరాలు.

(3, 4, 5, 6)

ఘ) గ్రామ సభకు........................అధ్యక్షత వహించును.

(వార్డుమెంబర్, బి.డి.ఓ., వ్యవసాయాధికారి, నిర్మాణ ఇంజనీరు)

ఙ) జిల్లా పరిషత్తు పదవీ కాలం.....................సంవత్సరాలు.

(4, 5, 6, 7)

చ) పది లక్షలకు పైబడ్డ జనాభా గల పట్టణాలలో....................వుండును?

(జిల్లా పరిషత్తు, గ్రామపంచాయితి, కార్పొరేషను, మునిసిపాలిటీ)ల

ఛ) మునిసిపాలిటీ సభ్యులను....................అంటారు.

(సమితి సభ్యులు, కౌన్సిలర్లు, వార్డుమెంబర్లు, సర్పంచులు)

### 3. ప్రతి ప్రశ్న దిగువున గల జవాబులో సరైన జవాబు గల ఖాళీ గదిలో (✓) గుర్తును చేర్చండి.

క) గ్రామ పంచాయితి ఏర్పడుటకు ఎంత మంది జనాభా వుండవలెను.

2000 నుండి 10000 | 3000 నుండి 6000

4000 నుండి 5000 | 5000 నుండి 60000

ఖ) సర్పంచి ఏ స్వపరిపాలను విభాగానికి చెందును.

గ్రామపంచాయితి | పంచాయితి సమితి

జిల్లా పరిషత్తు | కార్పొరేషను.

గ) గ్రామ పంచాయితిలో ఒక భాధ్యతాయుతమైన కార్యక్రమం.

నూతులు తవ్వుట | చేపల పెంపకం

సహకార సంఘాల నిర్వహణ | పరనాగారాల ఏర్పాటు

ఘ) పంచాయితి సమితి సమావేశాలు వస్తున కాక మారు జరుగుతాయి.

రెండు నెలలకొకమారు | నాలుగు నెలలకొకమారు

మూడు నెలలకొకమారు | ఐదు నెలలకొకమారు

ఙ) జిల్లా పరిషత్తు పదవీ కాలం ఎంత?

1 సంవత్సరాలు | 6 సంవత్సరాలు

5 సంవత్సరాలు | 7 సంవత్సరాలు

చ) ఒక లక్ష కంటె అధిక జనాభా గల పట్టణంలోని ఏ వ్యవస్థ గలదు?

జిల్లా పరిషత్తు | కార్పొరేషన్

మునిసిపాలిటి | ఎన్.ఎ.సి.

### 4. తప్పులుంటే సరిదిద్ది రాయండి.

క) ప్రజలు ప్రతినిధులను ఎన్నుకొన్న రాష్ట్ర సంస్థను ఏర్పాటు చేయుదురు.

ఖ) వార్డు సభ్యులను జిల్లా పరిషత్తు సభ్యులు అందురు.

గ) సర్పంచి పంచాయితి ఆదాయ వ్యయాలను లెక్క చేయును.

ఘ) పంచాయితి సమితి అధ్యక్షుని ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకొందురు.

ఙ) జిల్లా పరిషత్తు ముఖ్యుని సర్పంచి అందురు.

చ) కార్పొరేషన్ కార్యక్రమాలు పర్యవేక్షణకై బి.డి.ఓ వుండును.

ఛ) మునిసిపాలిటి వార్డు నుండి ఎన్నికైన సభ్యున్ని వార్డుమెంబర్ అందురు.

## మీ కోసం





- మీ గ్రామ పంచాయితీలో గడచిన 2 నెలలలో ఏఏ పనులు జరిగాయో తెలుసుకొని రాయండి.
- మీరు ఉంటున్న వార్డులలో ఏఏ ప్రజాపయోగ కార్యక్రమాలు ఎవరి ద్వారా జరుగుతున్నాయో రాయండి.